ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 197 పేజీలు: 12 వెల: 6.50

## డాక్టర్ హత్య కేసుపై దర్యాప్తు ముమ్మరం

## వయనాడ్ బాధితులకు రూ. 6వేల అద్దె సాయం

5లో

## కొత్త సంస్కరణలతో కొంగొత్త భారతం

### శరవేగంతో సమ్మిళిత అభివృద్ధి వైపు..



బుధవారం సాయంత్రం జాతినుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** అభివృద్ధిలో శరవేగంగా దూసుకువెళుతున్న భారత్ కొత్తసంస్కరణలతో నవీనశకానికి పునాదులు వేసుకుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పారిశ్రామిక అభివృద్ధి తోనే ఉపాధిరంగం మరింత మెరుగవుతుందన్న లక్ష్యంతో కృత్రిమ మేధ, సెమికండక్టర్స్ వంటి అనేక కొత్తరంగాలనుప్రోత్సహిస్తున్న ప్రభుత్వం మౌలికవనరుల అభివృద్ధికి కూడా అత్యంతప్రాధాన్యత ఇవ్వడంవల్లనే అభివృద్ధిచెందిన దేశంగా రూపాంతరం చెందేందుకు శరవేగంగా అడుగులు వేస్తోందన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ఆమె శుభాకాంక్షలు తెలిపి తన సందేశం ఇచ్చారు.

ఆర్థికరంగాన్ని మరింత బలోపేతంచేయడం, పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా భారత్‌ను తీర్చిదిద్దడం వంటి అంశాలు భారత్‌ను మరింతగా అభివృద్ధివైపు నడిపిస్తాయన్నారు. సమ్మిళిత కృషి సాధనతో ధృఢమైన లక్ష్యాలను సాధించేందుకు భారత్ వడివడిగా అడుగులువేస్తోందని ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా భారత్ నిలుస్తోందన్నారు. న్యాయం సమానత్వం, స్వేచ్ఛ సౌభ్రాతృత్వంఅంశాల ఆధా >>2

## విజయవాడ స్టేడియం

# స్వాతంత్ర్య వేడుకలకు రెడీ

### పతాకావిష్కరణ చేయనున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య దినోత్సవవేడుకలను గురువారం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా రాజధాని నగరం విజయవాడ(అమరావతి) నడిబొడ్డునున్న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర స్థాయి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఫుల్ >>2



స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో సచివాలయ భవనాలను అలంకరించిన దృశ్యం




78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

## ఆత్మాహుతి దాడికి కుట్ర!

ఢిల్లీలో హై అలర్ట్ 2లో

## ప్రతిభ ఆధారంగానే నామినేటెడ్ పోస్టులు

### -సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని సచివాలయాల్లో ఇసుక బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆన్‌లైన్‌తో పాటు ఈ సదుపాయాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. అభివృద్ధి అజెండగా అధికారాన్ని కొనసాగించుకుంటూ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలబెట్టుకోవచ్చునని సూచించారు. మళ్లీ గెలవాలంటే నిత్యం ప్రజల్లో ఉండాల్సిందేనని తెల్చి చెప్పారు.

గ్రామ స్థాయి కార్యకర్తలతో బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హర్ ఘర్ తిరంగాల్లో భాగంగా ఇంటింటా జాతీయ జెండా ఎగరాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. 2019లో 151 సీట్లు గెలిచిన వాళ్లు 11 సీట్లుకు పరిమితమయ్యారంటే ఏ విధంగా పరిపాలించారో అర్థం చేసుకోవచ్చు, అందుకే అంతా 1995 మోడల్ పరిపాలన గుర్తు చేసుకోవాలన్నారు. ప్రతిభ ఆధారంగానే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఇప్పటికే ఆ ప్రక్రియ కొనసాగుతోంది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అన్న క్యాంటీన్లు ప్రారంభించబోతున్నాం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ >>2




# నేటినుంచి అన్న క్యాంటీన్లు

### తొలిదశలో 100 ప్రారంభం

### కోటి రూపాయల విరాళం ఇచ్చిన నారా భువనేశ్వరి

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు నేటి నుంచి పునః ప్రారంభమవుతున్నాయి. మొదటి దశలో 100 క్యాంటీన్లను ప్రారంభిస్తారు. తదుపరి దశలో మరో 100కిపైగా క్యాంటీన్లు ప్రారంభిస్తారు. రూ. 5లకే అల్పాహారం, భోజనం ఇక్కడ అందిస్తారు. ఈ క్యాంటీన్లు లాంఛనంగా గుడివాడలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభిస్తారు. ఈ క్యాంటీన్ల నిర్వహణ కోసం సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి రూ. కోటి విరాళాన్ని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తరపున అందజేసారు. ఇందుకు సంబంధించి చెక్కును పురపాలక శాఖామంత్రి నారాయణకు ఆమె అందజేసారు. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్లు ఎంతో గొప్ప కార్యక్రమం అన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనేది ఎన్టీఆర్ నినాదమన్నారు. ఆయన స్ఫూర్తితోనే పేదల కడుపు నింపే కార్యక్రమానికి తాను ఈ విరాళం అందించామన్నారు.

ఎదల సంక్షేమానికి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రభుత్వానికి భువనేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను స్వయం సమృద్ధితో నిర్వహించే దిశలో కార్యచరణ చేపట్టామన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు ఎక్స్ వేదికగా రాష్ట్రంలో గురువారం నుంచి 100 వరకు అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తున్నామన్నామన్నారు.. అన్న క్యాంటీన్లు నిర్వహణకు దాతల నుంచి విరాళాలు సేకరించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. అన్నా క్యాంటీన్లు ప్రారంభం, నిర్వాహణ ఏర్పాట్లుపై ఎక్కడి >>2

# పర్యాటకానికి పెద్దపీట

### గత ప్రభుత్వహయాంలో అడుగంటిన అభివృద్ధి

### ఒప్పందాల అమలులో గత ప్రభుత్వం విఫలం

### రాష్ట్రంలో ఎకో, టెంపుల్, బీచ్ టూరిజం అభివృద్ధికి అవకాశాలు పుష్కలం

### త్వరలో కొత్త టూరిజం పాలసీ: సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** టెర్రరిజం, నిర్లక్ష్య వైఖరి కారణంగా 2019-24 మధ్య నాటి పాలకులు అనుసరించిన రాష్ట్రంలో పర్యాటకరంగం పూర్తిగా దెబ్బతిన్నదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు అన్నారు. కరోనా కంటే కూడా నాటి ప్రభుత్వ అసమర్థత వల్లనే టూరిజం రంగానికి ఎక్కువ నష్టం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వ వైఖరి కారణంగా తెలుగుదేశం హయాంలో ఒప్పందం చేసుకున్న సంస్థలు గత 5 ఏళ్లలో వెనక్కి పోయాయని అన్నారు. టూరిజంలో ఆశించిన స్థాయిలో కొత్తగా పెట్టుబడులు రాలేదని సీఎం అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్, అధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ నాడు కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్ 20.6 శాతం వృద్ధి ఉంటే 2019-24 మధ్య 3.3 శాతానికి పడిపోయిందని అన్నారు. నాటి తెలుగుదేశం హయాంలో టూరిజం శాఖపై రూ.880 కోట్లు ఖర్చు చేయగా గత ప్రభుత్వం కేవలం రూ. 213 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని అన్నారు. నాడు పెట్టుబడుల కోసం 190 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని రూ.1,939 కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. దీని ద్వారా 10,573 మందికి ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం 117 ఒప్పందాలు చేసుకుంటే కేవలం 3 ప్రాజెక్టులు మాత్రమే కార్యరూపం దాల్చాయన్నారు. నాడు టూరిజాన్ని ప్రమోట్ చేయడం కోసం 105 ఈవెంట్స్ చేపడితే గత ప్రభుత్వం కేవలం 44 ఈవెంట్స్‌ను మాత్రమే నిర్వహించిందని అన్నారు. రాష్ట్రంలో ఎకో, టెంపుల్, బీచ్ టూరిజం అభివృద్ధికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని నాడు ఒప్పందం చేసుకున్న ప్రాజెక్టులను మళ్లీ పట్టాలు ఎక్కించడంతో పాటు పెట్టుబడుదారులతో మాట్లాడి కొత్త ప్రాజెక్టులు తీసుకురావలని సిఎం అధికారులకు సూచించారు. టెంపుల్ టూరిజంకు రాష్ట్రంలో విస్తృత అవకాశాలు ఉన్నాయన్న సిఎం ఎకో టూరిజం అభివృద్ధికి అటవీ శాఖతో కలిసి పని చేయాలని అన్నారు. శ్రీశైలంలో టెంపుల్, వాటర్, అటవీటూరిజం డెవలప్‌చేయాలని సూచించారు. మన సంస్కృతి సాంప్రదాయాలు, >>2



బుధవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సమక్షంలో టిడిపిలో చేరిన మేయర్, కార్పొరేటర్లు

### ఒంగోలులో వైఎస్సార్సీకి బిగ్ షాక్

### నగర మేయర్ సహా 12మంది కార్పొరేటర్లు

# టిడిపిలో చేరిక

### ఒంగోలు కార్పొరేషన్ తెలుగుదేశం వశం

**ఒంగోలు, ఆగస్టు 14, ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా ఒంగోలులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతతో పాటు 12 మంది కార్పొరేటర్లు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ స్వగ్రామం అయిన నాయుడుపాలెంలో దామచర్ల జనార్ధన్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఇటీవలే కొంత మంది కార్పొరేటర్లు టిడిపిలో చేరగా తాజాగా మరో 12 మందితో సైకిల్ ఎక్కడంతో ఒంగోలు కార్పొరేషన్ టిడిపి వశమైంది. సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన ఒంగోలు కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్సీ ఘన విజయం సాధించింది. కాగా మొన్నటి ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడం, ఒంగోలు ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్లు అందరూ పార్టీలో వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. వారందరిని సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

తనను మంచి మెజార్టీతో గెలిపించినందుకు వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. నగర ప్రజలకు నీటి ఎద్దడి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధి కోసం అందరిని కలుపుకుని పోయి నగరాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. కార్పొరేటర్లందరూ తెలుగుదేశంలో చేరడంతో పనులు త్వరితగతిన పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధికి ఆటంకం ఉందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి నగర అభివృద్ధిపై సమావేశాలు >>2

### హర్ ఘర్ తిరంగా..

## దేశభక్తిని నింపే కార్యక్రమం

### - సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** పజలందరికీ సిఎం చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. మహోజ్వల చరిత గల మన దేశ సమగ్రతను కాపాడటం అందరి కర్తవ్యమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు వరుసగా మూడో సంవత్సరం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. ఇంటింటా జాతీయ జెండా అనే ఈ కార్యక్రమం విస్తృత కార్యక్రమంగా మారడం ఆనందకర విషయమని తెలిపారు. తెలుగు వారైన పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల జెండా ప్రతి ఇంటిపై రెపరెప లాడటం మనకు మరింత ప్రత్యేకం, గర్వకారణ మని కొనియాడారు. ప్రతి ఇల్లు కార్యాలయంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. జాతీయ జెండాను సోషల్ మీడియా పేజీల్లో ప్రొఫైల్ పిక్‌గా పెట్టుకోవాలన్నారు.

### వచ్చే ఎన్నికల్లో

# వైసిపిదే విజయం

### ఎన్నికల హామీలు అమలు చేయని చంద్రబాబు

### నీరుగారుతున్న శాంతిభద్రతలు: జగన్

**విజయవాడ.ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ముందు ఎన్నో హామీలిచ్చిన సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేస్తున్నారని వైఎస్సార్సీ అధ్యక్షుడు జగన్ అన్నారు. ఈ మోసాలే జనాగ్రహానికి దారితీస్తాయని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మనదే విజయం. ఎందుకంటే మనం ఎవరినీ మోసం చేయలేదు. అబద్దాలు చెప్పలేదు అని పేర్కొన్నారు. ఉమ్మడి శాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో మాడుగుల, అనకాపల్లి, చోడవరం నియోజకవర్గాలకు చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నీరుగారిపోయాయి. గ్రామాల్లో కక్షలు పెంచుతున్నారు. ప్రభుత్వ బడుల్లో టోఫెల్ విధానం తీసేశారు. నేను అధికారంలో ఉండి ఉంటే రైతు భరోసా ఉండేది. పాఠశాలలకు వెళ్తున్న పిల్లల తల్లులకు అమ్మఒడి వచ్చేది. వసతి దీవెన ఇచ్చేవాళ్లం. మత్స్యకార భరోసా, వాహన మిత్ర కూడా ఇచ్చేవాళ్లం. మన ప్రభుత్వ హయాంలో ఆర్థిక సంక్షోభం ఉన్నా సాకులు చూపలేదు.

మాట తప్పకుండా మ్యానిఫెస్టో అమలు చేశాం. కోవిడ్ మహమ్మారి పీడించినా పథకాలు దాటేయాలని ఆలోచించలేదు అని పేర్కొన్నారు. ఎన్డీయేప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద >>2

## పలు ఆస్పత్రుల వద్ద 'జూడా'ల ఆందోళన

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచార ఘటనను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని పలు ఆసుపత్రుల్లో ఒపి సేవలను జూనియర్ డాక్టర్లు నిలిపివేశారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్లకార్డులను ప్రదర్శించారు. మంగళగిరి ఎయిమ్స్‌లో జూనియర్ వైద్యులు ఆందోళన చేపట్టారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని ఒపి సేవలను బహిష్కరించారు. విజయవాడలో సిద్ధార్థ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం నుంచి రామవరప్పాడు కూడలి మీదుగా ఈఎస్ఐ ఆసుపత్రి వరకు ఇది కొనసాగింది. ఈసందర్భంగా జూనియర్ డాక్టర్లు మాట్లాడుతూ తమన వృత్తి పరంగా కాపాడే రక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలని కోరారు. కోల్‌కతాలో జరిగినఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటే దశల వారీ ఉద్యమం చేస్తామన్నారు.

### 16 మంది వెయిటింగ్

## ఐపిఎస్‌లకు మెమోలు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వెయిటింగ్ ఉన్న ఐపిఎస్ అధికారులు రోజూ హెడ్ క్వార్టర్లలో రిపోర్టు చేయాలని డిజిపి ఆదేశించారు. వెయిటింగ్‌లో ఉంటూ అందుబాటులో ఉండని సీనియర్ ఐపిఎస్‌లకు డిజిపి ద్వారకా తిరమలరావు మెమోలు జారీ చేశారు. వెయిటింగ్‌లో ఉండి హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో లేనివారికి మెమోలు ఇచ్చారు. ప్రస్తుతం వెయిటింగ్ ఉన్న డిజి ర్యాంకు అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, సునీల్ కుమార్ సహా >>2

# శరవేగంగా 'భద్ర' పునరుద్ధరణ



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

### మూడు గేట్లు తయారు చేస్తున్నాం: మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో:** శరవేగంగా తుంగభద్ర డ్యాం గేటు పునరుద్దరణ పనులు జరుగుతున్నాయని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యాం 19 గేటు కొట్టుకొని పోయిన తర్వాత మంగళవారం నుంచి పనులు వేగవంతం చేయడమైందన్నారు. ఈ గేటు ప్రత్యామ్నాయ పనులలో భాగంగా చిన్న చిన్న గేట్లను తయారు చేయడం జరుగుతోందని, ఇందుకు మూడు గేట్లను తయారు చేసేందుకు మూడు కంపెనీలను కోరడమైందని, పనులను శరవేగంగా మూడు కంపెనీలు పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ రోజు సాయంత్రానికి లేదా రేపు ఉదయం కల్లా మొదటి గేటు డెలివరీ చేయబడుతుందని, అయితే అంత లోపల చేయాల్సినటువంటి పనులన్నీ చేపడుతున్నారన్నారు. డ్యాం వద్ద దిగి పని చేసు >>2

15-8pg2exHMNWJQE.qxd:15-8pg2exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1





స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా విద్యుత్‌దీప మెరుపుల్లో ధగధగలాడుతున్న సచివాలయ ప్రాంతం

# కొంగ్రొత్త భారతం

>> రంగా ప్రపంచ వేదికపై గర్వించే స్థాయికి మనం ఎదిగామని రాష్ట్రపతి అన్నారు. సామాజిక న్యాయం అనేది ప్రధాని మోడీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశమని, ఎస్సీ ఎస్టీ అణగారిన వర్గాల సంక్షేమంకోసం అనేక అద్భుత కార్యాచరణలను అమలుచేస్తున్నదని ఆమె అన్నారు. సమ్మిళిత స్ఫూర్తి అనేది మన సామాజిక జీవితంలోని అన్ని అంశాల్లోను విస్తరించి ఉంటుందని, మన వైవిధ్యం, బహుళత్వంతోనే మనం కలిసికట్టు దేశంగా ముందుకు వెళతామని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గిరిజనులు చేసిన పోరాటాన్ని గుర్తుచేస్తూ తిల్కా మంజి, బిర్సా ముండా, లక్ష్మణ్‌నాయక్, ఫులో ఝానో తదితరులు చేసిన నిరుపమాన త్యాగాలు ఎప్పటికీ గుర్తుంటాయన్నారు. భగవాన్ బిర్సా ముండా జయంతిని జన్‌జాతీయ గౌరవ్‌దివస్‌గా జరుపుకుంటున్నామని, వచ్చే ఏడాది ఆయన 150వ జయంతిని ఘనంగా నిర్వహించుకోనున్నట్లు రాష్ట్రపతి వెల్లడించారు. సమరయోధులకు నివాళిగా కొత్తక్రిమినల్‌చట్టాలను ప్రభుత్వం అమలుకు తెచినచందన్నారు. గడచిన కొన్నేళ్లుగా మౌలికవనరుల రంగంలో ఎంతో పురోగతిసాధించామని, రోడ్లు, హైవేలు, రైల్వేలు నౌకాశ్రయాలతో సహా అన్ని రంగాల్లో మౌలికవసతుల కల్పన కొత్త పుంతలు తొక్కిందన్నారు. నిరుద్యోగ యువతకోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఇన్‌టర్న్‌షిప్ పథకం ఎంతోమేలుచేస్తున్నదని, దేశంలో కోటిమందికిపైగా యువతకు అభ్యాసపూర్వక అనుభవం, నైపుణ్యాభివృద్ధికి ఈ స్కీం ఎంతో మంచిదని అన్నారు. ప్రధాన మంత్రి ఐదుపథకాల ప్యాకేజితో ఐదేళ్లలో 4.1 కోట్లమంది యువతకు ప్రయోజనం చేకూరుతున్నదన్నారు. మహిళా సాధికారతకోసం ప్రభుత్వం ఎన్నో పథకాలుప్రవేశపెట్టిందని, నారీశక్తిని విస్తరించేందుకు నిర్విరామ కృషిచేస్తోందని అన్నారు. దారిద్ర్య నిర్మూలనకోసం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్‌యోజనద్వారా సుమారు 80 కోట్లమందికి ఉచిత రేషన్ అందుతోందని, దీనివల్ల 25కోట్లమందికిపైగా పేదరికంనుంచి బయటపడ్డారని, తిరిగి మళ్లీ ఆకుటుంబాలు పేదరికంలోకి వెళ్లకుండా ప్రభుత్వం వారికి సంక్షేమ కార్యాచరణ అమలుచేస్తోందన్నారు. సామాజిక న్యాయం అనేది ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మోడీప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సంక్షేమానికి, అణగారిన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తోందన్నారు. రైతులకోసం ఎన్నడూలేనంతగా సంక్షేమం అమలవుతోందని కిసాన్ క్రెడిట్‌కార్డులు, పిఎం కిసాన్ సమ్మాన్‌నిధి వంటివి ఇందులోభాగమేనన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల కమిషన్ అధికారులు, భద్రతా సిబ్బంది కృషి అనిర్వచనీయమని రాష్ట్రపతి ముర్ము తన ప్రసంగంలో అభినందించారు. వికసిత్‌భారత్ లక్ష్యసాధన దిశగా నడుస్తున్న భారత్‌కు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా రూపాంతరం చెందేందుకు అన్నివనరులు ఉన్నాయని, అందుకు సమర్థవంతమైన ప్రభుత్వం కృషి తోడవుతున్నదన్నారు.

# పర్యాటకానికి పెద్దపీట

>> ఆహార అలవాట్లను చాటేలా ఆయా టూరిజం సెంటర్లను అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రముఖ హోటల్స్ యాజమాన్యాలతో మాట్లాడి హోటల్ నిర్మాణాలు పూర్తి చేసి వసతులు అందుబాటులోకి తేవాలన్నారు. టూరిజం సెంటర్‌కు వచ్చిన పర్యాటకులు ఒకటి రెండు రోజులు అక్కడ ఉండే వాతావరణం కల్పించాలని, అప్పుడు స్థానికులకు ఉపాధితోపాటు ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుం దని అన్నారు. కేంద్రం టూరిజం అభివృద్ధికి ఇచ్చే నిధులతో రూ.300 కోట్లతో శ్రీశైలం రాజమంత్రి గోదావరి ప్రాంతం సూర్యలంక బీచ్‌ల్లో టూరిజం ప్రాజెక్టులు పూర్తి చేయ్యాలని అన్నారు. అదే విధంగా దేశంలో టాప్ 5 రాష్ట్రాల్లో ఉన్న టూరిజం పాలసీలను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా కొత్త టూరిజం పాలసీ తీసుకురావాలని అన్నారు. గండికోట, విశాఖ ఏజెన్సీ, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో టూరిజం, ప్రాజెక్టులకు అనుకూల అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో సీ ప్లేన్ టూరిజం తెచ్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. మన హస్తకళలు, చేనేత, గిరిజన ఉత్పత్తులు, చేతివృత్తుల ఉత్పత్తులను టూరిస్టు సెంటర్లలో ప్రమోట్ చేయడం ద్వారా వారికి ఆదాయ మార్గం లభిస్తుందని అన్నారు. రుషికొండపై గత ప్రభుత్వం ముఖ్యమంత్రి నివాసం కోసం రూ.500 కోట్లతో నిర్మించిన రుషికొండ ప్యాలెస్‌ను ఏం చేయాలనే అంశంపైనా సమీక్షలో చర్చ జరిగింది. దీనిపై వివిధ వర్గాల ఆలోచనలు తీసుకుని నిర్ణయం తీసుకుందామని సిఎం అన్నారు. రుషికిండ ప్యాలెస్ కోసం పెట్టిన ఖర్చులో సగం కూడా గత ప్రభుత్వం పర్యాటక రంగంపై పెట్టకపోవడం విచారకరమని ముఖ్య మంత్రి అన్నారు. టూరిజం అభివృద్ధి అనేది సామాన్య ప్రజలకు ఉపాధి కల్పనలో అత్యంత కీలకమైనదని అలాంటి రంగాన్ని కూడా నిర్వీర్యం చేశారని సీఎం అన్నారు. రానున్న రోజుల్లో టూరిజం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై నిర్దిష్టమైన ప్రణాళికతో రావాలని అధికారులకు సిఎం సూచించారు.

**ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్, ఆర్టిజిఎస్ లపై సిఎం సమీక్ష**

రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యునికేషన్స్ ఆర్టీజిఎస్ విభాగాలపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమీక్షి నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో ఏపీ కమ్యునికేషన్ రంగంలో ముందంజన ఉంచుతామన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్‌రంగంలో రాష్ట్రాన్ని అన్ని దిశలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ రంగాల్లో యువత నిపుణత, సృజనాత్మకతను పెంచే దిశలో కార్యచరణ చేపడతామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యునికేషన్స్, ఆర్టీజిఎస్ శాఖల మంత్రిగా నారా లోకేశ్, ఐటి శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్, సియం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఎపి, ఫైబర్ నెట్ ఎండి దినేశ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు ప్రజాదర్బార్ షెడ్యూల్‌లో స్వల్ప మార్పు

**విజయవాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి రాష్ట్ర కార్యాలయంలో ఈనెల 16 న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా దర్బార్ నిర్వ హించనున్నారు. పార్టీకేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ప్రజల నుంచి సిఎం స్వయంగా వినతుల తీసుకోనున్నారు. 17వ తేదీ శనివారం షెడ్యూల్‌మార్పు కారణంగా శుక్ర వారమే పార్టీ కార్యాలయానికి చంద్రబాబు రానున్నారు. శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహి స్తున్నందున శనివారం సిఎం అందుబాటులో ఉండరని పార్టీ కార్యాలయ కార్యదర్శి అశోక్‌బాబు తెలిపారు.

# ఆత్మాహుతి దాడికి కుట్ర

## ఢిల్లీలో హైఅలర్ట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంపై ఉగ్ర ముప్పు పొంచి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే జమ్మూలోని ఓ ఉగ్ర సంస్థ నుంచి దాదాపు ఇద్దరు ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడవచ్చని నిఘా వర్గాలకు సమాచారం అందింది. కేవలం ఆగస్టు 15నే ఈ దాడి జరుగు తుందని తాము చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే పంద్రాగస్టు వేడుకలసందర్భంగా భద్రతా చర్యలు భారీగా ఉండటంతో రెండ్రోజుల తర్వాత కూడా దాడి జరిగే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉగ్ర సంభాషణను నిఘా వర్గాలు వినడంతో ఈ విషయం బట్టబయలైంది.

ఇటీవల కథువు వద్ద సంచరించిన ఇద్దరు సాయుధ ఉగ్రవాదులు పఠాన్ కోట్‌లోకి చొరబడి నక్కే అవకాశాలను కొట్టిపారేయలేమని అధి కారులు పేర్కొంటున్నారు.

ఇప్పటికే పాక్ నిఘా సంస్థ ఐఎస్‌ఐ పంజాబ్‌లోని గ్యాంగ్‌స్టర్లు, అతి వాదులు, ఉగ్రవాదులతో స్థానికంగా జరిగే స్వాతంత్ర్య వేడుకలు, అమర్‌నాథ్ యాత్రకు ఆటంకం కలిగించేలా పథకాన్ని రచిస్తున్నట్లు భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల పరిణా మాలను చూస్తే కథువా, దోడా, ఉధంపుర్, రాజౌరీ, పూంఛ్ జిల్లాల్లో ఉగ్ర కదలికలున్నట్లు చెబుతున్నాయి. జమ్మూలోని దోడా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా దళాలు ఒక ఉగ్రవాదిని మట్టుబెట్టాయి. అత్యాధునిక ఎం4 రైఫిల్‌ను స్వాధీనం చేసుకొన్నాయి. ఇక్కడి అక్రా అడవి ప్రాంతంలోని నదీ పరివాహక ప్రాంతంలో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య ఎన్ కౌంటర్ మొదలైంది.




అన్న క్యాంటీన్ల కోసం రూ.కోటి విరాళాన్ని పురపాలకశాఖా మంత్రికి అందిస్తున్న నారా భువనేశ్వరి

# నేటినుంచి అన్న క్యాంటీన్లు

>> కక్కడ కట్టుదిట్టమైన చర్యలు తీసు కున్నామన్నారు. అన్న క్యాంటీన్లకు విరివిగా దాతలు విరాళాలు ఇవ్వాలంటే, అవి వారికి స్ఫూర్తి కలిగించే రీతిలో క్యాంటీన్ల నిర్వహణ ఉండాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో నిత్యాన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనికి రూ.1000 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసారన్నారు. అదే రీతిలో అన్న క్యాంటీన్ల భారీ నిధిని ప్రజల విరాళాలతో ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ ప్రాంత పేదల ఆకలి ఇబ్బందులు తీర్చేందుకు ముందుగా 100 క్యాంటీన్లు ప్రారంభించాలన్నారు.

# స్వాతంత్ర్య వేడుకలకు రెడీ

>> డ్రస్ రిహార్సల్స్‌ను ఉన్నతాధికారులు పరిశీలించారు. ఇందిరా గాంధీ క్రీడా మైదానాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. వర్షం కారణంగా వాతావరణ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోనే విధంగా యంత్రాంగం ఏర్పాట్లును పూర్తి చేసింది. కచ్చితంగా ఉదయం 9గంటలకు ఈ ఉత్సవాలు ఆరంభమయ్యే విధంగా ఏర్పాట్లు చేసారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉదయం జాతీయ పతాకాన్ని సిఎం చంద్రబాబునాయుడు ఆవిష్కరించనున్నారు. అనంతరం సాయుధ దళాలనుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు. తరువాత రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశాన్నిస్తారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముందస్తు సన్నాహక చర్యలను ఉన్నతాధికారులు పర్యవేక్షి స్తున్నారు. ఈ ఉత్సవాల్లో ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలకు సంబంధించి శకటాల ప్రదర్శన ఉంటుంది. వివిధ పోలీసు దళాలకు జ్ఞాపికలను అందచేస్తారు.

ప్రస్తుతం ఇందిరాగాంధీ స్టేడియంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమాలకు సంబంధించి రిహార్సల్స్ పూర్తి చేసారు. వీవీఐపీలకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు గ్యాలరీలు ఏర్పాటు చేసారు. మంగళవారం ఇండ 'పెండెంట్స్ డే వేడుకల్లో ఎన్‌సీసీ, ఏపీఎస్పీ, బెటాలియన్లు ట్రైబల్ వెల్ఫేర్ కంటెంజెంట్స్ కవాతు చేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడలో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. అసెంబ్లీ ఆవరణలో శాసనసభ ఎదుట స్పీకరు అయ్యన్న పాత్రుడు, శాసనమండలి ఎదుట మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు జెండాను ఎగురవేస్తారు.

# పోస్టులు

>> యాక్ట్‌ను రద్దు చేసామన్నారు. 16,347 పోస్టులతో డీఎస్సీ నిర్వహణకు ముందుడుగు వేసామన్నారు. దేశంలోని మొదటిసారి నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం, ప్రజలకు ఉచిత ఇసుకను అందిస్తున్నాం, ఇప్పటికే 60 రోజుల పాలన పూర్తయ్యింది.

రాష్ట్రం అన్ని రకాల సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందున, వాటి పరిష్కారంపై ఎక్కువ దృష్టి పెట్టామన్నారు. పార్టీ కోసం త్యాగాలు చేసిన వారందరిని ఆదుకునేందుకు నిర్దిష్టమైన ప్రణాళిక ముందుకెళ్తామని చంద్రబాబు స్పష్టం చేసారు.

# వైసిపిదే విజయం

>> ఒక్క పైసా ఇవ్వడం లేదు. ఇప్పటికే రూ.1600 కోట్లు బకాయిలు ఉన్నాయి. మార్చిలో ఎన్నికల కోడ్ రావడం వల్ల బిల్లులు ఆపాల్సి వచ్చింది. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. కక్షలు తీర్చుకునే వారిని ప్రోత్సహించేలా చంద్రబాబు తీరు ఉంది. ఈ ఐదేళ్లు వేధింపులకు గురిచేస్తారు. అవన్నీ దీటుగా ఎదుర్కోవాలి అని జగన్ అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
దశమి ఉ.10.27,
జ్యేష్ఠ మ.12.52,
వర్జ్యం రా.8.49-10.24,
దు.ఉ.10.13-11.04, 2) మ.3.18-4.09
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.4.30-5.15
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** తండ్రి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**వృషభం :** పనులలో ఆటంకాలు ఎదురైన చికాకులు పెడతాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** దూరప్రాంతాల నుండి విలువైన నమాచారం అందుకుంది. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**సింహం:** అసంపూర్తిగా మిగిలిన పను లన్నింటిని పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**కన్య :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**తుల :** శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. మిత్రులతో అకారణంగా విరోధాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యలు వచ్చి మీద పడతాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంత అనుకూలంగా వుండును. శుభవార్తలు.

**మకరం:** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సోదరుల కలయిక.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు.

**మీనం :** సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. పనులు నిదానంగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఐపిఎస్‌లకు మెమోలు



సంజయ్ ఆంజనేయులు రఘురామిరెడ్డి రఘువీరారెడ్డి జాషువా

>> 16 మంది ఐపిఎస్ అధికారులకు మెమో జారీ అయ్యాయి. వెయిటింగ్‌లో సిఐడి మాజీ చీఫ్ సంజయ్, విజయవాడ మాజీ సిని కాంతి రాణా టాటా, కొల్లి రఘురామిరెడ్డి, అమ్మిరెడ్డి, విజయరావు, విశాల్ గున్ని, రవిశంకర్ రెడ్డి, రిషాంత్ రెడ్డి రఘువీరా రెడ్డి పరమేశ్వర్ రెడ్డి, జాషువా, కృష్ణ కాంత్ పటేల్, పాలరాజులకు డిజిపి మెమో జారీ చేశారు. ఉదయం 10 నుంచి సాయంత్రం వరకు డిజిపి ఆఫీసులోనే ఉండాలని ఆదేశించారు. విధులు ముగిశాక అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేసి వెళ్లాలని డిజిపి స్పష్టం చేశారు.

# శరవేగంగా 'భద్ర' పునరుద్ధరణ

>> కోవడానికి వీలుగా అక్కడ పారే నీటిలో కింద ఎటువంటి ఆధారం లేకుండా పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నందున, ఈ పనులు చేయటానికి జిందాల్ కంపెనీ వారిని ఆశ్రయించగా వారి వద్ద నుంచి రెండు క్రేన్లను పంపుటకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఈ క్రేన్ల ద్వారా కిందకు దిగి, వెల్డింగ్ పనులు పూర్తి చేసేవిధంగా చూస్తున్నామని, భారతదేశంలోని మన ఇంజినీర్లు సాహసోపేతమైన చర్యని చేపడుతున్నారని, ఇది తుంగభద్ర బోర్డు, అధికారులు నిర్ణయమన్నారు. ఒకవైపు 30 వేల క్యూసెక్కుల నీరు పారుతున్న తరుణంలో ఎటువంటి ఆధారంగా లేకుండా నీటిపై పనులు పూర్తి చేయడం జరుగుతుందని, ఈ రోజు సాయంత్రం గేట్లు, క్రేన్లు అందుబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు.

బుధవారం ఉదయం అధికారులు పూజలు చేసి పనులు ప్రారంభించి ఈ కార్యక్రమాలన్నింటికీకూడా శ్రీకారం చుట్టడం జరి గిందని తెలిపారు. ఈ పనులన్నీ తప్పకుండా ఫలితాన్ని ఇస్తుందని, తద్వారా మన ప్రాంతాన్ని నీటి కొరత రాకుండాచూసుకోవడానికి అవకాశం ఉంటుం దని, ఎప్పటికప్పుడు అక్కడ జరుగుతున్నటువంటి డెవలప్‌మెంట్ మీతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# టిడిపిలో చేరిక

>> ఏర్పాటు చేసి అందులో సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేటర్లందరూ సమన్వయంతో ఉండి నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అందరూ ఐక్యమత్యంగా పార్టీలకు అతీతంగా కృషి చేసి నగరాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నిలపాలన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ శాశ్వత మంచినీటి పథకం, డ్రైన్లు వంటి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అభివృద్ధి పథంలో నడిపిస్తారన్న ఆకాంక్షతోనే తామంతా టిడిపిలో చేరినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే వైఎస్సార్సీ కార్పొరేటర్లు టిడిపిలో చేరేందుకు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారని ఆమె పేర్కొన్నారు. కార్పొరేటర్లు తెలుగుదేశం కండువా కప్పుకున్న వారిలో డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్లు శాండిలియా, పెద్దిరెడ్డి నియంత, వేమూరి భవాని, కమలమ్మ, అంబటి ప్రసాద్, కండే స్వాతి, ధనలక్ష్మి, శేషయ్య, పలువురు కార్పొరేటర్లు ఉన్నారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, మండవ మురళికృష్ణ, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ సింగరాజు రాంబాబు, తెలుగుదేశం నాయకులు షేక్ బాచి, పెద్దిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, వేమూరి మాల్యాద్రి, పలువురు దేశం నాయకులు పాల్గొన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 14/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 967558
2nd Prize Rs.7000/- 15535
3rd Prize Rs.3500/-
05141 06961 14835 25731 31184
62197 70222 80431 91176 93777
4th Prize Rs.200/-
1497 2464 4955 5698 6575
6620 7328 8096 8471 9923
5th Prize Rs.100/-
0659 1172 2686 3400 3548
5241 5909 6583 6705 9212
6th Prize Rs.50/-
0010 1268 3057 4838 6679 8194
0125 1411 3237 4840 6702 8225
0127 1504 3300 5144 6778 8262
0133 1622 3322 5154 6813 8374
0190 1777 3346 5175 6892 8634
0353 1841 3476 5399 7233 8741
0713 1901 3698 5413 7257 8819
0714 1908 3739 5417 7378 8951
0771 1918 3987 5532 7419 8959
0810 1949 4213 5604 7430 9003
0865 2016 4225 5727 7465 9377
0902 2128 4342 5808 7485 9455
0951 2189 4350 6100 7550 9530
0992 2332 4362 6153 7551 9837
1085 2352 4486 6350 7770 9987
1089 2554 4499 6403 7848
1092 2744 4737 6640 7911

SINGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 514612
2nd Prize Rs.7000/- 32514
3rd Prize Rs.3500/-
08993 15114 21991 26294 44948
49345 53109 54461 55063 67522
4th Prize Rs.200/-
0771 2136 2851 4221 5702
6076 7079 7657 8626 9608
5th Prize Rs.100/-
0319 0392 2048 3924 4478
5210 6051 7704 7879 9411
6th Prize Rs.50/-
0020 2054 3950 5739 7614 8809
0065 2301 3984 5854 7630 8855
0185 2357 4006 6008 7647 8976
0271 2375 4050 6030 7651 9071
0422 2392 4240 6094 7708 9130
0545 2734 4343 6097 7714 9169
0593 2974 4358 6141 7725 9175
0751 3153 4631 6228 7958 9177
1009 3188 4732 6507 8039 9385
1028 3209 4768 6579 8138 9409
1078 3210 4831 6591 8268 9565
1201 3217 4867 6944 8284 9700
1238 3253 5082 6971 8321 9718
1547 3321 5122 7044 8334 9767
1734 3512 5132 7136 8518 9850
1829 3564 5710 7196 8527
1944 3918 5730 7526 8548

KUIL SERIES Dr No:7
1st Prize Rs.100000/- 942205
2nd Prize Rs.7000/- 96195
3rd Prize Rs.3500/-
09474 20211 23717 26884 37797
44056 54864 55123 79974 97219
4th Prize Rs.200/-
0260 0662 3806 5576 6004
7374 7823 7922 8709 8781
5th Prize Rs.100/-
0698 1851 2064 2771 5624
5797 6453 6804 7504 8358
6th Prize Rs.50/-
0051 1733 3266 4523 6417 8260
0224 1827 3301 4642 6427 8320
0259 1840 3304 4907 6622 8344
0296 1945 3508 4912 6780 8357
0442 1967 3721 4950 6823 8530
0794 2011 3726 4977 6835 8586
0854 2406 3917 5133 6867 8652
1015 2425 4013 5150 7023 8742
1125 2480 4045 5297 7047 8786
1217 2574 4202 5359 7461 8881
1301 2624 4216 5605 7483 8896
1305 2718 4276 5721 7573 8997
1349 3056 4303 5859 7654 9062
1406 3068 4314 5965 7827 9103
1660 3138 4411 6152 8019 9780
1680 3176 4443 6247 8143
1688 3239 4501 6343 8248

ROSA SERIES Dr No:7
1st Prize Rs.100000/- 843440
2nd Prize Rs.7000/- 85439
3rd Prize Rs.3500/-
00218 08368 25197 43312 44617
53307 55056 63790 77099 86496
4th Prize Rs.200/-
0678 2254 2503 3247 4093
4768 6424 6627 8632 9676
5th Prize Rs.100/-
1530 3416 3605 4563 6822
7982 7998 8855 8860 9642
6th Prize Rs.50/-
0104 1818 4029 5682 7265 8623
0325 2142 4124 5727 7274 8653
0446 2300 4183 5730 7378 8670
0577 2459 4196 5759 7413 8912
0581 2531 4387 5861 7521 9129
0723 2597 4503 5867 7923 9153
0786 2730 4574 6023 7951 9161
0824 2745 4690 6039 7983 9404
0897 2748 4715 6227 7992 9551
0934 2762 4819 6433 8025 9561
1086 3115 4897 6568 8106 9698
1236 3461 4940 6859 8354 9773
1313 3499 4980 6910 8366 9899
1335 3504 5372 6936 8372 9909
1495 3647 5375 6963 8474 9918
1502 3658 5620 7180 8493
1533 3866 5674 7240 8572

DEAR SERIES Dr No:7
1st Prize Rs.100000/- 615525
2nd Prize Rs.7000/- 50780
3rd Prize Rs.3500/-
12276 16700 21677 23760 35252
54579 63601 75752 89874 94305
4th Prize Rs.200/-
1446 3076 3369 5372 5509
6151 7230 7288 8290 9370
5th Prize Rs.100/-
0706 2132 2777 3132 3994
4148 4331 4510 8460 8981
6th Prize Rs.50/-
0006 1716 3067 5347 6995 8698
0203 1769 3242 5451 7253 8849
0243 1810 3338 5833 7322 8857
0278 1899 3442 5858 7371 8879
0476 1906 3689 5927 7539 9046
0599 1907 3758 5970 7604 9083
0610 1909 3896 6121 7739 9085
0665 1918 3928 6286 7968 9144
0693 1966 4060 6343 8004 9176
0735 2034 4068 6474 8064 9222
0894 2069 4203 6629 8090 9471
0992 2230 4348 6644 8241 9657
1381 2291 4424 6655 8390 9746
1445 2388 4871 6758 8429 9802
1537 2519 4927 6780 8545 9930
1611 2521 5007 6968 8599
1622 2717 5222 6970 8623

THANGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 758288
2nd Prize Rs.7000/- 77154
3rd Prize Rs.3500/-
17886 26397 40783 48736 51070
54106 88701 88824 90463 95232
4th Prize Rs.200/-
1490 1592 2048 3380 4454
5616 5751 7250 7405 9914
5th Prize Rs.100/-
0681 1224 1924 1949 2375
4173 6573 7732 9503 9942
6th Prize Rs.50/-
0050 1629 3687 5571 6678 7935
0136 2137 4165 5590 6799 7967
0327 2299 4203 5598 6959 8098
0515 2356 4228 5635 7016 8125
0600 2567 4247 5639 7037 8289
0797 2716 4433 5735 7232 8328
0800 2849 4465 5870 7261 8349
0832 2883 4483 5962 7302 8549
0887 2911 4491 5991 7321 8890
0931 2955 4699 6198 7400 9141
0955 3012 4821 6216 7455 9330
0956 3093 5003 6282 7478 9368
1086 3138 5356 6296 7511 9594
1177 3216 5377 6381 7535 9772
1211 3402 5387 6395 7568 9879
1230 3504 5395 6418 7622
1552 3611 5433 6427 7894



THE GOVERNMENT OF BODOLAND
Results of 14/08/2024
M.R.P. ₹.2/-

NALLANERAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 375132
2nd Prize Rs.7000/- 38268
3rd Prize Rs.3500/-
01986 02310 20447 29777 30213
35435 44479 54832 60024 61023
4th Prize Rs.200/-
2377 2585 2621 3430 3454
3815 4834 6007 9605 9654
5th Prize Rs.100/-
1227 1358 1359 1388 1894
2609 2731 3969 6684 9990
6th Prize Rs.50/-
0048 0936 2894 4205 6441 8052
0050 1009 2950 4515 6749 8178
0092 1060 3059 4651 6811 8182
0216 1079 3074 4875 6969 8610
0243 1094 3083 4931 7047 8639
0348 1252 3132 5112 7139 8750
0382 1742 3163 5130 7308 9077
0396 1796 3405 5203 7397 9202
0516 1968 3413 5265 7462 9352
0613 2150 3439 5278 7477 9449
0615 2262 3493 5434 7547 9621
0644 2390 3506 5470 7572 9700
0652 2497 3549 5580 7721 9781
0747 2600 3687 5585 7821 9915
0819 2749 3783 5631 7898 9992
0873 2804 3970 5838 7973
0915 2856 3985 6369 8046

KUMARAN SERIES Dr No:7
1st Prize Rs.100000/- 764481
2nd Prize Rs.7000/- 02573
3rd Prize Rs.3500/-
01353 11628 12669 14468 62483
63959 72100 72359 85014 97450
4th Prize Rs.200/-
0093 0777 1772 2592 2634
4066 6465 7132 9398 9888
5th Prize Rs.100/-
0352 0449 0496 0997 1890
2251 2465 3185 6247 7573
6th Prize Rs.50/-
0091 1823 3618 5469 7544 8989
0178 2254 3817 5608 7546 9137
0196 2394 4014 5730 7583 9359
0397 2522 4193 5980 7644 9412
0503 2630 4317 6177 7722 9420
0532 2756 4349 6198 7723 9474
0628 2781 4397 6211 7743 9550
0641 2833 4435 6289 7814 9605
0654 2945 4524 6331 7859 9642
0659 2987 4624 6334 8109 9766
0880 3002 4724 6339 8255 9836
0909 3160 4809 6539 8332 9898
1150 3349 4939 6633 8509 9989
1326 3369 5086 6649 8523 9991
1545 3422 5159 6954 8614 9994
1588 3436 5231 7461 8617
1597 3558 5337 7508 8793

VISHNU SERIES Dr No:7
1st Prize Rs.100000/- 843878
2nd Prize Rs.7000/- 42694
3rd Prize Rs.3500/-
18558 20700 27927 29381 33616
58226 61652 63430 77494 92485
4th Prize Rs.200/-
0930 3791 4309 4959 5570
5703 7896 8120 8673 9372
5th Prize Rs.100/-
1041 3995 4646 5369 5739
6006 7029 8682 8756 9228
6th Prize Rs.50/-
0058 1662 3570 5136 7117 8642
0071 1666 3647 5225 7439 8771
0180 1722 3676 5657 7476 8816
0234 1783 3782 5717 7497 8938
0345 1804 3802 5836 7558 9115
0407 1928 3905 6234 7830 9123
0697 1961 4056 6238 7849 9419
0827 2095 4166 6262 7887 9499
0841 2327 4422 6364 7918 9631
1121 2426 4444 6371 7971 9670
1212 2466 4496 6460 8015 9687
1300 2942 4732 6495 8058 9712
1352 3154 4852 6581 8067 9801
1368 3266 4882 6732 8126 9953
1475 3313 4886 6894 8142 9954
1527 3445 4962 6952 8423
1559 3480 5029 6962 8486

SWARNALAXMI SERIES Dr No:7
1st Prize Rs.100000/- 386140
2nd Prize Rs.7000/- 97810
3rd Prize Rs.3500/-
18383 18919 29499 31856 42629
53583 64716 75529 86512 97623
4th Prize Rs.200/-
0167 0421 1238 1718 2185
2440 8198 8504 9214 9651
5th Prize Rs.100/-
1642 1917 2437 2877 2903
4832 5803 6399 7324 8534
6th Prize Rs.50/-
0058 1580 3215 4519 6477 8011
0197 1651 3330 5011 6727 8223
0211 1663 3337 5013 6850 8389
0262 1685 3370 5022 6954 8459
0372 1878 3486 5158 7104 8611
0832 2110 3495 5284 7167 8787
0854 2358 3719 5325 7262 8831
0914 2394 3736 5759 7297 9060
0988 2517 3863 5826 7307 9185
1041 2597 3891 5931 7327 9228
1129 2617 3931 6045 7381 9831
1152 2704 4058 6134 7416 9840
1240 2835 4252 6202 7492 9935
1265 2849 4295 6255 7850 9942
1397 3064 4327 6380 7900 9989
1424 3149 4355 6387 7934
1554 3169 4473 6430 7944

LION SERIES Dr No:7
1st Prize Rs.100000/- 241753
2nd Prize Rs.7000/- 74733
3rd Prize Rs.3500/-
17789 28587 39405 41421 52303
52845 63122 74237 85576 96554
4th Prize Rs.200/-
1157 1622 2025 3684 4052
4500 6164 7105 7355 9253
5th Prize Rs.100/-
2915 3269 4986 5962 6457
6963 8175 8243 8961 9835
6th Prize Rs.50/-
0069 1827 3077 4803 6801 8858
0090 2020 3078 4866 6812 8888
0167 2172 3083 5033 6891 8989
0180 2188 3107 5105 6920 9025
0191 2253 3150 5185 7048 9221
0393 2269 3187 5286 7313 9264
0414 2356 3318 5561 7369 9285
0561 2423 3472 5679 7450 9300
0620 2452 3484 5691 7498 9657
0763 2512 3633 5702 7510 9660
0945 2778 3652 5722 7674 9748
1095 2867 3792 5823 7726 9767
1199 2872 4213 5912 8287 9804
1265 2908 4289 6127 8482 9819
1426 2959 4292 6132 8603 9867
1444 2985 4301 6547 8644
1509 3027 4668 6655 8811

ABBLE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 429839
2nd Prize Rs.7000/- 12998
3rd Prize Rs.3500/-
02377 12650 13086 14130 34154
59494 70976 77959 88339 96166
4th Prize Rs.200/-
0710 1222 2837 5159 5893
5997 8825 8874 9282 9798
5th Prize Rs.100/-
1986 3253 5366 6256 6785
6901 7351 8033 8739 9201
6th Prize Rs.50/-
0232 1858 3033 5569 6938 8518
0381 1873 3082 5594 6969 8625
0555 1971 3087 5724 6997 8673
0586 2006 3257 5821 6999 8999
0734 2096 3347 5845 7109 9143
0847 2218 3394 5872 7135 9265
0850 2236 3495 6036 7192 9479
0994 2406 3773 6254 7200 9621
1081 2488 3918 6354 7239 9682
1243 2502 4070 6402 7418 9685
1281 2532 4529 6436 7559 9692
1295 2642 4584 6501 7588 9860
1410 2794 4680 6502 7736 9912
1486 2802 4748 6661 8290 9947
1756 2932 4855 6668 8338 9967
1784 2942 5361 6836 8375
1856 2964 5500 6925 8385



కేంద్ర రైల్వేశాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో రాష్ట్రమంత్రి కొల్లు రవీంద్ర

# మచిలీపట్నం, రేపల్లె రైల్వే లైన్‌కు మార్గం సుగమం

## దశాబ్దాల బందరు వాసుల ఆకాంక్షలను నెరవేర్చండి

## ప్రజా రవాణాతో పాటు వాణిజ్య పరంగానూ లాభసాటిగా ఉంటుంది

## రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మంత్రి కొల్లు రవీంద్ర వినతి

**విజయవాడ.ఆగస్టు 14,ప్రభాతవార్త ప్రతినిధి** :బందరు ప్రజల దశాబ్దాల కోరిక అయినటువంటి మచిలీపట్నం రేపల్లె మధ్య 45 కిలోమీటర్ల రైల్వే లైన్‌ను పూర్తి చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విన్నవించారు. డిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రిని కలిసి రైల్వే లైన్ ఏర్పాటు గురించి వినతిపత్రం అందించారు. గత ప్రభత్వం రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. అందులోనూ దశాబ్దాల ఈ ప్రాంత వాసుల కోరికైన రైల్వే లైను కోసం అధిక శ్రద్ధ పెట్టారు. మచిలీపట్నం దశాబ్దాల క్రితమే అంతర్జాతీయ వాణిజ్య వ్యాపార రంగాల్లో కీలకంగా వ్యవహరించింది. ఈ మార్గం పూర్తైతే చెన్నై కలకత్తా మార్గంలో చాలా వరకు ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని దూరం కూడా 100 కిలోమీటర్లకు పైగా తగ్గుతుందన్నారు. ప్రత్యేకంగా సరుకు రవాణా రైళ్లను విజయవాడ వైపు కాకుండా మచిలీపట్నం వైపుగా మళ్లించడం ద్వారా విజయవాడ రైల్వేస్టేషన్ రద్దీ కూడా తగ్గించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తైతే పశ్చిమ గోదావరి, కృష్ణా గుంటూరు, ఒంగోలు జిల్లాల పరిధిలోని ప్రజలకు ప్రయాణం సులువుగా మారుతుంది.



# అటాచ్‌మెంట్‌లో ఉన్న భూములు కొనడం ఎంతవరకు సబబు?

## మంత్రి పార్థసారథి

**విజయవాడ.ఆగస్టు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** అగ్రిగోల్డ్ వ్యవహారంలోమాజీ మంత్రి జోగి రమేశ్ కుమారుడు అరెస్టవ్వడంలో ఎలాంటి రాజకీయ కక్ష సాధింపు లేదని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. వైకాపా ప్రతి అంశాన్ని రాజకీయం చేసి లబ్ధి పొందాలనుకోవడం సిగ్గుచేటని అన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వానికి కక్ష సాధించాలని ఉంటే వైకాపా నేతలు బయటికి వచ్చి ఈ విధంగా మాట్లాడతారా అని ప్రశ్నించారు. చట్టానికి ఓసీ, బీసీ అని ఉండదన్నారు. ఈడీ అటాచ్‌మెంట్‌లో ఉన్న తమ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని అగ్రిగోల్డ్ ఫిర్యాదు మేరకే విచారించి చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆనాడు మంత్రిగా ఉన్న జోగి రమేశ్ అధికార దుర్వినియోగంతో చట్ట వ్యతిరేకంగా భూములు కొని విక్రయించారని మంత్రి పార్థసారథి ఆరోపించారు. జగన్ ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా అగ్రిగోల్డ్ ఆస్తులు సొంతం చేసుకోవాలని ప్రయత్నించిందని దుయ్యబట్టారు. అగ్రిగోల్డ్ వ్యవహారానికి కులం, మతం, రాజకీయ రంగు పులమాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మొదటి నుంచి రాజకీయ కక్షసాధింపు నిర్ణయాలు తీసుకోవద్దని చెప్తున్నారని తెలిపారు. పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్లను ఆనాడు జగన్ కక్షపూరితంగా రద్దు చేయించారని మంత్రి పార్ధసారధి వ్యాఖ్యానించారు.

# తిరుమల సమాచారం

## అందరికీ మంచి జరగాలి

### - సినీనటుడు వరుణ్‌తేజ్ దంపతులు

**తిరుమల,జనవరి 14 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు సినీనటుడు వరుణ్‌తేజ్. లావణ్యత్రిపాఠి తెలిపారు. బుధవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని విఐపి బ్రేక్‌లో దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలు పలకు వచ్చిన వీరిని చూసేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.



# శివయ్య సన్నిధిలో 'పాలకోవ ప్రసాదం'

## -పాడిపరిశ్రమ అభివృద్ధికి కేంద్రం నిధులు :మహాజన సభలో ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,ఆగస్టు 14 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలో పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులకు ప్రసిద్ది చెందిన 'పాలకోవను ప్రసాదంగా' అందించనున్నట్లు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు.బుధవారం ది శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ పాలసరఫరా సంఘం మహాజన సభను చైర్మెన్ మునగాల మధుసూధననాయుడు(చిట్టి) అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షత వహించిన చైర్మెన్ మధుసూధననాయుడు మాట్లాడుతూ మూడేళ్లుగా వరుసగా కో ఆపరేటివ్ సొసైటీ లాభాల దిశగా సాగుతుందని వివరించారు.ఓ వైపు సంస్థ అభివృద్ధి, మరో వైపు పాడిరైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. గత ఏడాది సంస్థ సాధించిన లాభాల్లో పాడి రైతులకు రూ.65లక్షలు బోనస్ అందించామన్నారు. అలాగే సిబ్బందికి రూ. 15లక్షలు అందించామన్నారు. ఈ ఏడాది రైతులకు రూ.55లక్షలు బోనస్ అందించామన్నారు. ప్రతి ఏడాది రూ.80లక్షలు సాధిస్తున్నామన్నారు. కాగా పాలకోవ తయారికి ప్రత్యేక భవనం నిర్మాణాన్ని రూ.28లక్షలతో పూర్తి చేసినట్లు వివరించారు. చుట్టుపక్కల గ్రామల నుంచి సుమారు 8వేల లీటర్ల పాలను సేకరిస్తున్నామని ఇందులో సుమారు 3వేల లీటర్ల పాలు బయట ప్రవైటు సంస్థలకు అందిస్తున్నామన్నారు. ప్రైవేటు సంస్థలు లీటర్‌కు రూ.32లుచెల్లిస్తున్నారని వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పాడిపరిశ్రమ అభివృద్ధికి దేవస్థానంతో సమన్వయం చేయనున్నట్లు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తెలిపారు. తిరుమలేశుని సన్నిధిలో లడ్డు ప్రసాదం ప్రత్యేకం. అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయంలో పులిహోర ప్రసాదం ప్రత్యేకం అలాగే మారుతున్న కాలానుగుణంగా రాబోవు రోజుల్లో ' పాలకొవ ప్రసాదం'గా అందించుటకు నిర్ణయించామన్నారు.ఈ నియోజకవర్గంలో తన తండ్రి గోపాలకృష్ణారెడి పాడిపరిశ్రమ అభివృద్ధికి కో ఆపరేటివ్ సొసైటీని బలోపేతం చేసామన్నారు. మారుతున్న కాలనుగుణంగా సాంకేతికను అమలు చేసి అధిక ఉత్పత్తిని సాధించుటకు పాడి రైతులకు సూచనలిచ్చారు. తాను విదేశాల్లో పర్యటించినపుడు పాలు పితక దానికి బదులు యంత్రాలతో నిర్వహిస్తు న్నారని అధికదిగుబడి వచ్చిందన్నారు.వాటిని పంపింగ్ మిషన్స్ ఉపయోగించటం వల్ల రైతు లకు లాభాలు సాధిస్తున్నట్లు ఎంఎల్‌ఏ వివరించారు.

# రేపు శ్రీహరి కోట నుండి ఎస్‌ఎస్‌ఎల్వి - డి3 ప్రయోగం

## ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ప్రయోగ ఏర్పాట్లు



షార్‌లో శుక్రవారం ఉదయం ప్రయోగించనున్న ఎస్ఎస్ఎల్‌వి - డి3 రాకెట్

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 14, ప్రభాతవార్త** శ్రీ హరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి శుక్రవారం ఉదయం 9.17 గంటలకు పేర్కొంటున్న ఎస్ఎస్ఎల్‌వి - డి3 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. తక్కువ బరువు కలిగిన ఉపగ్రహాలను అంతరిక్షంలోని తక్కువ ఎత్తులో ప్రవేశ పెట్టడానికి ఇస్రో ఈ స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ను రూపొందించింది. ఈ తరహా రాకెట్ ప్రయోగం ఇది మూడవది, ఈ రాకెట్ ద్వారా 175.5 కిలోల బరువున్న భూ పరిశీలన ఉపగ్రహం ఈఓఎస్ - 08తో పాటు ఒక డెమోసాట్‌ను భూమికి 475 కిలో మీటర్ల దూరంలో ప్రవేశ పెట్టనున్నారు. ఇందులో మూడు శక్తివంతమైన ఉపకరణాలు కూడా అమర్చి ఉన్నారు. ఏడాది పాటు ఈఓఎస్ - 08 ఉపగ్రహం భారత దేశానికి సేవలు అందించనుంది. వాతావరణ మార్పు చేర్పులు పసిగట్టడం దీని ప్రత్యేకత. ఇదిలా ఉంటే మూడు ఘన ఇంధన దశలతో నిర్మితమైన ఎస్ఎస్ఎల్వి - డి3 రాకెట్ 34 మీటర్ల ఎత్తు, రెండు మీటర్ల వెడల్పు కలిగి ఉంది. శ్రీ హరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుండి ఈ ప్రయోగం జరుగుతుండగా ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ దగ్గర ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే షార్‌ను చేరుకున్న ఆయన గురువారం ఉదయం శ్రీహరికోటలోని స్పేస్ సెంట్రల్ స్కూల్ ఆవరణంలో జరిగే 78వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొంటున్నారు. ఇస్రో చైర్మన్, డిఓఎస్ సెక్రటరీ హోదాలో ఆయన తొలిసారి షార్‌లో జాతీయ జండాను ఎగురవేసి పెరేడ్‌లో పాల్గొంటున్నారు. షార్ డైరెక్టర్ ఎ. రాజరాజన్ ఇతర ప్రముఖులు కూడా హాజరు కానున్నారు. ఆ తరువాత సూళ్లూరుపేటలో జరిగే సతీష్ ధావన్ మెమోరియల్ ఆసుపత్రిలో ఒక కార్యక్రమంలో పాల్గొని తిరిగి షార్‌లో రాకెట్ ప్రయోగ సన్నాహాలు చేస్తారు. ప్రయోగానికి 6.30 గంటల ముందు కౌంట్‌డౌన్‌ను ప్రారంభించనున్నారు. సుమారు 17 నిమిషాలు అంతరిక్షంలో ప్రయాణించి రెండు ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశ పెట్టాల్సి ఉంది.



# టాస్క్‌ఫోర్స్ ఐజిగా సీనియర్ ఐపిఎస్ అధికారి ఆకే రవికృష్ణ

## అనంతపురం జెసి డి.హారిత పోస్టింగ్ రద్దు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్త:** సీనియర్ ఐపిఎస్ అధికారి ఆకే రవికృష్ణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. కేంద్ర డిప్యూటేషన్ నుంచి ఏపీకి తిరిగి వచ్చిన ఆయనకు నూతన బాధ్యతలు అప్పగించింది. పోలీసు ఆర్గనైజేషన్ ఐజీగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌పోర్సుకు బాధ్యతలు చేపట్టవల్సిందిగ ఆదేశాలు ఇచ్చింది. గంజాయి డ్రగ్స్‌ను అరికట్టేందుకు వీలుగా ఏపీలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌పోర్స్ పనిచేస్తోంది.రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమరవాణా,విక్రయాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాటి నియంత్రణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా పోలీసు ఆర్గనైజేషన్‌లో యాంటీ టాస్క్‌పోర్సుకు ఐజిగా బాధ్యతలను రవికృష్ణకు ఏపీ ప్రభుత్వం అప్పగించింది.ఇక డి.హారితకు అనంతపురం జేసిగా ఇచ్చిన పోస్టింగ్‌ను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది.సాధాకణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆమెను ఆదేశించింది. ఆమెకు పోస్టింగ్ ఇస్తూ ఇచ్చిన ఉత్తర్వులను ఏపీ ప్రభుత్వం రద్దు చేసింది.పలు అభియోగాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందంటున్నారు.

# హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊరట

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** గతేడాది ఫిబ్రవరి 20వ తేదీన గన్నవరంలోని టీడీపీ ఆఫీసుపై దాడి ఘటన జరిగింది. కార్యాలయంలోని ఫర్నిచర్‌తోల పాటు అక్కడ ఉన్న వెహికిల్స్‌ను కూడా ధ్వంసం చేశారు. ఈ దాడికి పాల్పడిన వాళ్లంతా వల్లభనేని వంశీ అనుచరులే అన్నది ప్రధాన ఆరోపణగా ఉంది. ఇప్పటికే వంశీ ప్రధాన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేయగా నిందితుల్లో ఎక్కువ మంది మాజీ ఎమ్మెల్యే వల్లభనేనివంశీ పేరు చెప్పడంతో అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. దాంతో ముందస్తు బెయిల్ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టును వంశీ ఆశ్రయించారు.

ఈ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. కక్షపూరితంగా కేసు పెట్టారని వంశీ తరపు లాయర్ వాదించగా దాడి వెనుక మాజీ ఎమ్మెల్యే ప్రమేయం ఉందంటూ ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇక, ఇరువురి వాదనలు విన్న హైకోర్టు ఈ నెల 20వ తేదీ వరకు ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది.

# ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోండి

## - నకిలీ డ్వాక్రా గ్రూపులతో అక్రమంగా రుణాలు పొందారు

## - 26వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్' కు విజ్ఞప్తులు



**మంగళగిరి,ఆగస్టు 14,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న "ప్రజాదర్బార్"కు వచ్చే విన్నపాలను సంబంధిత శాఖలకు పంపి సత్వర పరిష్కారానికి కృషిచేయాలని విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిబ్బందని ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో 26వ రోజు "ప్రజాదర్బార్"కు మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. తమ కష్టాలను విన్నవించారు. భూఅక్రమణ సమస్యలపై బాధితుల నుంచి ఫిర్యాదుల ఎక్కువగా వస్తుండంతో సంబంధిత శాఖతో సమన్వయం చేసుకుంటూ పరిష్క రించాలని సిబ్బందికి సూచించారు. -- కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి లేఖను మంత్రి నారాలోకేష్‌కు అందజేసిన పోస్టల్ అధికారులు ప్రజల్లో దేశభక్తిని పెంపొంది చేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన హర్ ఘర్ తిరంగా 3.0 కార్య క్రమంలో భాగంగా కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి పంపిన లేఖను,జాతీయ జెండాను మంగళగిరి సబ్ డివిజన్ పోస్టాఫిస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆర్.రాధాకృష్ణ మూర్తి మంత్రి నారా లోకేష్‌కు అందజేశారు. దీంతోపాటు ఆగస్టు 15న గుంటూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొననున్న మంత్రి నారా లోకేష్ కు మంగళగిరి ఎమ్మార్వో ఆహ్వాన పత్రికను అందజేశారు. --ఉన్నత చదువుల కోసం సర్టిఫికేట్లు అందేలా చర్యలు తీసుకోండి గత వైకాపా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెర్ బకాయిల కారణంగా తన డిప్లొమా సర్టిఫికెట్లు నూజివీడు పాలిటెక్నిక్ కాలేజీలోనే ఉండిపోయాయని,ఉన్నత చదువులు కోసం సర్టిఫికేట్లు అందించేలా చర్యలు తీసుకోవాలని మంగళగిరి నియోజకవర్గంలోని ఆత్మకూరుకు చెందిన చల్లపల్లి జగదీష్ విజ్ఞప్తి చేశారు. పీజీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని మంగళగిరికి చెందిన వి.వేణు విజ్ఞప్తి చేశారు. కాజా గ్రామంలో ఉన్న తన 20సెంట్ల వ్యవసాయ భూమిని అడంగల్,1బిలో నమోదుచేయాలని మోదుగుల శేషుబాబు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు వికలాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని చెందిన వి.విజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

# నిన్న ప్రజాదర్బార్ లో విన్నపం.. నేడు సిఎం చేతుల మీదుగా ప్రోత్సాహకం

## - అమెరికా యూత్ ఎక్ఛేంజ్ ప్రోగ్రామ్‌కు ఎంపికైన రాష్ట్ర బాలికలు

## - ప్రతిభావంతులైన విద్యార్థినులకు మంత్రి లోకేష్ చేయూత

**మంగళగిరి,ఆగస్టు 14,ప్రభాతవార్త :** ప్రతిభకు పేదరికం అడ్డుకారాదన్నది రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిద్ధాంతం.రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజాదర్బార్ ద్వారా తమవద్దకు వచ్చే ఎంతోమంది పేద విద్యార్థులకు మంత్రి లోకేష్ ఆపన్న హస్తం అందిస్తున్నారు. తాజాగా అగ్రదేశం అమెరికాలో యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌కు ఎంపికై ఇద్దరు ప్రతిభావంతులైన బాలికలకు లోకేష్ ఆర్థిక చేయూతనిచ్చి అండగా నిలిచారు.ఆ బాలికలిద్దరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రూ.లక్ష ఆర్థికసాయంతోపాటు ల్యాప్‌టాప్ లను అందజేశారు.ఈడ్పుగల్లులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల ఐఐటి,మెడికల్ అకాడమీలో జంగారెడ్డిగూడెంకు చెందిన బందిల సూర్యతేజశ్రీ,రాజమండ్రికి చెందిన నత్తా ప్రదీప్తి ఇంటర్మీడియట్ చదువుతున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో సంస్కృతి, సాంప్రదాయాలపై అమెరికాలో ఏడాదిపాటు నిర్వహించే స్టడీ టూర్ కోసం యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ కోసం వేలాదిమంది పోటీ పడగా,దేశవ్యాప్తంగా కేవలం 30మంది మాత్రమే ఎంపికయ్యారు.అందులో రాష్ట్రం తరుపున తేజశ్రీ,ప్రదీప్తి ఎంపికయ్యారు. తేజశ్రీ మిచిగాన్ స్టేట్ హోప్కిన్స్‌కు,ప్రదీప్తి కాలిఫోర్నియాలోని మెరిడియన్‌లో యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌కు ఎంపికయ్యారు.పేద కుటుంబానికి చెందిన తమ కుమార్తెకు ఆర్థిక సాయం అందించాలని నిన్న ప్రజాదర్బార్‌లో తేజశ్రీ తల్లి వినతిపత్రం సమర్పించింది.విషయం తెలుసుకున్న మంత్రి లోకేష్ వారిద్దరిని బుధవారం సెక్రటేరియట్‌కు పిలిపించి అభినంద నలు తెలిపారు. ప్రోత్సాహకంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా చెరో రూ.1లక్ష ఆర్థికసాయం, ల్యాప్‌టాప్ లను అందించారు.యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం ద్వారా భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలని చంద్రబాబునాయుడు వారికి విజ్ఞప్తి చేశారు.

# బిసి సంక్షేమ అధికారుల సమస్యలు పరిష్కరించండి

## - బిసి సంక్షేమశాఖ రాష్ట్ర అధికారుల సంఘం అధ్యక్షుడు మస్తాన్



బిసి సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి పోలా భాస్కర్‌ను కలసిన సంక్షేమ శాఖ అధికారుల సంఘం నేతలు

**సచివాలయం,ఆగస్టు 14,ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ అధికారులకు సంబంధించిన సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించాలని రాష్ట్ర బిసి సంఘం అధికారుల సంఘం అధ్యక్షుడు మస్తాన్ కోరారు.ఏపి సచివాలయంలో బిసి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి పోలా భాస్కర్‌ను కలసి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంబంధించి డైట్ మెనూ రూ.600 పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ముఖ్యంగా 2008బాలుర సంక్షేమ అధికారులు 2011బాలిలక సంక్షేమ అధికారులకు సంబంధించి గ్రేడ్ వన్ అధికారులుగా సీనియార్టీ ప్రకారం పదోన్నత కల్పించాలని వివరించారు.

# శ్రీవారి సేవలో తెలంగాణ ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు తెలంగాణ ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం శ్రీవేంకటేశ్వర స్వామిని కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. కానుకలు సమ ర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వచ్చే ఎన్నికల్లో మనదే విజయం: మాజీ సిఎం జగన్

**విజయవాడ.ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ముందు ఎన్నో హామీలిచ్చిన సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేస్తున్నారని వైకాపా అధ్యక్షుడు జగన్ అన్నారు. ఈ మోసాలే జనాగ్రహానికి దారితీస్తాయని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మనదే విజయం. ఎందుకంటే మనం ఎవరినీ మోసం చేయలేదు. అబద్దాలు చెప్పలేదు అని పేర్కొన్నారు. ఉమ్మడి శాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో మాడుగుల, అనకాపల్లి, చోడవరం నియోజకవర్గాలకు చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నీరుగారిపోయాయి. గ్రామాల్లో కక్షలు పెంచుతున్నారు. ప్రభుత్వ బడుల్లో టోఫెల్ విధానం తీసేశారు. నేను అధికారంలో ఉండి ఉంటే రైతు భరోసా ఉండేది. పాఠశాలలకు వెళ్తున్న పిల్లల తల్లులకు అమ్మఒడి వచ్చేది. వసతి దీవెన ఇచ్చేవాళ్లం. మత్స్యకార భరోసా, వాహన మిత్ర కూడా ఇచ్చేవాళ్లం. మన ప్రభుత్వ హయాంలో ఆర్థిక సంక్షోభం ఉన్నా సాకులు చూపలేదు.

మాట తప్పకుండా మ్యానిఫెస్టోక అమలు చేశాం. కోవిడ్ మహమ్మారి పీడించినా పథకాలు దాటేయాలని ఆలోచించలేదు అని పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద ఒక్క పైసా ఇవ్వడం లేదు. ఇప్పటికే రూ.1600 కోట్లుక బకాయిలు ఉన్నాయి. మార్చిలో ఎన్నికల కోడ్ రావడం వల్ల బిల్లులు ఆపాల్సి వచ్చింది. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. కక్షలు తీర్చుకునే వారిని ప్రోత్సహించేలా చంద్రబాబు తీరు ఉంది. ఈ ఐదేళ్లా వేధింపులకు గురిచేస్తారు. అవన్నీ దీటుగా ఎదుర్కోవాలి అని జగన్ అన్నారు.

सेन्ट बैंक होम फायनेन्स लिमिटेड
Cent Bank Home Finance Limited
सेन्ट्रल बैंक ऑफ इण्डिया की अनुषंगी Subsidiary of Central Bank of India

**కార్యాలయ ప్రాంగణం అవసరం**

సెంట్ బ్యాంక్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు విశాఖపట్నం శాఖకు అద్దె ప్రాతిపదికన సుమారు 600 చ.అ. నుండి 800 చ.అ. కొలతల కార్పెట్ ఏరియా విస్తీర్ణం గల భవన ప్రాంగణం వెంటనే స్వాధీనానికి లేదా ఒక నెలలోపుగా పూర్తి అమరికగా అవసరమై ఉన్నది. ప్రాధాన్యతాపరంగా గ్రౌండ్‌పై, 1వ అంతస్తు లేదా 2వ అంతస్తుగా ఉండి తగినంతగా పార్కింగ్ స్థలం కలిగి ఉండవలెను. పురుషులకు మరియు మహిళలకు వేర్వేరు టాయిలెట్ సౌకర్యం కలిగి ఉండవలెను. ఆ ప్రాంగణ సమీపం బ్యాంక్, HFC వగైరాల ప్రాధాన్యతతో కమర్షియల్ కూడలి తప్పక అయివుండవలెను. కార్యాలయానికి వచ్చే రోడ్ కనీసం 15 అడుగుల వెడల్పు కలిగి ఉండవలెను. తొలిగా, అద్దె ఒప్పందం 5 సంవత్సరాలకు ఉంటుంది. కోట్ చేసిన అద్దెలోనే అన్ని పన్నులు మరియు నిర్వహణ ఛార్జీలు కలిసి ఉండవలెను. దయచేసి బ్రోకర్లు లేదా మధ్యవర్తులు వద్దు.
సవివర నియమాలు మరియు నిబంధనలకు మరియు నమూనాల డౌన్‌లోడ్‌కు దయచేసి మా వెబ్‌సైట్ **www.cbhfl.com**పై 'టెండర్' సెక్షన్ దర్శించండి.
*గమనిక: టెండర్ దాఖలుకు చివరి తేదీ: 26.08.2024 సా.5.00 గం.* సెంట్ బ్యాంక్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, MMO బిల్డింగ్, 6వ అంతస్తు, ఫోర్ట్, ముంబై-400023కు రిజిస్టర్డ్ పోస్ట్/కొరియర్ ద్వారా లేదా **tender@cbhfl.com** వద్ద ఇ-మెయిల్ ద్వారా టెండర్ పంపవచ్చును. సంప్రదించవలసిన నెం: 7024267166
తదుపరి, చేర్పు మరియు సవరణ ఏవైనా వెబ్‌సైట్‌పై మాత్రమే ప్రచురింపబడును. వార్తాపత్రికలో కాదు

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
NAD కొత్తరోడ్డు బ్రాంచ్, విశాఖపట్నం-530 009

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

**ఋణగ్రహీత'లు: 1. శ్రీ రౌతు గణేశ్వరరావు,** తండ్రి : నాగేశ్వరరావు, ఫ్లాట్ నెం.1, క్రింది అంతస్తు, శ్రీ నిలయం అపార్ట్‌మెంట్, డోర్ నెం.2-130, ఎండాడ గ్రామం, స్కైలైన్ అపార్ట్‌మెంట్ దగ్గర, విశాఖపట్నం - 530045. **వేరొక చిరునామా: శ్రీ రౌతు గణేశ్వరరావు,** తండ్రి : నాగేశ్వరరావు, బండి వీధి, కర్రివలస, పచ్చిపెంట మండలం, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 535592. **2. శ్రీమతి కె. రోహిణి నాయుడు,** భర్త : రౌతు గణేశ్వరరావు, ఫ్లాట్ నెం.1, క్రింది అంతస్తు, శ్రీ నిలయం అపార్ట్‌మెంట్, డోర్ నెం.2-130, ఎండాడ గ్రామం, స్కైలైన్ అపార్ట్‌మెంట్ దగ్గర, విశాఖపట్నం - 530045. **వేరొక చిరునామా: శ్రీమతి కె. రోహిణి నాయుడు,** భర్త : రౌతు గణేశ్వరరావు, డి.నెం.1-99, బండి వీధి, కర్రివలస, పచ్చిపెంట మండలం, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 535592.
**విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎమ్‌విపి కాలనీ బ్రాంచి, మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - టెర్మ్‌లోన్ (బరోడా హోమ్‌లోన్) అకౌంట్ నెం.లు 36560600015941 & 36560600016614 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.20-07-2024**న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచికు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.09-07-2024** నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **రూ.32,07,489/-** (అక్షరాల ముప్పై రెండు లక్షల ఏడు వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **అన్‌సర్వీడ్ వడ్డీ రూ.28,653.17/- + తేది.09-07-2024 నుండి వర్తించని వడ్డీ** మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**

విశాఖపట్నం జిల్లా మరియు మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, ఎండాడ గ్రామం, సర్వే నెం.27/16, పట్టా నెం.240 లోని 532.40 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 308 చ॥గ॥ల విస్తీర్ణం మొత్తంలో 47 చ॥గ॥లు లేదా 39.29 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా ఖాళీ స్థల విస్తీర్ణంలోని "శ్రీ నిలయం" అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు నందు 1025 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా), ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.116582Y005005401 మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.ఎఫ్-1 యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : పువ్వాడ వెంకటేశ్వరరావు గారికి చెందిన భూమి, **దక్షిణం** : గోగుల నరసింగరావు గారికి చెందిన ఇల్లు, **పడమర** : పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : మధు అమ్మన్న & ఇతరులకు చెందిన షాపు మరియు బ్లాక్ డెవలప్‌మెంట్‌కు చెందిన ఇల్లు. **శ్రీ నిలయం యొక్క మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం. ఎఫ్-1కు హద్దులు : తూర్పు** : ఓపెన్ స్పేస్, **దక్షిణం**: ఓపెన్ స్పేస్, **పడమర** : కామన్ కారిడార్ & మెట్లు, **ఉత్తరం** : ఓపెన్ స్పేస్.


తేది : 14-08-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

15-8Pg6exHMNWJQE.qxd:15-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:52 AM Page 1



# తిరుమల ఘాట్‌రోడ్లలో చిరుతల భయం !

## - ముందు జాగ్రత్తల్లో టిటిడి - రాత్రి 9గంటల తరువాత ద్విచక్రవాహనాలు బంద్



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఇప్పుడు,,,అప్పుడు కాదు....తరచుగా దశాబ్ధకాలంగా తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో చిరుతపులుల సంచారం ఎక్కువైంది. ఆహారం కోసం, నీటికోసం అడవులను వదలి ఏకంగా జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. గతంలో ఘాట్ రోడ్లపై ద్విచక్రవాహనదారులపై దాడులు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. మూడేళ్ళ క్రిందట కరోనా వైరస్ వ్యాప్తి..లాక్‌డౌన్ సమయంలో ఏకంగా చిరుతపులులు, ఏనుగులు, ఎలుగుబంట్లు, హైనాలు వంటివి తిరుమలకొండపై రోడ్లపై, ఘాట్‌రోడ్లపై సంచారం చేసి స్థానికులను భయభ్రాంతులు చేసిన విషయం విదితమే. తిరుమల నుండి తిరుపతికి దిగే మొదటి ఘాట్‌లో చిరుతపులులసంచారం ఉండటంతో వాహనదారులు భయందోళనకు గురవుతున్నారు. అంతేగాక ఆగస్ట్, సెప్టెంబర్ మాసాలు వన్యప్రాణుల సంతానోత్పత్తికి అవకాశం ఉన్నందున చిరుతపులుల సంచారం కూడా అటవీప్రాంతంలో ఒకచోటునుండి మరోచోటుకు ఘాట్‌రోడ్లపై కూడా సంచరిస్తాయని అటవీశాఖ అధికారులు గుర్తించారు. దీంతో ఉదయం 6గంటల నుండి రాత్రి 9గంటల వరకు మాత్రమే ద్విచక్రవాహనదారులను అనుమతి నిస్తున్నారు. ఆ తరువాత పూర్తిగా ఘాట్‌లో ద్విచక్రవాహనాలను ఆపేస్తున్నారు. తిరుమల శేషాచలంఅటవీప్రాంతం మధ్యలో తిరుమల మొదటి, రెండో ఘాట్‌రోడ్డులు ఉన్నాయి. వీటికి ఆనుకునే అలిపిరి, శ్రీవారిమెట్టు నడకమార్గాలు ఉన్నాయి. నాలుగేళ్ళ క్రిందట రెండోఘాట్‌రోడ్లపై వెళ్ళే ద్విచక్రవాహనదారులను వెంబడించి దాడిచేసి గాయపరిచిన ఘటనలు ఉన్నాయి. రెండోఘాట్‌లో చివరిమలుపు వద్ద తిరుమలకు చెందిన ట్రాఫిక్ పోలీసులు, స్థానికులు ద్విచక్రవాహనంలో వెళుతుండగా వెంబడించి దాడిచేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఘాట్‌రోడ్లుపైనా తిరుమలకు వచ్చే, తిరిగి వెళ్ళే భక్తులకు చిరుతల భయం పట్టుకుంది. శేషాచలం అటవీప్రాంతంలో గత ఏడాది వరకు దాదాపు 250వరకు చిరుతపులులు ఉన్నట్లు వాటి పాదాల అడుగుల ద్వారా అటవీశాఖ గణనచేసింది. ఏడాదికేడాది చిరుతల సంఖ్య పెరుగుతోంది. దీనికితగ్గట్లు ఇటీవల వర్షాలు కూడా కురిశాయి. ఆహారం కోసం అడవిలో దారితప్పి ఘాట్‌రోడ్లపై వస్తుంటాయని, ఆ సమయంలో మనుషులు గుంపుగా ఉంటే ప్రమాదం లేదని, అక్కడక్కడా ఇద్దరు ముగ్గురు వస్తుంటే దాడిచేస్తున్నాయనేది టిటిడి అధికారుల అనుమానం.ఈ సమయంలో భక్తుల భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు ఉపక్రమించారు. తిరుమలకు రోజుకు 90వేలమంది వరకు భక్తులు వస్తుంటే ఇందులో ఐదువేలమంది వరకు తిరుమలలో ఉద్యోగులు, స్థానికులు ,పోలీసులు, వ్యాపారులు ద్విచక్రవాహనాల్లోనే ఘాట్‌లో రాకపోకలు సాగిస్తున్నారు.

# త్యాగ ధనుల ఆశయ సాధనకై పునరంకితమవుదాం

## - రైల్వేలో విషాద వదనాల మధ్య దేశ విభజన భయానకాల స్మారక దినం..

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 14 ప్రభాతవార్త** తమ వాణిజ్య, వ్యాపార అవసరాల నిమిత్తం మన దేశానికి వచ్చిన ఆంగ్లేయులు అప్పటి మన దేశ పరిస్థితులను తమ అనుకూలంగా మలుకుని అధికార పగ్గాలు చేపట్టి రెండు శతాబ్దాలపాటు తమ కబంధ హస్తాల్లో మన దేశాన్ని నిఖిలిపివేశారని వక్తలు అన్నారు. మన దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో దేశ ప్రజల త్యాగాలను స్మరించుకునేందుకు ఆగస్టు 14న విభజన భయానకాల స్మారక దినం కార్యక్రమం స్థానిక రైల్వే స్టేషన్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్‌ఎం యం.విజయ్‌కుమార్, అదనపు డిఆర్‌ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. నాటి ఆంగ్ల పాలకులు భారతదేశాన్ని విభజించి పాలించు సూత్రాన్ని అవలంభిస్తూ దేశం విడిచి వెళ్లే సమయంలో సైతం దేశాన్ని రెండుగా చీల్చి విడగొట్టారన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం రావడానికి కొన్ని గంటల ముందే రెండుగా చీల్చి విడగొట్టారని గద్గదస్వరంతో అన్నారు. విభజన సమయంలో సంభవించిన అల్లర్లలో లక్షలాది మంది ఊచకోతకు గురి కాగా, కోట్లాది మంది నిరాశ్రయులయ్యారన్నారు. నాటి విభజన గాయాలు భారతీయులలో నిత్యం వెంటాడుతూనే ఉన్నాయన్నారు. త్యాగ దనుల ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ పునరంకితం అవుదామన్నారు. ఈ సందర్భంగా రైల్వే ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన అప్పటి ఘటనల ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రైల్వేకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, మురళీకృష్ణ, మనోజ్, శ్రావణ్‌కుమార్, వీరయ్య, చంద్రశేఖర్, మధుసూధనరావు, ఎం.ఎల్.మీనా, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు, రైల్వే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రైల్వేలో జరిగిన విభజన భయానకాలస్మారక దినం కార్యక్రమం

# దేవుడు మాష్టారు నరసింహారావు కన్నుమూత



**జగ్గయ్యపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త :** వేలాదిమంది విద్యార్థులకు ఆంగ్ల విద్యతో పాటు ఆధ్యాత్మిక విద్య, సునిశితమైన జీవన విధానం, సత్య నిర్ధారణ, ఆత్మ పరిశీలన వంటి అమూల్య విషయాలను అత్యంత సులభంగా అవగతమయ్యేట్లు బోధిస్తూ దేవుడు మాష్టారుగా కీర్తి గడించిన విశ్రాంత అధ్యాపకులు కెఆర్‌ఎల్ నరసింహారావు కన్నుమూశారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌జివిఎస్ కళాశాలలో హెడ్‌ఆఫ్ ఇంగ్లీష్ అధ్యాపకునిగా పనిచేసి విశ్రాంత జీవితం గడుపుతున్న నరసింహారావు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. మనం నిర్వర్తించే బాధ్యతల్లో సమాజ రుణం తీర్చుకోవటం అత్యావశ్యమంటూ యువతలో సేవాదృక్పదాన్ని మేలుకొలిపేవారు. 2001వ సంవత్సరంలో పదవీ విరమణ చేసిన తర్వాత జగ్గయ్యపేట మిట్టగూడెంలో ఒక సంస్థను స్థాపించి ప్రోపగాండా ఆఫ్ హ్యూమన్ వాల్యూస్, కల్చర్, లిటరేచర్, కెరియర్ గైడెన్స్, ఇండియన్ హెరిటేజ్, అరబిందో సైసైటీ స్థాపించి యువతకు మర్గదర్శకత్వం చేసేందుకు ఎన్నో కార్యక్రమాలను నిర్వర్తించారు.

# రేపు సామూహిక వరలక్ష్మీ వ్రతం: ఘనంగా ఏర్పాట్లు: ఇఒ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం నిర్వహించుటకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఇఒ ఎస్‌వియస్ఎన్ మూర్తి బుధవారం తెలిపారు.ఆలయంలో నిర్వహించే ప్రత్యేక ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఒ వివరించారు. గతంకన్నా మిన్నగా ఈ ఏడాది శ్రావణిలక్ష్మీ వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుటకు చర్యలు తీసుకున్నామని ఇఒ తెలిపారు. మహిళల మనోభావాలతో కూడుకున్న ఈ వ్రతాన్ని భక్తి శ్రద్దలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసామని పేర్కొన్నారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతి ఏడాది నిర్వహించే సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఈ ఏడాది కూడా ఆలయ పునర్నిర్మాణం పనులు జరుగుతున్నందువల్ల ఈ ఏడాది ఆలయానికి సమీపంలోని బ్రమ్మగుడి వద్ద నిర్వహించుటకు నిర్ణయం తీసుకున్నామని ఇఒ ఎస్‌వియస్ఎన్ మూర్తి వివరించారు. ఇక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గతంలో ఇక్కడ కంచికామకోటి పీఠాధిపతులు ఎన్నో సార్లు చాతుర్మాస వ్రతాలను నిర్వహించి ఈ ప్రాంతాన్ని పునీతం చేసారన్నారు.అలాంటి ప్రదేశంలో ఈ ఏడాది పూజలు ఏర్పాటుచేసామన్నారు. అంతేకాక బ్రమ్మగుడి వద్ద పూజలు జరుపుకున్న వారికి ఆలయంలోని అమ్మవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసామని వివరించారు.శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆదేశాలతో మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టామని ఇఒ తెలిపారు. ఇప్పటికే చలువ పందిళ్ళు ఏర్పాటు చేసామన్నారు. 5వేల మంది హాజరౌతారనే అంచనాలతో ఏర్పాట్ల ను చేపట్టామని వివరించారు.

పూజలు శుక్రవారం ఉదయం 7 గంటల నుంచే ప్రారంభిచుటకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. ఇక మహిళా భక్తులు వేచి ఉండటానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు కుర్చీలు ఏర్పాటు చేసామని వివరించారు.స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సూచనలతో ఇక్కడ వ్రతాన్ని నోచుకునే మహిళా భక్తులకు వాయనాలు అందించేందుకు కూడా ఏర్పాట్లుచేసామన్నారు. మహిళలు పూజా మండపానికి రావటానికి,బయటకువెళ్ళటానికి రెండు మార్గాలు ఏర్పాటు చేసామని వివరించారు.శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో 'శ్రావణి లక్ష్మీ సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని' కొన్ని దశాబ్దాలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు.

# ప్రయాణికుల భద్రతా, రక్షణ మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

## - రైల్వే జిఎం స్వాతంత్ర్య దినోత్సవ సందేశం



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 14 ప్రభాతవార్త** రైలు ప్రయాణికుల భద్రత, రక్షణ, మౌలిక సదుపాయాల కల్పన అవసరాలే లక్ష్యంగా పని చేస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన రైల్వే సిబ్బందికి తన సందేశాన్ని పంపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సంతృప్తి కరమైన పనితీరుతో దక్షిణ మధ్య రైల్వే తన అభివృద్ధి ప్రయాణాన్ని ప్రారంభించిందని చెబుతూ.. ఈ ఏడాది తొలి నాలుగు మాసాల్లో ఏప్రిల్-జులై మధ్య రూ.6,894 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించిందని, 46.25 మిలియన్ టన్నుల సరుకు రవాణాను నమోదు చేయడం ద్వారా 4,611కోట్ల ఆదాయం ఆర్జించడంతోపాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇంతకు 780 దూర ప్రాంతాలకు సరుకు రవాణా రైళ్లను నడపడం ద్వారా 88 మిలియన్ల ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.1,956 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించామన్నారు. ఇప్పటివ వరకు 251 కిలోమీటర్ల మేర రైలు మార్గాలను పునర్నిర్మించామని, మానవ సహిత లెవెల్ క్రాసింగ్‌లను దశల వారీగా తొలగించి, వాటి స్థానంలో పరిమిత ఎత్తులో వినూత్న సాంకేతిక పరిజ్ఞానంతో సబ్ వేలను నిర్మిస్తున్నామన్నారు. జోన్ పరిధిలోని వాడి-గుంతకల్లు- రేణిగుంట సెక్షన్‌లో 523 కిలోమీటర్ల మేర కవచ్ వ్యవస్థను విస్తరించామని, హై డెన్సిటీ నెట్‌వర్క్‌ను 1,618 కిలోమీటర్ల ఎల్‌టిఇ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. చోరీకి గురైన కోటి రూపాయల విలువ గల సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందని, మరో 918 వేర్వేరు ప్రాంతాల్లో చోరీకి గురైన రెండు కోట్ల రూపాయల వస్తు సామాగ్రిని గుర్తించి భారత ప్రయాణికులకు అప్పగించామని, ఆరు కోట్ల రూపాయల విలువైన నిషేధిత పదార్థాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని తొలి నాలుగు మాసాల్లో 55 కిలోమీటర్ల ట్రిప్లింగ్ రైలు మార్గాన్ని పూర్తి చేస్తామని, జోన్ వ్యాప్తంగా 93 శాతం మేరకు విద్యుదీకరణ పూర్తి చేసి 59 రైలు సర్వీసులకు విద్యుత్ రైలింజన్‌లతో నడుపుతున్నామని, నిర్దేశిత లక్ష్యం మేరకు రూ.122 కోట్ల రూపాయల స్క్రాప్‌ను విక్రయించాల్సి ఉందన్నారు.

# రాజకీయాలు ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేసుకునే దిశలో మాత్రమే ఉండాలి

## - ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాలు ప్రజాస్వామ్య వ్యవస్దను పటిష్టం చేసుకునే దిశలో మాత్రమే ఉండాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏపాల్ స్పష్టంచేసారు.ఎన్నికల్లో సందర్భంలో తప్ప రాజకీయాలోచనా విధానాలుండ కూడదన్నారు.రాజ్యాంగాన్ని.లౌకిక రాజ్యాన్ని నిర్మించుకునేందుకు ప్రతి సందర్భంలో రాజకీయ పార్టీ, ప్రజాస్వామ్య ఆలోచనా సంస్దలు సంఘటితంగా ఉండాలన్నారు. ప్రజలంతా ప్రశాంతంగా జీవన విధానాన్ని సాగించే ఒక సుస్దిర ప్రణాళిక అవసరముందన్నారు.బుధవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ త్వరలో తాము నిర్వహించే గ్లోబల్‌పీస్ ఎకానమిక్ సమ్మిట్‌కు ప్రపంచ శాంతి సభకు భారతీయ జనతాపార్టీ, కాంగ్రెస్‌తో సహా 18 పార్టీలు మద్దతును ఇచ్చాయన్నారు. తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి కుడా గ్లోబల్ పీస్ ఎకానమిక్ సమ్మిట్‌కు మద్దతును ఇస్తున్నట్లు ప్రకటించారన్నారు.అక్టోబర్ 2వ తేదిన అమెరికాలోని లాస్ ఎంజెల్సులో గ్లోబల్ పీస్ ఎకానమిక్ సమ్మిట్ జరుపుతున్నామన్నారు.ఈ సమావేశానికి మద్దతును ఇవ్వాలని సీఎం చంద్రబాబును ఆహ్వానిస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయన్నారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేకపోతున్నాయన్నారు.రాష్ట్రం కోసం చంద్రబాబుతో కలిసి పనిచేయడానికి తాను సిద్దంగా ఉన్నట్లు తెలిపారు.సీఎం చంద్రబాబు గ్లోబల్ శాంతి సదస్సుకు వస్తే అనేక మంది పారిశ్రామిక వేత్తలను కలిపిస్తానన్నారు.రేవంత్‌రెడ్డి అమెరికా వెళ్ళి ఖాళీ చేతులతో తిరిగి వచ్చారన్నారు.అదే అందరు రాజకీయాలకతీతంగా సంఘటితంగా ఆర్ధిక సంక్షోభ నియంత్రణకు ప్రయత్నిస్తే ఫలితం మరోలా ఉండేదన్నారు.మోడీ విధానాలు మారాలన్నారు.దేశాన్ని కొందరు పెట్టుబడుదారులకు దారాదత్తం చేసే విధానం మానుకోవాలన్నారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్పులందిస్తున్న కెనరా బ్యాంక్ జిఎం రవివర్మ, ఇతర ముఖ్య అతిథులు

# ప్రభుత్వ పాఠశాలల మెరిట్ విద్యార్థులకు కెనరా బ్యాంక్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ

**విజయవాడ, ఆగస్టు 14, ప్రభాత'వార్త' :** ప్రభుత్వ పాఠశాలల్లో 2024-25 ఆర్థిక సంవత్సరం లో మెరిట్ సాధించిన విద్యార్థులకు కెనరా బ్యాంక్ స్కాలర్‌షిప్పులను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్ బి మల్లిఖార్జున్, కెనరాబ్యాంక్ జనరల్ మేనేజర్ పి రవివర్మ, ఏపి ఎస్‌సి కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ కె కృష్ణవేణి పాల్గొని మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులందించారు. ఈ సందర్భంగా కెనరాబ్యాంక్ జనరల్ మేనేజర్ పి రవివర్మ మాట్లాడుతూ 2013 లో ప్రారంభించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్‌షిప్ స్కీంను తమ కెనరా బ్యాంక్ తరపున నిర్వహిస్తున్నామని, మెరిట్ విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్పులందించడంద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల మెరిట్‌ను పెంచడం లక్ష్యంగా తాము కృషి చేస్తున్నామన్నారు. 2015లో గ్రామీణ, సెమీఅర్బన్ శాఖల ద్వారా కూడా ఈ స్కీంను విస్తరించామన్నారు. గత 11 ఏళ్ళల్లో 95వేలమంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రు.46కోట్లు స్కాలర్‌షిప్‌లు అందించామన్నారు. ఈ 2023-24లో రు.18కోట్లను 44742 మంది విద్యార్థులకు మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు మొత్తం 1,39,742 మంది విద్యార్దులకు రు.64కోట్లు ఈ స్కాలర్‌షిప్పుల ద్వారా అందించామన్నారు.

# ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు ఇకనైనా మారండి

## - టిడిపి నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి



**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఒక వీడియో సందేశం ద్వారా సంచనల వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు ఇలా ఉన్నాయి.. ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు ఇకనైనా మారండి సార్.. అంటూ..చాలా బాధాకరంగాఉంది. మేము కేసుల్లో ఉంటే ఉదయానే వెళ్లి సంతకాలు పెట్టండి అంటూ బెయిల్స్ ఇస్తారు. ప్రస్తుతం ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లకు ఇలాంటి పరిస్థితులు రావడం బాధాకరంగా ఉంది. గతంలో చాలా దారుణాలు జరిగాయి. ఎలాంటి సంబంధం లేని వారిపై కేసులు పెట్టి జైళ్లకు పంపారు. నా విషయంలో పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చి 20 రోజులు అయింది. ఎంత వరకు తప్పు చేశానో నాకు తెలుసు. తప్పు చేసి ఉంటే బాధపడే వాన్ని కాదు. ఈ రోజు జరుగుతున్న పరిస్థితులపై సంతృప్తికరంగా లేను క్షమించండి. ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు ఇక ముందు ఇలా చేయవద్దండి అంటూ జేసి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మాకు కోర్టు కండీషన్ బెయిల్ ఇచ్చింది. మీకు మాత్రం కండిషన్ బెయిల్ డిజిపి ఇచ్చారు. కండిషన్‌బెయిల్ అంటే ఉదయం సాయంత్రం సంతకాలు పెట్టి నిబంధనల ప్రకారం ఉండాలి. ఆ పరిస్థితి ఐఏఎస్, ఐపిఎస్‌లకు వర్తించవ.ప్రస్తుతం జరుగుతున్న పరిణాల పట్ల నేను హ్యాపీగా లేనుసార్.. ఇకనైనా ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు మారాలని విజ్ఞప్తి చేస్తున్నానంటూ ఒక వీడియో ద్వారా జేసి ప్రభాకర్‌రెడ్డి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. జేసి ప్రభాకర్‌రెడ్డికి గతంలో గుండెపోటు తీవ్రంగా రావడంతో బైపాస్ సర్జరీ కూడా చేశారు. ఆ సర్జరీ నుంచి కోలుకుని రాజకీయాల్లో విధి నిర్వహణలో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. ఇటీవల మళ్లీ హైదరాబాదులో గుండె పరీక్షలు చేయించిన నేపథ్యంలో మళ్లీ వైద్య నిపుణులు స్టంట్లువేసి చికిత్సలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల ఒక వీడియో సందేశం ద్వారా తాడిపత్రి ప్రాంతంలో ఇసుకను అక్రమంగా తరలించే వారిపై విరుచుకు పడ్డారు. ప్రస్తుతం మళ్లీ మరో వీడియో ద్వారా ఐఏఎస్‌లు, ఐపిఎస్‌ల గురించి తనదైన శైలిలో ఆరోపణలు గుప్పించడం చర్చనీయాంశంగా మారింది.

# టిడిపి నాయకుడు శ్రీనివాసులు దారుణ హత్య

**పత్తికొండ,ఆగస్టు 14,ప్రభాతవార్త** మండల పరిధిలోని హోసూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు వాకిట శ్రీనివాసులు(45)ను గుర్తుతెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. వివరాల మేరకు ఇలా వున్నాయి. బుధవారం తెల్లవారుజామున వాకిట శ్రీనివాసులు బహిర్భూమికి వెళ్లగా గుర్తుతెలియని దుండగులు కళ్లలో కారం చల్లి మారణాయుధాలు కత్తులతో దారుణంగా హత్య చేయడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ బిందు మాధవ్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి,సిఐ జయన్నలతో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి డాగస్క్వాడ్ క్లూస్ టీం ద్వారా దర్యాప్తు ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ టిడిపి నాయకుడు వాకిట శ్రీనివాసులును హత్య చేసిన దుండగులను పట్టుకునేందుకు అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నా మన్నారు. తొందరలోనే నింధితులను పట్టు కుంటామని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు హుటాహుటిన హోసూరుకి వెళ్లి హత్య జరిగిన ప్రదేశంలో శ్రీనివాసులు మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరయ్యారు.

మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# స్వాతంత్ర్య వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించండి

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

**సచివాలయం,ఆగస్టు 14,ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75వసంతాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ప్రతి ఇంటిపై మువ్వనెల జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ పిలుపునిచ్చారు.హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై బుధవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి కార్యక్రమం విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు.ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు,జాతీయజెండా ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేసి వారిలో చైతన్యాన్ని కలిగించేందుకు ఊరూ వాడా హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహించుటలో జిల్లా కలెక్టర్లు కీలకభూమిక పోషించాలని సిఎస్ ఆదేశించారు.15వ తేదిన జరిగేస్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించాలని సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.అలాగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోనూ,ఎట్ హోమ్ కార్యక్రమంలోనూ ప్రజల్లో దేశభక్తి భావాలను పెంపొందించే రీతిలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.అదేవిధంగా జాతీయజెండాతో ఉన్న సెల్ఫీ ఫోటోలను, వీడియోలను గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా అప్‌లోడ్ చేయాలన్నారు. అనంతర హర్ ఘర్ తిరంగా కాన్వాస్‌పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంతకం చేశారు.

ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి వినయ్‌చంద్,వివిధ జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అస్సైన్డ్ భూములను అప్పనంగా కాజేస్తున్నారు

## - ఒక కుటుంబం ఆస్తి పంపకాల్లో వెలుగులోకి వచ్చిన వ్యవహారం



పట్టణ శివారు ముస్లీం ఖబరస్తాన్ ఎదురుగా ఉన్న అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు చెప్పబడుతున్న ప్రభుత్వ అసైండ్ భూమి

**ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త** అనంతపురం జిల్లాలోని ఉరవకొండ ప్రాంతంలో ప్రభుత్వ అసైన్డ్ భూముల ఆక్రమణలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ఆక్రమించిన భూములను ఆక్రమణదారులు నిర్భయంగా రెవిన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు చెందిన అధికారుల సహకారంతో డాక్యుమెంటు రైటర్ల సలహాలు, సూచనలతో ఎంచక్కా పట్టాభూములుగా సర్వే నంబర్లను మార్పు చేసి తమ పేరుమీద మార్పు చేసుకొంటున్నారు. ఆక్రమించిన అసైన్డ్ భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు చేయించుకొని వాటిని అమ్ముకొని లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ఉరవకొండ ప్రాంతంలో అడిగేవాడు లేడన్నట్లు ఈ వ్యవహారం కొనసాగుతుండగా ఇటీవల జరిగిన ఒక అసైన్డ్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయమై సమగ్ర విచారణ కోరుతూ పట్టణానికి చెందిన కొందరు రెవిన్యూ అధికారులను ఆశ్రయించడం విశేషంగా చెప్పాలి. వివరాల్లోకి... ఉరవకొండ పట్టణ శివారు ముస్లీంల ఖబరస్తాన్ ముందు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల సర్వే నంబర్ 361లోని బూదగవి పొలంలోగల ప్రభుత్వ అసైన్డ్ భూమిలో ఒక ఎకరానికి పైగా భూమిని కొందరు అక్రమించుకొని ఏకంగా తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకొని దాన్ని తమ కుటుంబ సభ్యుడికి దాన విక్రయం చేసినట్లు ఈ ఏడాది జనవరి నెలలో ఉరవకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం పట్టణానికి చెందిన సదరు పేరున్న ఒక కుటుంబం ఆస్తి పంపకాల వ్యవహారం ద్వారా బయటకు పొక్కింది. సదరు కుటుంబానికి సర్వే నంబర్ 360లో భూమి ఉండగా 2014లో కుటుంబంలోని ఐదుగురు అన్నదమ్ములు వాటాలు వేసుకొని పంచుకోగా ఒకరు తన వాటాకు వచ్చిన భూమితోపాటు పక్క సర్వే నంబర్ 361లోని అసైన్డ్ భూమిని కలిపి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవిన్యూ శాఖలోని రిజిస్ట్రేషన్ శాఖలో డాక్యుమెంట్ రైటర్ కూటమిగా ఏర్పడి ఈ వ్యవహారాన్ని చక్కబెట్టినట్లు సమాచారం.

# వైఎస్సార్సీపి పాలనలో డీలర్ వ్యవస్థను నిర్వీర్యం చేసారు

## - రేషన్ డీలర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దివిలీల మాధవరావు

**తిరుపతిరూరల్, ఆగష్టు14 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంలో రేషన్ డీలర్స్‌కు పూర్వవైభవం వచ్చిందని, గత వైకాపా పాలనలో రేషన్ డీలర్ వ్యవస్థను నిర్వీర్యం చేసారని రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దివిలీల మాధవరావు ఆవేదన వ్యక్తం చేసారు. యండియు వ్యవస్థను తీసుకొచ్చి, డీలర్స్ వ్యవస్థను నిర్వీర్యం చేసారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రేషన్ డీలర్స్‌కు ఫ్రెండ్లీ వాతావరణాన్ని కల్పిస్తుందని, యండియు వ్యవస్థ రద్దుకు కృషి చేస్తుందని తెలిపారు. సి.యం. చంద్రబాబు నాయుడు హయాం 2019-24 మధ్యకాలంలో రూ.20 రుపాయాలు వున్న కమీషన్‌ను రూ.70రుపాయాలకు, రూ.100 రుపాయాలకు పెంచడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా ఇవ్వటం వలన రాష్ట్రంలోని డీలర్స్‌కు సంవత్సరానికి రూ.18 కోట్లు చొప్పున, ఐదు సంవత్సరాలకు రూ.90 కోట్ల రుపాయాలు అదనపు ఆధాయం లభించిందన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం రాకతో డీలర్స్‌కు మంచి రోజులు వచ్చాయని, యండియు వ్యవస్థను రద్దు చేయడంతో పాటు నిత్యవసర వస్తువులను రేషన్ డీలర్ ద్వారా సరఫరా చేయుటకు కృషి చేస్తుందని తెలిపారు. రేషన్ డీలర్స్ గ్రామీణ ప్రాంతాలలో గౌరవ వేతనం రూ.7500 రుపాయాలు, క్వింటాకు రూ.100 రుపాయాలు కమీషన్, పట్టణ ప్రాంత డీలర్స్‌కు రూ.10000వేలు గౌరవ వేతనం, క్వింటాకు రూ,150 కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. గతంలో చంద్రబాబునాయుడు డీలర్స్ సంక్షేమం కోసం జారీ చేసిన జీవో-5, 20లను తిరిగి అమలు చేయాలన్నారు. రాష్ట్రంలోని 64 లక్షల పింఛన్లను డీలర్స్ ద్వారా పంఫిణి చేయించాలని, ప్రతి పింఛన్‌కు రూ.10 రుపాయాలు కమీషన్ ఇవ్వాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాలను డీలర్స్ ద్వారా లబ్దిదారులకు పంఫిణి చేయించి, కార్మికుల వేతన చట్టం ప్రకారం గ్రామీణ ప్రాంతంలో నెలకు రూ.18500 రుపాయాలు, పట్టణ ప్రాంతంలో రూ.2400 రుపాయాలు ఇవ్వాలన్నారు.

15-8pg9.qxd:15-8pg9.qxd 1/1/02 7:05 AM Page 1



# డాక్టర్ హత్య కేసుపై దర్యాప్తు ముమ్మరం

## రంగంలోకి దిగిన సిబిఐ.. పోలీసుల నుంచి సమగ్ర నివేదిక




**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** కోల్‌కత్తాలోని ఆర్‌జికార్ వైద్యకళాశాలలో వైద్యవిద్యార్థిని హత్యాచారం కేసును కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ చేపట్టింది. సిబిఐ ప్రత్యేక అధికారుల బృందం,ఫోరెన్సిక్ నిపుణులతో కలిసి కోల్‌కత్తా చేరుకుంది. స్థానిక పోలీసులనుంచి మొత్తం కేసు వివరాలను అడిగి తీసుకున్న బృందం సమగ్ర దర్యాప్తునకు శ్రీకారంచుట్టింది. కేవలం ఆరు అంశాలపైనే ముందు ఫోకస్ పెంచింది.సాక్ష్యాలను ధ్వంసం చేసిన అంశంపై ఎక్కువ ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. కోల్‌కత్తా హైకోర్టు ఆదేశాలమేరకు దర్యాప్తును చేపట్టిన సిబిఐ ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం, ఆసుపత్రి పాలనా యంత్రాంగం అలక్ష్యం వంటివి ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించింది. అన్నింటికంటే ముందూ వైద్యురాలిని ఒక్కరు మాత్రమే అత్యాచారం చేసారా నిందితుడు సంజయ్‌రాయ్ ఒక సివిల్ పోలీస్ వలంటీర్ ఒక్కడే ఉన్నాడా? సంఘటన తర్వాత సాక్ష్యం మొత్తం ధ్వంసంచేసారా, హత్య కేసును ముందు ఆత్మహత్యగా ఎందుకు నమోదుచేసారు? ఆసుపత్రి యాజమాన్యం ప్రమేయం ఎంతవరకూ ఉంది. పోలీసులకు ఆలశ్యంగాసమాచారం అందిందా డాక్టరు హత్య జరిగితే ఆత్మహత్యగా ఎందుకు చిత్రించారన్న అంశాలపై దృష్టిపెట్టింది.

సిబిఐలోని స్పెషల్ క్రైమ్ యూనిట్ ముందు క్రైమ్‌సీన్‌ను సందర్శిం చనున్నది. వేలిముద్రలు, పాదముద్రలు, ఇతర ఫోరెన్సిక్ సాక్ష్యాలు సేకరించి నిందితుడి ఉనికిని ధృవీకరిస్తుంది. ఇదే టీమ్ ముందు మొబైల్ ఫోన్ డేటాను విశ్లేషించాల్సి ఉంటుంది. రాష్ట్ర పోలీసులు సేకరించిన సాక్ష్యాలు, సంజయ్‌రాయ్ వాంగ్మూలం తిరిగి మళ్లీ నమోదుచేయడం వంటివిచేస్తుంది. ఆసుపత్రి సిబ్బంది, వైద్యురాలి స్నేహితులు, ఆమెతో కలిసి భోజనం చేసిన మిత్రులందరినీ విచారించాలని సిబిఐ నిర్ణయించింది. అలాగే ఆమె కుటుంబ వైద్యులు, ఆమె తల్లితండ్రులతో పాటు ఇతర కుటుంబసభ్యులను విచారించడంతోపాటు ఆమెకు పోస్టుమార్టంనిర్వహించిన వైద్యులనుంచి కూడా వివరాలు సేకరించడంతో పాటు ఆసుపత్రిలో సంఘటన జరిగిన ప్రాంతంలోని సిసిటివి కేమేరాల ఫుటేజిని కూడా సేకరిస్తుంది. వైద్యురాలి హత్యాచారం కేసులు సీఎం మమతా బెనర్జీ కూడా ఆదివారం డెడ్‌లైన్ విధించి లేనిపక్షంలో సిబిఐకి ఇచ్చేస్తామని ప్రకటించారు. అలాగే కోల్‌కత్తా హైకోర్టు సైతం సిబిఐ దర్యాప్తు అనివార్యం అని తేల్చి దర్యాప్తుచేసి మొత్తం నివేదికమూడువారాల్లో అందచేయాలని ఆదేశించడంతో సిబిఐ వెంటనే రంగప్రవేశంచేసింది.

## ప్రతి యేటా పంద్రాగస్టుకు ప్రధాని ప్రత్యేక తలపాగా..

### గడచిన పదేళ్లలో పది సంప్రదాయాలకు అద్దంపట్టే టర్బన్లు



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** దశాబ్దకాలంలో ప్రధాని నరేంద్రమోడీ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రతిసారి కూడా ఆయన ధరించిన తలపాగాలకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. వరుసగా విభిన్నరకాల తలపాగాలు ధరించినా వాటిలో కాషాయం మాత్రం విధిగా ఉంటూ వస్తోంది. బిజెపి పార్టీ రంగు కాషాయం అన్న సంగతి తెలిసిందే. ఆయన అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని రాజస్థాన్ సాంప్రదాయక తలపాగాను ధరించారు. రాజస్థాన్ సంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడే తలపాగాను ధరించి పంద్రాగస్టు ప్రసంగంచేసారు. బత్తాయిరంగు, పసుపు, ఆకుపచ్చ రంగుల్లో ఈ తలపాగా కనిపిస్తుంది. 2015 వేడుకల్లో కూడా ఆయన రాజస్థాన్ తలపాగానే ధరించిన అనేక రంగులతో ఉన్న తలపాగాను ధరించి అందరినీ ఆకర్షించారు. అంతేకాకుండా పొడవాటికండువా వదిలివేసి ఉన్న తలపాగా ఆయనకు బాగా నచ్చింది. ఇక 2016 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పింక్, పసుపురంగు ఉన్న టర్బన్ ధరించారు. అదే 2017 ఆగస్టు 15వ తేదీ కార్యక్రమాల్లో ప్రకాశవంతమైన పసుపురంగు తలపాగా ధరించి వచ్చారు. ఇక 2018 పంద్రాగస్టుకు కాషాయం, ఎరుపురంగు మిళితం అయిన తలపాగాతో కనిపించారు. ఇక 2019 ఆగస్టు 15 వేడుకలకు ఎంబ్రాయిడరీతో ఉన్న కాషాయరంగు తలపాగాతో వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. 2020 పంద్రాగస్టుకు ఎర్రకోటలో ప్రసంగించినపుడు కాషాయం, క్రీమ్‌రంగు తలపాగాతో కనిపించారు. ఇక 2021 స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు కాషాయంతలపాగాకు వివిధ రంగుల్లో అల్లికలు కుట్లు ఉన్న తలపాగాను ధరించారు.

అదే 2022 సంవత్సరంలో ప్రధానిమోడీ తెల్లటి కుర్తా,ఆపై పైజామా ధరించి బేబీబ్లూ నెహ్రూ జాకెట్‌తో వచ్చారు. అందుకు అనుగుణంగానే ఆయన తలకు తెలుపు, బత్తాయిరంగు, ఆకుపచ్చ చారలు ఉన్న తలపాగాను ధరించి జాతినుద్దేశించి ప్రసంగించారు. గత ఏడాది ఆగస్టు 15ను 77వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున సాంప్రదాయంగా రాజస్థానీ స్టైల్‌లోని మిశ్రమ రంగుల తలపాగా ధరించి ప్రసంగించారు. ఈ తలపాగాను బంధని ప్రింట్‌అని చెపుతారు. దేశం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం జరుపుకుంటున్నది. ఈసారి ప్రధాని ఏరంగు తలపాగాతో వస్తారన్నది ఇపుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## బెల్గొరోడ్‌లోకి ఉక్రెయిన్ సేనలు

**క్యీవ్, ఆగస్టు 14:** రష్యాభూభాగంలో వేగంగా యుద్ధమేఘాలుఅలుముకుంటున్నాయి. తాజాగా కస్క్‌ప్రాంతంలో ఇప్పటికే వెయ్యి చదరపు కిలోమీటర్లను ఆక్రమించిన ఉక్రెయిన్ సేనలు మరో ప్రాంతంపై దృష్టిపెట్టాయి. సరిహద్దుల్లోని బెల్గొరోడ్‌పై దాడులు ప్రారంభించాయి. దీనితో ఈప్రాంతంలో అత్యవసర పరిస్థితిని విధించినట్లు అక్కడి గవర్నర్ వ్యాచెస్లావ్ గ్లాడ్కోవ్ ప్రకటించారు. దేశంలో ఫెడరల్ ఎమర్జెన్సీ విధించాలని తాముకోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఉక్రెయిన్‌సేనలు ముందుకు వస్తుండటంతో ఇప్పటికే అక్కడ పలు ప్రాంతాల్లోని ప్రజలనున ఖాళీచేయించడం ప్రారంభించారు. గత వారం ఉక్రెయిన్ సేనలు వ్యూహం మార్చి రష్యా భూభాగంలో ఎదురు దాడులు మొదలుపెట్టాయి. రెండోప్రపంచ యుద్ధం తర్వాత ఇతర దేశాల సైన్యం రష్యా భూభాగంలోకి చొరబడటం ఇదే తొలిసారి. మరోవైపు రష్యాలోకి తమ సేనలు అడుగు పెట్టినట్లు అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా ధృవీకరించారు. ఆ ప్రాంతంలో మానవతా సాయం అందిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉక్రెయిన్ సేనలతోసాగుతున్న భీకరపోరులో మాస్కో విజయం సాధిస్తుందని మరోవైపు పుతిన్ ధీమా వ్యక్తంచేసారు.

## కర్ణాటకలో కీచక టీచర్ అరెస్టు

### పాఠశాల విద్యార్థినిపై అత్యాచార యత్నం

### పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు




**బెంగళూరు, ఆగస్టు 14:** పదకొండేళ్ల పాఠశాల విద్యార్థినిపై అత్యాచారయత్నం చేసిన స్కూలు టీచర్‌ను కర్ణాటక పోలీసులు అరెస్టుచేసారు. రాష్ట్రంలోని కాలాబురాగి జిల్లాలో ఈసంఘటన జరిగింది. అలంద్ తాలూకాలోని నింబర్గా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్కూలులో టీచర్ ఈ నిర్వాకానికి ఒడిగట్టాడు. స్కూలులో ఐదో తరగతి చదువుతోందని, మధ్యాహ్న భోజనం తర్వాత బాలిక తరగతి గదికి వెళ్లింది. ఆసమయంలో ఆమె ఒంటరిగానే ఉన్న సమయం చూసి ఈ లైంగికదాడికి యత్నించినట్లు తేలింది. అరవొద్దని బెదిరిస్తూ ఆమెపై అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. బాలికప్రతిఘటించి సాయం కోసం గట్టిగా కేకలు వేయడంతో టీచర్ అక్కడినుంచి వెళ్లిపోయాడు. ఇంటికివెళ్లి తన తల్లితండ్రులకు సమాచారం చెప్పడంతో ముందు స్కూలు హెడ్మాస్టర్‌ను ప్రశ్నించారు. ఆ తర్వాతనే పోలీసులకు ఫిర్యాదు చేసారు.

నింబార్గ పోలీసులు టీచర్‌కోసం గాలింపు చేసి అరెస్టుచేసారు. పోక్సో చట్టం కింద నిందితుడిపై కేసులునమోదుచేసారు. అలాగే కొత్తగా వచ్చిన భారతీయ న్యాయ్ సంహిత బిఎన్ఎస్‌కింద కూడా కేసులు నమోదయ్యాయి. జిల్లాలోపోక్సో కేసులు పెరుగుతుండటంపై విద్యార్థుల తల్లితండ్రులు కూడా ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. మైనర్లపై గడచిన మూడేళ్లలోనే అత్యాచారాలు గణనీయంగాపెరిగాయని చెపుతున్నారు. గత జూన్‌లోనే 13 ఏళ్ల బాలికపై అత్యాచారం కేసు నమోదయింది. బాధితురాలు చికిత్స పొందుతుండగా ఆమె 8 నెలల గర్భవతి అని తేల్చారు. తర్వాత ఆమె అవయవాల వైఫల్యంతో ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ మృతిచెందింది. నిందితులు ఆమెను గడచిన కొన్నాళ్లుగా నిరంతర లైంగిక దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే సొంత జిల్లా కాలాబుర్గి. ఆయన కుమారుడు ఆర్‌డిపిఆర్, ఐటి, బిటి మంత్రి ప్రియాంక్ ఖర్గే జిల్లాకు ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్నారు. వైద్య విద్యా మంత్రి శరన్‌ప్రకాష్ పాటిల్ కూడా కాలుబురాగి జిల్లానుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కోల్‌కత్తాలో ఆర్జీకార్ వైద్యకళాశాలలో వైద్యురాలి హత్యాచారం ఘటన మరువకముందే కర్ణాటకలో ఈసంఘటన జరగడం ఆడిపల్లల బాగోగులపైతల్లితండ్రుల ఆందోళన మరింతగా పెరిగింది.

## 500 కిలోల బరువు తగ్గించుకున్న సౌదీ స్మైలింగ్‌మ్యాన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ప్రపంచంలోనే అత్యంత బరువు తూగిన వ్యక్తిగా పేరున్న ఖలీద్ బిన్ మోహ్‌సేన్ షారి కష్టపడి కష్టపడి తన బరువును కొంతమాత్రమే తగ్గించుకోగలిగాడు. సౌదీ అరేబియా మాజీ రాజు అబ్దుల్లా జోక్యంతో ఆయనకు అందిన చికిత్సలకారణంగా 610 కిలోల బరువున్న షారి 542 కిలోలకు చేరాడు. అంతేకాకుండా మూడేళ్లపాటు మంచానికే పరిమితం అయి గడిపాడు. తనప్రాథమిక అవసరాలకు కూడా తన స్నేహితులు, కుటుంబ సభ్యులపైనే ఆధారపడాల్సి వచ్చింది. ఆనోటా ఈనోటా విన్న రాజు అబ్దుల్లా షారీ ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణను అమలు చేయాలని ఆదేశించారు. ఉచితంగా ఆతనికి అత్యున్నత స్థాయి వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. రియాద్‌లోని కింగ్ ఫహాద్ మెడికల్‌సిటీకి ఖలీద్ ఉన్న జాజన్ ఇంటినుంచి ప్రత్యేక వాహనంలో తరలించారు. ఫోర్క్‌లిఫ్ట్ తరహా ప్రత్యేకంగా డిజైన్‌చేసిన మంచాన్ని ఆతనికోసం ఏర్పాటుచేసారు. 30 మంది వైద్యనిపుణులు ఆయనకు కఠోరశ్రమతో చికిత్స అందిస్తూ డైట్ మేనేజ్‌మెంట్‌ను కూడా నిర్వహిస్తున్నారు.

గ్యాస్ట్రిక్ బైపాస్ సర్జరీ చేసి ప్రత్యేకంగా నిర్దేశించిన డైట్‌ను అందిస్తున్నారు. నిరంతరం కసరత్తులు, తీవ్రస్థాయిలో ఫిజియోథెరఫీ సెషన్లు కొనసాగుతున్నాయి. దీనితో కొద్దిగా కదిలే స్థాయికి వచ్చాడు. మధ్యప్రాచ్యంలోని పేరు పొందిన శాస్త్రవేత్తలు, వైద్యనిపుణులు ఇపుడు ఖలీద్‌కు చికిత్సల్లో పాలుపంచుకుంటున్నారు. కేవలం ఆరునెలల కాలంలోనే సగానికి సగం బరువు తగ్గించుకున్న షారీ తీరును కింగ్ అబ్దుల్లా స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. 2023 నాటికి ఖలీద్ 542 కిలోల బరువును తగ్గించుకుని ఆరోగ్యకరమైన 63.5 కిలోలకు వచ్చాడు. అనేక సర్జరీలు కొన్ని చోట్ల చర్మం తొలగించే శస్త్రచికిత్సలు కూడా జరిగాయి. వైద్యనిపుణుల సాయంతో కేవలం ఆరునెలల కాలంలోనే సామాన్య బరువుస్థాయికి వచ్చాడు. దీనితో ఇపుడు వైద్యసిబ్బంది అందరూ ఆయనకు స్మైలింగ్‌మ్యాన్ అనేపేరుపెట్టారు. షారీ కుటుంబ సభ్యులు ఆనందానికి అవధుల్లేవు. రాజు అబ్దులాను వారు వేనోళ్ల కొనియాడుతున్నారు.

## థాయిలాండ్ ప్రధాని తొలగింపు

**బ్యాంకాక్, ఆగస్టు 14:** థాయిలాండ్ రాజకీయాల్లో అనేకకీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నైతికఉల్లంఘనలకు పాల్పడ్డారనే అభియోగాలపై ఆదేశ ప్రధానమంత్రి స్రెట్టా థావిసిన్‌ను అక్కడి రాజ్యాంగ న్యాయస్థానం పదవినుంచి తొలగించింది. ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొంది. కొత్త ప్రధానమంత్రి నియామకానికి అక్కడి పార్లమెంటు ఆమోదంపొందేంతవరకూ ఆపద్ధర్మ పద్ధతిలోప్రస్తుత కేబినెట్ కొనసాగుతుందని స్పష్టంచేసింది. అయితే ఎప్పటిలోగా ప్రధాని పదవిని భర్తీచేస్తారనే విషయమై ఎటువంటి కాలపరిమితిని విధించలేదు. ఓ న్యాయమూర్తికి లంచం ఇవ్వడానికి ప్రయత్నించిన కేసులో జైలుశిక్ష అనుభవించిన క్యాబినెట్‌సభ్యుడి నియామకానికి సంబంధించిన వ్యవహారంలో ప్రధానమంత్రిపై అక్కడి న్యాయస్థానం వేటు వేసింది. ప్రతిపక్ష పార్టీని రద్దుచేయాలని అక్కడి కోర్టు ఆదేశించిన కొన్ని రోజులకే ఈపరిణామం చోటుచేసుకుంది. కేబినెట్‌పునర్ వ్యవస్థీకరణలో భాగంగా పిచిత్ చుయెన్‌బాన్‌ను మంత్రివర్గంలోకి ప్రధాని స్రెట్టా తీసుకున్నారు. 2008లో ఓ కేసుకు సంబంధించి న్యాయమూర్తికి లంచం ఇవ్వడానికిప్రయత్నించిన కేసులో ఆరునెలల పాటు జైలుశిక్ష అనుభవించినమంత్రిపై తీవ్ర విమర్శలు రావడంతో ఆపదవినుంచి వైదొలిగారు. అయితే ఆయన జైలుశిక్ష పూర్తిచేసుకున్నప్పటికీ సుప్రీంకోర్టు ఆయన్ను నిజాయితీ లేని వ్యక్తిగా పేర్కొంటూ ఇచ్చినతీర్పు విషయాన్ని ప్రస్తావించింది.

## 2005 నుంచి గనుల రాయల్టీ వాపస్ కోరవచ్చు..

### రాష్ట్రాలకు సుప్రీం గ్రీన్ సిగ్నల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ఖనిజ భూములు, గనులపై రాయల్టీ వాపస్ విషయంలో రాష్ట్రాలకు భారీ విజయం దక్కింది. 2005 నుంచి రాయల్టీ బకాయిలను కేంద్రం నుంచి రాష్ట్రాలు కోరవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. రాయల్టీపై ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఈ యేడాది జులై 25 నుంచే అమలు చేయాలన్న కేంద్రం అభ్యర్థనను సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. కేంద్రం, గనుల కంపెనీలు ఇవ్వాల్సిన బకాయిలను రానున్న 12 ఏళ్లలో దశలవారీగా చెల్లించాలని స్పష్టం చేసింది. అలాగే వీటిపై ఎలాంటి పెనాల్టీలు విధించవద్దని రాష్ట్రాలను ఆదేశించింది. ఖనిజాలు, ఖనిజ నిక్షేపాలు గల భూములపై రాయల్టీ విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని 1989లో సుప్రీంకోర్టు తీర్పు తేల్చింది.

దీన్ని వ్యతిరేకిస్తూ కొన్ని రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానానికి వెళ్లాయి. ఆ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిదిమంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం గనులు, ఖనిజాలపై రాయల్టీ విధించే అధికారం రాష్ట్రాలకే ఉందని, కేంద్రానికి ఆ హక్కు లేదని జులై 25న 8,1 మెజారిటీతో తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పును 1989 నుంచి వర్తింపచేయాలని, గనులు ఖనిజాలపై అప్పటి నుంచి కేంద్రం నుంచి విదించిన రాయల్టీ సొమ్మును వాపస్ ఇవ్వాలని కొన్ని రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. దీన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. రాయల్టీ వాపస్ ఇస్తే ఒక్క ప్రభుత్వ రంగ కంపెనీలే రూ.70,000 కోట్లు తిరిగి చెల్లించాల్సి వస్తుందని, అలా చేయడం ప్రభుత్వ రంగ సంస్థలకు తీరని దెబ్బ అవుతుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకు తెలిపారు. అంతేగాక ఖజానా ఖాళీ అయి పౌరులపై అధిక ధరల భారం పడుతుందని వివరించారు.

తీర్పును గత నెల 25వ తేదీ నుంచి వర్తింపచేయాలని కేంద్రం అభ్యర్థించింది. దీనిపై ఇటీవల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. తాజాగా కేంద్రం అభ్యర్థనను తిరస్కరిస్తూ తాజా ఉత్తర్వులు వెలువరించింది. ఈ తీర్పుతో ఒడిశా, ఝార్ఖండ్, బెంగాల్, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు భారీ ప్రయోజనం చేకూరనుంది.

## వయనాడు బాధితులకు నెలసరి రూ.6వేల అద్దెసాయం

### సిఎం పినరయి విజయన్ ప్రకటన



**తిరువనంతపురం, ఆగస్టు 14:** కేరళ ప్రభుత్వం వాయనాడు బాధితులకు ఆరు లక్షలరూపాయలు ఆర్థికసాయం ప్రకటించింది. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల వారికి ఈసాయం అందిస్తున్నది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ తీవ్ర స్థాయి వైకల్యం పొందినవారు 75 వేలు, స్వల్ప స్థాయిలో గాయాలపాలయినవారికి 50 వేల వంతున సాయం అందిస్తామని ప్రకటించారు. అద్దెఇళ్లలోకి వెళ్లాలనుకునేవారికి ప్రభుత్వం నెలకు ఒక కుటుంబానికి ఆరువేల రూపాయలు చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి అందచేస్తుందని సిఎం పినరయి విజయన్ వెల్లడించారు. తమ బంధువుల ఇళ్లలోనికి వెళ్లే బాధితులకు కూడా ఈ మొత్తం అందచేస్తామని అన్నారు. ఉచిత వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలు, ప్రైవేటు వ్యక్తులు ఉచితంగా వసతి ఏర్పాటు చేస్తామని ముందుకువస్తేవారికి అన్నివిధాలా తోడ్పాటునిస్తామన్నారు.

అద్దెసాయం అనేది బాధిత కుటుంబాలకు అద్దెల భారం తగ్గించేందుకేనని సిఎం అన్నారు. నిరాశ్రయులయిన బాధితులకు ఈ మొత్తం కొంత ఊరటనిస్తుందని అన్నారు. అయితే ప్రభుత్వం తాత్కాలిక వసతికోసం అనేక ప్రభుత్వ సంస్థలను ఎంపికచేసింది. స్థానిక సంస్థలు, ప్రభుత్వశాఖలు, ప్రైవేటుగా ఉన్న అద్దె ఇళ్లు కూడా వీటికి ఉపయోగిస్తామని ప్రకటించారు. సుమారు వందకుపైగా ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్నాయని, మరో 253 ప్రైవేటు ఆస్తులు కూడా ఈ పథకం పరిధిలోకి తెస్తున్నట్లు సిఎం వెల్లడించారు.

## వచ్చే నెల పదవి నుంచి దిగిపోనున్న జపాన్ పిఎం



**టోక్యో, ఆగస్టు 14:** తాను సెప్టెంబర్‌లో పదవి నుంచి వైదొలగనున్నట్లు జపాన్ ప్రధాని ఫుమియో కిషిద బుధవారం ప్రకటించారు. నేడు ఆయన టోక్యోలో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పుడు సరికొత్త వ్యక్తులకు నాయకత్వం అప్పగించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వచ్చే నెలలో జరగనున్న లిబర్ డెమోక్రటిక్ పార్టీ ఎన్నికల్లో తాను పోటీ చేయబోవడం లేదని ఆయన వెల్లడించారు. దీంతో ఆయన దేశ ప్రధాని పదవి నుంచి దిగిపోయి వేరొకరికి పీఠం అప్పగించనున్నట్లు తేలింది. కొత్త నాయకుడికి తన పూర్తిస్థాయి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ప్రజలకు ఎల్‌డిపి మారిందని, ఇప్పుడున్నది సరికొత్త పార్టీ అని తెలియజేయాలి. ఇందుకోసం పారదర్శకంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరగాలి. అన్ని వర్గాలను సంప్రదించడం చాలా ముఖ్యం. పార్టీ మారిందని చెప్పే క్రమంలో నేనుపగ్గాలు వేరేవారికి అప్పగించడం చాలా ముఖ్యం. వచ్చే అధ్యక్ష ఎన్నికల్లో నేను నిలబడటం లేదు అని కిషిద చెప్పారు. ఆయన ఇప్పటికే తన మనసులోని మాటను ప్రభుత్వ సీనియర్ అధికారులకు కూడా చేరవేశారు.

2021 లో నాటి జపాన్ ప్రధానమంత్రి యోషిహిడే సుగా బాధ్యతలు చేపట్టి ఏడాది గడవకముందే పదవి నుంచి తప్పుకోనున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండ తిరిగి మరోసారి ఈ బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా లేనని తెలిపారు. అంతకుముందు ఏడాదిలో ప్రజాదరణ కోల్పోయిన నేతగా మిగిలిన సుగా కొత్త నాయకుడిని ఎన్నుకోవాలని పార్టీ నేతలకు సూచించారు. నాడు ఆయన అనూహ్య ప్రకటన పార్టీతో పాటు జపాన్ రాజకీయాల్లో అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ నేపథ్యంలోనే అధికార లిబరల్ డెమొక్రటిక్ పార్టీ తమ నూతన నాయకుడిని ఎన్నుకునేందుకు సంస్థాగత ఎన్నికలు నిర్వహించింది. ఇందులో పలువురు ఎల్‌డిపి నేతలు పోటీలో నిలిచినప్పటికీ ఫ్యుమియో కిషిదాకు పార్టీలో భారీ మద్దతు లభించింది.

ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కిషిద నేతృత్వంలో ఎల్‌డిపి విజయం సాధించింది. దిగువ సభలో మొత్తం 465 స్థానాలు ఉండగా, అధికార ఎల్‌డిపి 261 స్థానాల్లో విజయం సాధించింది. ఈ విజయం అధికాంపై ఫుమియో పట్టును మరింత పెంచింది. ఇక ఇటీవల కాలంలో ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరగడంతో ఆయన పదవి నుంచి వైదొలుగుతున్నట్లు తెలుస్తోంది.

## శ్రీలంకనుంచి వస్తున్న స్మగ్లర్ల నుంచి రూ.25 లక్షల బంగారం సీజ్

**రామేశ్వరం, ఆగస్టు 14:** శ్రీలంకనుంచి భారత్‌కు బంగారం స్మగ్లింగ్‌చేస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారినుంచి మూడున్నర కిలోల బంగారాన్ని డిఆర్ఐ అధికారులు స్వాధీనంచేసుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ 25 లక్షలకుపైగానే ఉంటుందని అంచనా. నౌకాదళ నిఘా హెలికాప్టర్ ద్వారా అంతర్జాతీయ సరిహద్దు జలాలను దాటుకుని శ్రీలంక నుంచి ఒక మోటారు పడవలో ముగ్గురు వస్తున్నట్లు గుర్తించిన అధికారులు వారిపై నిఘా ఉంచారు. ఈ ముగ్గురు తంగాచిమదం ప్రాంతానికి చెందిన నలుగురు మత్స్యకారులకు ఈ బంగారాన్ని అందచేసేందుకు వీరు వచ్చినట్లు ఇంటరాగేషన్‌లో తేలింది. ఉదయం 11 గంటలకు అంతర్జాతీయ జలాల సరిహా ద్దును దాటుకుని ఈ ఫైబర్ పడవ భారత జలాల్లోకి ప్రవేశించింది.

## ఫోన్‌లోనే ట్రిపుల్ తలాక్.. ఇండియాకు రాగానే అరెస్టు

**జైపూర్, ఆగస్టు 14:** పాకిస్తాన్ మహిళను పెళ్లిచేసుకోవడం కోసం కట్టుకున్న భార్యకు మొబైల్‌ఫోన్‌లోనే కాల్‌చేసి ట్రిపుల్ తలాక్ చెప్పిన వ్యక్తిని పోలీసులు అరెస్టుచేసారు. కువైట్‌లో ఉంటున్న ఆతడు తన భార్యకు విడాకులిచ్చి మరో పాకిస్థాన్ మహిళను పెళ్లిచేసుకోవాలనిచూసాడని పోలీసులు బుధవారం తెలిపారు. రెహమాన్ అనే వ్యక్తి మెహ్‌విష్ అనే పాకిస్తానీ మహిళను పెళ్లిచేసుకోవాలని భావించాడు. సౌదీ అరేబియాలో ఆమెను పెళ్లిచేసుకున్న తర్వాత భారత్‌కు వచ్చారు. గతనెలలోనే ఆమె చురుకు వచ్చి ప్రస్తుతం ఆవ్యక్తి తల్లితండ్రులతో నివసిస్తోంది.

హనుమాన్‌ఘర్ డిప్యూటి ఎస్‌పి రణ్‌వీర్‌సింగ్ మాట్లాడుతూ ఫరీదాబానో అనే 29 ఏళ్ల మహిళ హనుమాన్ ఘర్‌లోని భద్ర ప్రాంతంలో ఉంటుందని, ఆమె తన భర్త రెహమాన్‌పై గతనెలలోనే ఫిర్యాదు చేసిందని, వరకట్న వేధింపుల కేసుకింద ఫిర్యాదుచేస్తూ ట్రిపుల్ తలాక్ చెప్పి విడాకు లిచ్చాడని ఆరోపించినట్లు తెలిపారు. రెహమాన్ చివరకు కువైట్‌నుంచి వచ్చి రాజస్థాన్ ఎయిర్ పోర్టులో దిగాడు. వెంటనే హనుమాన్‌ఘర్‌నుంచి వచ్చినపోలీస్ బృందం ఆతడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించింది. ఆ మరుసటిరోజు ఆతడిని అరెస్టుచేసినట్లుప్రకటించి విచారణ ప్రారంభించినట్లు డిఎస్‌పి తెలిపారు.

## ఇజ్రాయెల్‌కు 26 బిలియన్‌డాలర్ల అమెరికా మిలటరీసాయం

**జెరూసెలం, ఆగస్టు 14:** ఇజ్రాయిల్‌పై ఇరాన్‌దాడులకు ఉపక్రమించడంతో ఇజ్రాయల్‌కు అండగా అమెరికా 26 బిలియన్ డాలర్ల మిలిటరీ సాయం అందించేందుకు నిర్ణయించింది. నాలుగు బిలియన్‌డాలర్ల విలువైన క్షిపణి రక్షణ వ్యవస్థ, తొమ్మిది బిలియన్ డాలర్లు గాజా కోసం అందిస్తున్న అమెరికాను ఇజ్రాయిల్‌ప్రధాని అభినందించారు. ఈమొత్తంలో తొమ్మిది బిలియన్ డాలర్లు గాజాలో మానవతాసాయంకోసం ఖర్చుచేయాల్సి ఉంటుంది. ఇజ్రాయిల్ హమాస్ యుద్ధంలో మొత్తం శ్మశానాలుగా మారుతున్న సంగతి తెలిసిందే. ఇజ్రాయిల్‌పటిష్టంగా ఉంటే అమెరికా మరింత శక్తివంతం అవుతుందని అమెరికాకంటే ఇజ్రాయిల్‌కు మిత్రులు ఎవ్వరూ లేరు. అలాగే అమెరికాకుకూడా ఇజ్రాయిల్‌అంతటి సన్నిహిత దేశంకూడాలేదు. అంతకు రెండు రోజుల ముందే అమెరికా చట్టసభల్లో 95 బిలియన్‌డాలర్లు ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయం అందించాలని నిర్ణయించాయి. బిలియన్ డాలర్లను ఉక్రెయిన్‌కు అందించడాన్ని డెమొక్రాట్లుహర్షం వ్యక్తంచేసారు.

## 'పాఠశాల'ప్రారంభ సమాచారలేమిపై ఎంపిపి ఆగ్రహం

కొయ్యూరు, ఆగస్టు14, ప్రభాతవార్త

మండలపరిషత్ అధ్యక్షుడునేకాక, స్థానిక సెగ్మెంట్ ఎంపిటిసినైన తనకు ఎటువంటి సమాచారంలేకుండా రేవళ్ల గ్రామంలో ప్రాథమికపాఠశాల పునప్రారంభించడం ఏమిటంటూ? ఎంపిపి బడుగురమేష్ ఆగ్రహం వ్యక్తంచేసినట్టు తెలిసింది. ఎయిడెడ్‌పాఠశాల మూతపడటంతో పాఠశాలలేని మండలంలోని రేవళ్లలో బుధవారం ప్రభుత్వప్రాథమికపాఠశాలను పలువురు ఎన్‌డిఎకూటమి నేతలు పాల్గొనగా విద్యాశాఖాధికారులు ప్రారంభించారు. ఈ విషయం తెలుసుకున్న వైసిపికి చెందిన ఎంపిపి బడుగురమేష్ ఫైర్ అయినట్టు తెలుస్తోంది.

## మధురవాడలో యూకో బ్యాంకు శాఖ

మధురవాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త

యూకో బ్యాంకు మధురవాడ జీవిఎంసీ జోనల్ కార్యాలయం సమీపంలో నూతన బ్రాంచి కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించింది. ఆ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ అశ్వనీకుమార్ వర్చువల్ విధానంలో ఏక కాలంలో ప్రారంబించిన 15బ్రాంచిల్లో మధురవాడ కూడా ఉందని జోనల్ మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. భారతదేశంలో తమ బ్యాంకుకు 3,245బ్రాంచీలు ఉన్నాయని ఏపీలో మధురవాడ 46వ శాఖ అని వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా వివిధ బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నామని చెప్పారు. యూకో బ్యాంకు ఎం బ్యాంక్ యాప్ ఖాతాదారులకు అందుబాటులో ఉందని తెలిపారు. గృహ వాహన బంగారం విద్యా తదితర రుణాలు సహా అనేక డిజిటల్ ఉత్పత్తులను అందిస్తున్నామని వెల్లడించారు. మధురవాడ బ్రాంచి మేనేజర్ మణివినయ్ ప్రమోద్ మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ శాఖ ప్రజల మన్ననలు చూరగొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మాజీ మంత్రి బొత్సను కలిసిన మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయప్రసాద్



జగదాంబ, ఆగస్టు 14, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్సీపి ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను విశాఖపట్నంలోని ఆయన నివాసంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి సత్క రించారు. ఈకార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్పొరే టర్లు పివి సురేష్, ముఱ, వాణి నానాజీ, గుండపు నాగేశ్వరరావు, బళ ఆణ్‌రావు, వార్డు అధ్యక్షులు దొడ్డి కిరన్, దాడి సత్యనారాయణ (డిపో), గొర్లె అప్పలస్వామినాయుడు, బాకీ, శ్యామ్‌కుఆర్‌రెడ్డి, దొడ్డి.సతీష్, అప్పలరాజులు పాల్గొన్నారు.

## మాతృక కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ సేవా కార్యక్రమం



విశాఖపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త

ఉభయ తెలుగు రాష్ట్రంలో సాంఘిక సామాజిక సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా మాతృక కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రావణామాసాలు సందర్భంగా ముందుగా తెలంగాణ లోగల ఫేమస్ టెంపుల్ శ్రీ గణపతి స్వాముల దేవాలయములో సంస్థ సెక్రటరీ మాతృక (దేవీ) ప్రోగ్రామ్ చీఫ్ కన్వీనర్ ప్రభావెంకటరామకృష్ణ తెలం గాణలో శ్రీగణపతి స్వామి వారి ఆలయంలో ప్రత్యేక అర్చనలు చేయించారు. త్వరలో ఏపిసి కల్చరల్ ఈవెంట్స్ అసోసియేషన్ టీమ్ తెలంగాణ నాటికలు, నాటకములు బుల్లితెర వెండి తెర నటీనటులతో కామెడీ స్కిట్స్ ప్రదర్శించనున్నామని తెలిపారు. ఎపిసి ఈవింట్సె అసోసియేషన్ సంస్థకు చీఫ్ కన్వీనర్‌గా మాతృక దేవి ప్రభావెంకట రామకృష్ణ వ్యవహరిస్తున్నారు. మాతృక ప్రభావెంకటరామకృష్ణ వ్యవహరిస్తున్నారు.మొదటినుంచి అసోసియేషన్ సంస్థ ప్రతినిధులు పిళ్ళా సన్యాసిరావు వఱ్రెనాంచారయ్య, ప్రభావెంకటలక్ష్మిణ కృష్ణ, వంకాయల మారుతి ప్రసాదు, కురిటి సత్యంనాయుడు, అల్లాడ వెంకటరావు ఎస్ ఎస్ మణి తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార బహుమతుల్ని భాగం చేసుకోండి

ఆరిలోవ, ఆగస్టు 14, ప్రభాతవార్త

పండుగ సీజన్ రక్షాబంధన్, ఇతర పండుగలు సందర్భంగా ఇచ్చి పుచ్చుకునే బహుమతుల్లో పోషకా హారాలు భాగం చేసుకోవాలని నటి సోహ అలీ ఖాన్, న్యూట్రిసినిస్ట్ షీలా కృష్ణ స్వామి పిలుపునిచ్చారు. రోజువారీ ఆహారంలో బాదం వంటి పోషకమైన ఆహారాలను చేర్చడం ద్వారా టెన్ష్ ఉప వ్యక్తం అవుతుం దన్నారు. పోషకాల గని బాదం, రక్తంలో చక్కెర స్థాయిలను, తక్కువ ఎల్‌డిఎల్ మొత్తం కొలెస్ట్రాల్‌ను నిర్వ హించడంలో సహాయపడుతుందన్నారు. ఇది సరైన గుండె ఆరోగ్యాన్ని మొత్తం శ్రేయస్సును నిర్వ హించ డానికి దోహదపడుతుందన్నారు. బాదములను ఫ్యాంట్ ప్రోటీన్‌కు మూలంగా, ఆరోగ్యకరమైన చిరుతిండి గా ఉంటాయన్నారు. ముఖ్యంగా మధుమేహం లేదా ప్రీ-డయాబెటిక్ ఉన్న వారిని ప్రభావితం చేస్తుంది. పోషకా హార నిపుణురాలిగా, బాదం పప్పులు, తాజా పండ్లు వంటివి సహజమైన, ఆరోగ్యకరమైన ఆహారాలను ఎంపిక చేసుకోవాలని, బాదంలో ప్రోటీన్ డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటాయన్నారు.

## డ్వాక్రా మహిళలకు కొండచీపుర్ల తయారీపై శిక్షణ

కొయ్యూరు, ఆగస్టు14, ప్రభాతవార్త



మండలంలోని డౌనూరుపంచాయితీ, గుమ్మడివానిపాలెంలో సిఫా సంస్థ ఆధ్వర్యంలో డ్వాక్రామహిళలకు కొండచీపుర్ల తయారీపై శిక్షణకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణకేంద్రాన్ని సిఫా డైరెక్టర్ డా.శశిప్రభ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ డా.శశిప్రభ మాట్లాడుతూ మూడురోజులుపాటు 15మంది డ్వాక్రా మహిళలకు ఈ శిక్షణనివ్వనున్నట్లు వివరించారు. మహిళలు స్వయంఉపాధి సాధించడమే ఈ కొండచీపుర్ల శిక్షణకేంద్ర నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. మహిళలు రోజువారీ సాధారణ సంపాదనతోపాటు అదనపు ఆదాయం సాధించేందుకు ఈ శిక్షణ ఉపకరిస్తుందని సిఫా సంస్థ కోఆర్డినేటర్ బి.హరిప్రసాద్ అన్నారు. మహిళలు కొండచీపుర్లు తయారీలో శిక్షణపొంది, స్వయంఉపాధి సాధించడం వారికి ఆర్థికంగా ఎంతో ఉపకరిస్తుందని ఉమెన్ కోఆర్డినేటర్లు రాజేశ్వరి, స్వప్న, తులసి అన్నారు. కాగా శిక్షకులు శ్రీనివాస్, సత్యనారాయణ మాట్లాడుతూ కొండచీపుర్ల తయారీలో మెళకువలు, మార్కెటింగ్‌విధానాలపై వివరించారు. కార్యక్రమంలో పొదుపుసంఘాల సభ్యులు నారాయణమ్మ, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

## భారీ పెట్టుబడి సేకరణ సాధించిన కైనెటిక్ గ్రీన్

విశాఖపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త

భారతదేశానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారు సిరీస్ ఏ నిధుల సేకరణలో భాగంగా భారీ పెట్టుబడి సేకరణ విషయాన్ని వెల్లడించింది. మొత్తం 40మిలియన్ అమెరికన్ డాలర్ సేకరణలో భాగం గా పేరెన్నికగన్న అంతర్జాతీయ ప్రైవేటు ఈక్విటీ సంస్థ పసిఫిక్ క్యాపిటల్ నుంచి 25మిలియన్ అమెరికన్ డాలర్ ను సేకరించినట్టు తెలిపింది. కైనెటిక్ గ్రీన్ 2016లో ఈవి రంగంలోకి ఒక మార్గదర్శక ఈవీ ఓఎంఈ ప్రవేశించిన సంస్థకు కైనెటిక్ గ్రూప్ వ్యవస్థాపకుల ఫిరోడియా కుటుంబంలోని మూడవ తరం సభ్యుడు సులజ్జా ఫిరోడియా మోత్వాని నాయకత్వం వహిస్తున్నారు. భారతదేశ వాహన రంగంలో ప్రముఖ తయారీ దారు ఆమ్నిద్యూగా ఉంది, కైనెటిక్ లూనా, కైనెటిక్ హోండాలో సహ ప్రసిద్ధ ఉత్పత్తులను ప్రవేశపెట్టింది.

## రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కి ఘనస్వాగతం పలికిన బిసి నాయకులు

జగదాంబ, ఆగస్టు 14, ప్రభాతవార్త



బిసి ముద్దుబిడ్డ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారిక కార్యక్రమాల కోసం విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా విశాఖ ఎయిర్‌పోర్టుకు విచ్చేసిన సందర్భంగా మంత్రికి రాష్ట్ర బిసి నాయకులు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు దువ్వారపు రామా రావు ఆధ్వర్యంలో గజమాల వేసి ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో బిసి కులసంఘాల నాయకులు, వివిధ బిసి కమిటీల సభ్యులు, మహిళా కమిటీ నాయకులు భారీ స్థాయిలో మంత్రివర్యులను ఘనంగా ఆహ్వానించారు. విశాఖ బిసి సమైఖ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు పెబ్బిలి రవికుమార్ గజమాలతో సత్కరించారు. విశాఖ పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు నరవపైడిరాజు, బిసిసెల్ ప్రధానకార్యదర్శి అనసూయ మధుబిసి నాయకులు కొత్తూరు గడ్డప్ప రామారావు, శివప్రసాద్ చిత్రాడ ప్పారావు గండి విజయ, హనుమంతు ప్రమీల, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఎండబ్ల్యూ సిఈ 04 మొదటి ప్రీమియం ఎలక్ట్రిక్ టూ వీలర్

విశాఖపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త

ఇండియా ఫస్ట్ ప్రీమియం ఎలక్ట్రిక్ స్కూటర్ ఆల్ న్యూబెండబ్ల్యూ సీఈ 04 ను బిఎండబ్ల్యూ మోటోరాడ్ ఇండియా తన మొదటి ఎలక్ట్రిక్ స్కూటర్ భారతదేశంలోని అన్ని ప్రధాన మెట్రోపాలిటన్‌కేంద్రాలలో పూర్తిగా బిల్ట్ అప్ యూనిట్‌గా అందుబాటులో ఉంటుంది. ఎలక్ట్రిక్ డ్రైవ్ ఫార్వర్డ్ లుకింగ్ డిజైన్ లేటెస్ట్ టెక్నాలజీతో న్యూ స్కూటర్ సరికొత్త మొబిలిటీ అనుభవాన్ని అందించేందుకు అనుసంధానం చేసిన ఈస్కూటర్ అర్బన్ ఎన్వి రాన్‌మెంట్‌కు ఖచ్చితంగా సరిదూగేలా తెలికగా ఉంటుంది. సీఈఓ బిఎండబ్ల్యూ ప్రెసిడెంట్ విక్రమ్ పవాహ్ మాట్లాడుతూ ఆల్ న్యూ బిఎండబ్ల్యూ మోటోరాడ్ సీఈ 04తో శకానికి నాంధి పలికింది. ఇన్నోవేటివ్ స్టైల్ డిజైన్ స్టేట్‌మెంట్‌లో పెద్దది ఆకట్టుకునే శక్తి, విస్తారమైన శ్రేణి మిమ్మల్నిప్రతిరోజు మేల్కొలపాలనుకునే రైడింగ్ అనుభవాన్ని అందిస్తాయి. బిఎండబ్ల్యూ సీఈ 04ఎక్స్ షోరూమ్ ధర 14,90,000గా ఉందని తెలిపారు.

## సరికొత్త టీజర్‌లో ఎంజి విండ్సర్

ఆరిలోవ, ఆగస్టు 14, ప్రభాతవార్త

జేఎస్డబ్ల్యూ ఎంజి మోటర్ ఇండియా తమ రాబోయే వాహనం, భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి (సి యు వి) ఎంజి విండ్సర్ కొత్త టీజర్‌ను విడుదల చేసిందని మీడియా ప్రతినిధి తెలిపారు. వాహనం నీటిని చీల్చుకుంటూ ప్రయాణించగలిగే సామర్థ్యాలను ఇది చూపించిందని ఈ సరికొత్త టీజర్ ఎంజి విండ్సర్ ఇం జనీరింగ్ శ్రేష్టత భారతదేశపు రోడ్ల పరిస్థితులకు అనుకూలత, విభిన్నమైన భూ ప్రాంతాల కోసం ఇంటిలి జెంట్ సియువిగా దాని స్థానాన్ని సూచించిందన్నారు. వర్షాకాలంలో భారతదేశంలో కారు డ్రైవర్లు ఎదుర్కొనే సాధారణ సమస్య వంటి సమస్యాత్మమైన భూభాగాల్లో టీజర్ ఎంజి విండ్సర్ ఆత్మవిశ్వాసంతో ప్రయాణిస్తుందని, ఎంతో సూక్ష్మంగా రూపొందించబడిన డిజైన్‌తో, విండ్సర్ సులభంగా నీటి లోతులను నిర్వహిస్తుందన్నారు. ఈ టీజర్ విభాగంలో తొలిసారి సమర్పించిన ఏరో-లౌంజ్ సీట్ల యొక్క ఇటీవలి వెల్లడింపు తరువాత విడుదలైందని, ఇది ఇప్పటికే విభాగంలో సౌకర్యం, విలాసాల కోసం కొత్త ప్రామాణాలను ఏర్పాటు చేసిందన్నారు.

## మంత్రి అనగానికి ఘనస్వాగతం పలికిన పెబ్బిలి



అల్లిపురం, ఆగస్టు 14, ప్రభాతవార్త

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నగర అధికారిక కార్యక్రమాలు కోసం బుధవారం విశాఖకు విచ్చేసారు. మంత్రికి విశాఖ బీసీ సమైక్య సంక్షేమ సంఘం అద్యక్షులు పెబ్బిలి రవికుమార్ రాష్ట్ర బీసీ నాయకులు ఎమ్మెల్సీ దువ్వరపు రామారావుల ఆధ్వర్యంలోబీసీ కుల సంఘ నాయకులు వివిధ బిసి కమిటీలు సభ్యులు మహిళా కమిటీ నాయకులు భారీ స్దాయిలో మంత్రి గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఒక ప్రయివేట్ హోటల్లో మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో బిసి కులాల పలు సమస్యలపై కీలక విషయాలపై పెబ్బిలి రవి కుమార్ చర్చించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, విశాఖ పార్లమెంట్ టీడీపీ అద్యక్షుడు గండి బాబ్జితో పలువురు నేతలు పాల్గొన్నారు.

## జాతీయోద్యమ స్ఫూర్తికి తమ శక్తిని ధారపోయడం అభినందనీయం : డిసిపి సిన్హా

అల్లిపురం, ఆగస్టు 14, ప్రభాతవార్త



స్వాతంత్ర దినోత్సవం స్పూర్తిని చాటిచెప్పే లక్ష్యంతో విశాఖ ట్రైల్ రన్ అక్రాస్ వైజాగ్ పేరుతో పరుగు సైకిల్ యాత్ర నగరంలోని ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం వద్ద పరుగుకు శ్రీకారం చుట్టారు అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రెండో ఎడిషన్ 77కిలోమీటర్ల రన్‌ను నగర డిసిపి సిన్హా జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్బంగా డిసిపి సిన్హా మాట్లాడుతూ 77కిలోమీటర్ల పరుగెత్తడమంటే ఇది సాహసోపే9తమైన క్రతువు అన్నారు. అనంతరం అధ్యక్షుడు యోగేశ్వరరావు మాట్లాడుతూ 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా 77కిలోమీటర్ల రన్ తో పాటు సైకిల్ యాత్ర చేపట్టమన్నారు. ఆర్కేబీచ్ తెన్నేటిపార్కు అడివివరం ఐఎన్ఎస్ కళింగ, భీమిలి వరకూ వెళ్లి తిరిగి ఉదయం 6గంటలకు విక్టరీ ఎట్ సీ స్థూపం వద్ద పరుగు ముగియనున్నట్లు తెలిపారు.సుమారు రన్ ముగేసిక సుమారు 12గంటలు పడుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ కృష్ణ చైతన్య జాయింట్ సెక్రటరీ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'హర్ ఘర్ తిరంగ'

జగదాంబ, ఆగస్టు 14, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉన్నత పాఠశాల భీమునిపట్నం , స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 'హర్‌ఘర్ తిరంగా కార్యక్ర మాన్ని గంటానూకరాజు సహకారంతో, 150 మీటర్ల పొడవుగల త్రివర్ణ జాతీయపతాకాన్ని భీమునిపట్నం పురవధులలోర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ ఉన్నతపాఠశాల నుండి, చిన్న బజార్, గంటస్తంభం, బీచ్ కూడలి మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ రమణ మాట్లాడుతూ ఈ ర్యాలీ ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి కలుగుతుం దన్నారు. ప్రధానమంత్రి మోడీ పిలుపుతో హర్ ఘర్ తిరంగా ర్యాఈని ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నతపాఠశాల భీమునిపట్నం ప్రధానోపాధ్యాయులుపొన్నగంటి రమణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యప్రకాష్,ఎంఇఓ శివరారాణి, జయప్రద, సిఐ రమేష్ పాఠశాల ఉపాధ్యాయులు సతీష్,సత్యవాణి, నానాజీ, సూర్యంనాయుడు 400 మంది పాఠశాల విద్యార్థులు, ముఖ్య భాగస్వాములు వివేకానంద స్వచ్ఛంద సంస్థ అద్యక్షులు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## అడల్ట్ బిసిజి వాక్సిన్, సెషన్ ప్లానింగ్ లబ్దిదారుల జాబితా తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు



మధురవాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు అంబే ద్కర్ కోలనీ బాపూజీ నగర్ భావాని గార్డెన్స్ పట్టణ ఆరోగ్య కేంద్రములను ఆక్టివ్ సర్వేలేన్స్ ఆఫ్ మలేరియా, డెంగ్యూ, అడల్ట్ బిసిజి వాక్సిన్ సెషన్ ప్లానింగ్ లబ్దిదారుల జాబితా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిదంగా ఎనిమియా మీద ఎన్ఎంఎస్ ఆశా కార్యకర్తలు సూపర్‌వైజర్స్‌ను లబ్దిదారులను గుర్తించి ప్రతీ గర్భణీ కు ఐరన్‌మాత్రలు అందజేయాలని తెలిపారు. తదుపరి ఆశాకార్యకర్తల కు వైద్యాధికారులకు సాదారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సి సెక్షన్ ప్రసవాలు నివారించాలని ఆరోగ్య సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని ముఖ్యంగా అడల్ట్ బిసిజి వాక్సిన్ శతశాతం సాధించాలని, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వర్షాకాలం కాబట్టి కీటక జనిత వ్యాధులు రాకుండా చూసుకోవాలని ప్రజలకు, ఆరోగ్య సిబ్బందికి అవగాహన కలగ చేసారు. ఈసందర్శనలలో డా.బి ఉమావతి, పిపిఎం-ఎన్‌హెచ్ఎం పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు నాగ భూషణం ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపికి రాజీనామా చేసిన వడ్డాది మధుసూదనరావు

జగదాంబ, ఆగస్టు 14, ప్రభాతవార

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి నాకు ఉన్న కొన్ని అనివార్యకారాణాలవల్ల రాజీనామా చేస్తున్నానని రెల్లి వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వడ్డాది మధుసూధన్‌రావు వైఎస్సార్సీపి అధినేత,మాజీ సిఎం జగన్మోహనరెడ్డికి తన రాజీనామాను ఆమోదించాలని పంపుతున్నట్టు తెలిపారు. ఇంతవరకు తనకు పార్టీలో గొప్ప అవకాశం కల్పించిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్‌రెడ్డికి, పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన పంపాన కనకబాబు



విశాఖపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త

రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో ఆంధ్రప్రదేశ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు ఎంపాలయిస్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడు డిప్యూటి ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే భీమిలి రెవెన్యూ డివిజన్ భీమిలి ఆర్డిఓ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా విశాఖపట్నం పంపాన కనకబాబు కలిసారు. విశాఖ జిల్లాలో సర్వేయర్ల గురించి వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి వివిధ అంశాల మీద విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ర్యాగింగ్ పై అవగాహన ర్యాలీ

విశాఖపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త

ర్యాగింగ్ వల్ల కలిగే అనర్ధాలను తెలియజేప్పడా నికి, ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కలిగించడానికి గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక కార్య క్రమాన్ని నిర్వహించారు. అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ నార్త్ బి సునిల్ ముఖ్య అతిధిగా హాజరై ర్యాగింగ్ నిరోదానికి నిర్ధేశించిన చట్టాలను విద్యార్థులకు వివరించారు. విద్యా సంస్థలలో విద్యార్థుల మద్య స్నేహ సంబం ధాలు పోటీ వాతావరణం ఉండాలని ర్యాగింగ్ వంటి విష సంస్కృతికి దూరంగా ఉండాల న్నారు. పిఎంపాలెం పోలీస్ ఇన్‌స్పెక్టర్ వై రామకృష్ణ, డా.ఎస్ పి రావు, గీతం ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం అధిపతి డాక్టర్ టివి నాగరాజు, గీతం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.రమణరావు, మెడకిల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ర్యాగింగ్ ర్యాలీని నిర్వహించారు.

## ఆల్ న్యూ బి ఎండబ్ల్యూ 5సిరీస్ లాంగ్ వీల్‌బేస్ ఇండియాలో అన్‌ప్యారలెల్డ్ స్పేస్ లగ్జరియస్ కంఫర్ట్‌తో విడుదల

విశాఖపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త

ప్రపంచంలోని అత్యంత విజయవంతమైన బిజినెస్ సెడాన్ ఎనిమిదివ జనరేషన్ తన లాంగ్ వీల్‌బేస్ అవతార్‌లో తిరిగి అందుబాటులోకి వచ్చింది. రేడియో ప్రజెన్స్ ఇల్యూమినేటెడ్ కిడ్నీ గ్రిల్ 2.5బాక్స్ డిజైన్ సిల్వర్ బ్రాంజ్‌లో ట్రీమ్స్ ఎంబెల్లిషేడ్ పనుకమిక్ గ్లాస్ రూఫ్ లగ్జరియస్ యాం బియెన్స్ రివల్యూషనరీ కాక్‌పిట్ డిజైన్ కంఫర్ట్ సీట్స్ వేగన్ ఇంటీరియర్ బోవర్స్ విల్కిన్స్ ఎలి మెంట్స్ ప్రపంచంలోని అత్యంత విజయవం తమైన బిజినెస్ సెడాన్ ఎనిమిదివ జనరేషన్ డిజిటల్ ఇన్నోవేషన్స్ సంపదను కలిగి ఉండటంతో గతంలో కన్నా ఇది మరింత డైనమిక్‌గా ఉంది. ప్రెసిడెంట్ సీఈవో విక్రమ్ పవాహ్ మాట్లాడుతూ మరింత ఎక్కువ సౌకర్యం తమైన మరింత డిజిటల్ డైనమిక్ ఆల్ న్యూ బిఎండబూల్య 5సిరీస్ లాంగ్ వీల్‌బేస్ అసమానమైన స్థలం ఆధునికత ఉనికిని స్పష్టతకు సంబంధించిన కొత్త వ్యక్తికరణను అందిస్తుంది.చెన్నైలోని బిఎండబ్ల్యూ గ్రూప్‌ప్లాంట్‌లో స్థానికంగా ఉత్పత్తి చేయబడిన ఆల్ న్యూ 5సిరీస్ లాంగ్ వీల్‌బేస్ పెట్రోల్ వేరియంట్‌గా అందుబాటులో ఉంది.

## సంపత్ వినాయగర్ ను దర్శించుకున్న హోం మంత్రి అనిత

విశాఖపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త

స్థానిక ఆశీలమెట్ట దరి వేంచేసిన సంపత్ వినాయగర్ స్వామి వారిని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత బుధవారం దర్శించుకున్నారు. తొలుత ఆలయ కార్యానిర్వహణాధికారిని కె.శిరీష అర్చకులు అనితకు ఘన స్వాగతం పలిక ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వహణాధికారి శిరీష పాల్గొని స్వామి వారి చిత్రపటం వస్త్రం , ప్రసాదం అందజేశారు. ఈసందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ సంపత్ వినాయక స్వామిని తరచు దర్శించుకొని వెళ్ళడం ఆనావాయితీ అని హోంమంత్రి అయిన తరువాత తొలిసారిగా దర్శించుకున్నట్లు తెలిపారు. రాష్ర్టంలో అన్ని రంగాలలో అబివృద్ధి చెందాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచన అని దాని కనుగుణంగా శాంతి భద్రతలు విషయములో ఎవరు ఉసుగొలిపిన ఉపక్రమించిన వదిలే ప్రసక్తే లేదని చట్ట రీత్యా చర్యలు చేపడతాం అన్నారు. ఈకార్యక్రమంలో దేవాలయ సిబ్బంది జి గోవిందరెడ్డి పాల్గొన్నారు.



## ఎస్‌బిఐ హోమ్‌లోన్ సెంటర్-1ను ప్రారంభించిన సిజిఎం

విశాఖపట్నం ఆగస్టు 14, ప్రభాతవార్త

ఎస్‌బిఐ ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్క ఉద్యోగి కృషిచేయాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమ రావతి సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్ పటేల్ సూచించారు. బుధవారం ఎస్‌బిఐ జోనల్‌కార్యాలయం అవరణలో హోమ్‌లోన్ సెంటర్-1ను ఆయన పున:ప్రారంభించారు. ముందుగా ఆయనకు హోమ్‌లోన్ సెంటర్ ఎజిఎం ఖుష్‌బు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అమరావతి సర్కిల్ జనరల్ మేనేజర్ హేమంత్‌కుమార్, విశాఖపట్నం ఎఒ డిజిఎం పంకజ్‌కుమార్‌తో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆర్ఎసిపిసి-1 అని వినియోగదారులకు సేవలందించామని, ఇప్పుడు హోమ్‌లోన్ సెంటర్‌గా నామకరణం చేసి మరింత మెరు గైన సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దేశంలోనే నెంబర్‌వన్ బ్యాంక్‌గా పేరుతెచ్చుకున్న ఎస్‌బి ఐ ఖాతాదారులకు సేవలందించడంలో కూడా మొదటి స్థానంలో ఉందని ఆయన తెలియచేసారు. ఈ కార్య క్రమంలో ఎస్‌బిఐ అధికారులు, ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి సత్యప్రసాద్‌ని కలిసిన గండి బాబ్జీ

విశాఖపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త

రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనిగాని సత్యప్రసాద్‌కి టీడీపీ నేతలు బుధవారం నగరానికి వచ్చిన ఆయనకు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనిగాని సత్యప్రసాద్‌ని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి మంత్రి బస చేసిన హోటల్‌లో కలిసి శాలువతో పుష్పగుచ్చంతో ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలకిన వారిలో తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు ఉన్నారు.

## మహనీయుల బాటలో పయనిద్దాం

అనకాపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త

దేశం కోసం ఆహర్నిశలూ శ్రమించి స్వాతంత్ర్య సాదన కోసం ఎన్నొ త్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి బాటలో పయనిద్ధామని, జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్ పిలుపునిచ్చారు. ఈ నెల 2వ తేదీ నుంచి జరుగుతున్న హర్ ఘర్ తిరంగా ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుంచి నెహ్రూ చౌక్ మీదుగా తిరిగి ఎన్టీఆర్ స్టేడియం వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వ హించారు. జిల్లాలోని వివిద శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సామాజిక కార్యకర్తలు క్రీడా కారులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై హర్ ఘర్ తిరంగా ఉంటూ నినాదిస్తూ మువ్వెన్నల జెండా చేత పట్టి ముందుకు సాగారు. వీక్షకుల్లో జాతీయ భావాన్ని స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె విజయభాస్కర్ ముఖ్య అతిధులుగా పాల్గొని జెండా ఊపి ర్యాలీను ప్రారంభించారు. ఈక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి చిన్ని కృష్ణ డిఎఫ్ఓ లక్ష్మణరావు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ డిఎస్‌డబ్ల్యూఎస్ అధికారి మంజులవాణి, ఇతర జిల్లా అధికారులు ర్యాలీగా సాగారు. అనంతరం నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పగి ప్రతిజ్ఞ చేసి విద్యార్థులు అధికారులు క్రీడాకారులతో కలిసి తిరిగి ఎన్టీఆర్ స్టేడియం వరకు ర్యాలీ కొనసాగింది. అక్కడకు విచ్చేసిన వారిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాడటంలో స్వాతంత్ర్యసమర యోధులు ఎంతో కృషి చేశారు. వారి త్యాగాలను, సాహసాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవశ్యకత ఉందని పేర్కొన్నారు.న వారిబాటలో పయనించి యువత ఎదగాలని ఆకాంక్షించారు. దేశ ప్రయోజనాలు సమాజ హితం కోసం అంకిత భావంతో పని చేయాలని సూచించారు.

## ప్రజాపక్షమే ప్రజాగళం అవ్వండి అని పిలుపు ఇచ్చిన జననేత

విశాఖపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త

మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం ప్రజా ప్రతినిధులుతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో తాడేపల్లిలో వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలో భాగంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి సుమాంజలి ఘటించి జోహార్ వైయస్సార్ జై జగన్ అంటూ నినాదాలతో వైసీపీ శ్రేణులు హోరెత్తించారు. అనంతరం అవంతి శ్రీనివాసరావు పేరు పేరునా ప్రతి ఒక్కరిని జగన్మోహన్‌రెడ్డికి పరిచయం చేయడం చేశారు. తమ ప్రియతమ జననేత జగన్ ని కలిసే అవకాశం కల్పించిన అవంతికి ప్రజా ప్రతినిధులు సంతోషంతో ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గత 5ఏళ్ళు కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష లేకుండా పైసా లంచం లేకుండా సచివాలయం వాలంటీర్ల ద్వారా గడప గడపకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందివ్వడం జరిగింది. అని, చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలు ఇవ్వడం తో ప్రజలు వాటికి ఆశపడి ఓటువేసి గెలిపించడం జరిగిందిఅని ఎన్నికలు ముందు ఏవైతే సూపర్ సిక్స్ కాస్త డెడ్ బాల్ అయిందని నాకు అబద్దాలు చెప్పడం ఇవ్వడం రాదని మాటిస్తే పాటించం మాత్రమే తెలుసునని భయకంకరకరోనా మహమ్మారి సమయంలో కూడా మాటిచ్చిన విధంగా పథకాలు అమలు చేసామని ఓటమి ఏవిధంగా సంభవించినా దానికి కృంగిపోకుండా రాబోయే విజయమే లక్ష్యంగా 5ఏళ్ల ప్రజల పక్షాన నిలబడి టీడీపీ ప్రభుత్వ పాలనలో నెరవేర్చని హామీలను ప్రజలు దృష్టికి తీసుకొని వెళ్ళడమే కాక ప్రజా పక్షాన నిలబడి పోరాడాలని అన్నారు. గతం కంటే భవిష్యత్తు బాగుండాలంటే కృషి సంకల్పం ఆశయంతో పార్టీ బలోపేతం లో ప్రతీ ఒక్కరు బాధ్యతతో పనిచేస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో భీమిలి నియోజకవర్గం వైసీపీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిజెపినేతల 'దేశవిమోచన దినోత్సవ బైక్‌ర్యాలీ

కొయ్యూరు, ఆగస్టు14, ప్రభాతవార్త



అఖండ భారత విభజన సందర్భంగా దేశప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు బుధ వారం మండలంలో బిజెపి నేతలు జాతీయ జెండా చేతబూని, దేశవిమోచన దినోత్సవం పేరుతో బైక్‌ర్యాలీ నిర్వహించారు. మండలం లోని కొండగోకిరి సచివాలయం పరిధిలో ఈ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపిజిల్లా వైస్‌ప్రెసిడెంట్ రీమెలచంద్రరావు, గిరిజనమోర్చా జిల్లాఅధ్యక్షులు అరిమెలరాజు, యువమోర్చా మండలాధ్యక్షులు నడిగెట్లదిలీప్‌కుమార్, లవకుశ, స్వామి తదితర యువత పాల్గొన్నారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003. ఫోన్: 81144 35036, 98850 84217. ఇ-మెయిల్: cs8333@pnb.co.in

### స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదిలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, జమ చేయవలిసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలోని సంబంధిత ఆస్తుల వద్ద తెలియజేయడమైనది.

| | |
|---|---|
| బ్రాంచ్ పేరు | పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆశీలమెట్ట బ్రాంచ్, విశాఖపట్నం (105610). |
| ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు & చిరునామా | అకౌంట్ నెం. 10567121000038, 10564021000144 & 10566015006828. (1). M/s దుర్గా శ్రీ రాఘవేంద్ర ఇంజినీరింగ్ సర్వీసెస్, ప్రొప్రయిటర్: శ్రీ వేప సత్య సుందరం, తండ్రి: రాజారావు, డి.నెం. 14-33-26, ఆశిష్ విల్లాస్, కెవిల్ రావు నగర్, బిసి రోడ్, గాజువాక, విశాఖపట్నం. (2). శ్రీ వేప సత్య సుందరం & శ్రీమతి వేప వెంకట పద్మజ, డి.నెం: 55-7-42, ఫ్లాట్ నెం: 22, వార్డ్ నెం: 9, సంజీవ్ గాంధీ కాలనీ, హెచ్ బి కాలనీ, పాత వెంకోజీపాలెం, విశాఖపట్నం-530022. |

| | |
|---|---|
| సర్ఫేసీ చట్టం 2002, సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు తేది | 28.04.2023 |
| తేది 31.03.2023 నాటికి బకాయి మొత్తం | రూ.1,27,45,286.87 + తేది 31.03.2024 నుండి వడ్డీ, ఖర్చులు & ఛార్జీలు |
| సర్ఫేసీ చట్టం 2002, సెక్షన్ 13(4) ప్రకారం స్వాధీనత నోటీసు తేది | 01.08.2023 |
| స్వాధీనత (నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక) | లాంఛనాత్మక స్వాధీనత |

**ఇ-వేలం తేది & సమయం: 19.09.2024, ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు**
**ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 18.09.2024**

| స్థిరాస్తి వివరములు (తనఖాదారు/ఆస్తి యజమాని పేరు) (సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఎనకంబరెన్స్‌లు: బ్యాంకు రికార్డుల ప్రకారం ఎనకంబరెన్స్‌లు ఏమీ లేవు) | రిజర్వు ధర (లక్షల్లో) / ధరావత్తు (లక్షల్లో) / బిడ్ పెంపుదల (లక్షల్లో) |
|---|---|
| (1). సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 565/2008, తేది: 16.02.2008 ప్రకారం శ్రీ వేప సత్య సుందరం, తండ్రి: లేటు వి. రాజారావు పేరునగల ఆస్తి: విశాఖపట్నం మరియు GVMC, వాల్తేరు వార్డు, రామ్‌నగర్, బ్లాక్ సంబర్: 55, టిఎస్ నెం: 1194, డోర్ నంబర్: 10-40-17/11, మొత్తం 1440 చ॥గ॥ లేదా 1204.027 చ.మీ. స్థలంలో 201 చ.గ॥ లేదా 168.062 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 30 చ॥గ॥ లేదా 25.05 చ.మీ.లు వాటాతో "జ్యోతి ఎన్‌క్లేవ్" లోని మూడవ అంతస్తులో ప్లింత్ ఏరియా 860 చ॥అ॥ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెంబర్: 309 (డి-9). ఆస్తికి హద్దులు: (వాస్తవికంగా): తూర్పు: రోడ్డు, పడమర: బొట్టా సూర్యనారాయణ ఆస్తి, ఉత్తరం: గ్రౌండ్ మరియు 1వ అంతస్తు కలిగిన బిల్డింగ్, దక్షిణం: బాలాజీ ఆర్కేడ్. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: మెట్లు & లిఫ్ట్, పశ్చిమం: ఫ్లాట్ నెం: డి-8, ఉత్తరం: సైడ్ ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం: ఉమ్మడి వరండా. | రిజర్వు ధర (లక్షలు): రూ. 46.44 లక్షలు<br>ధరావత్తు సొమ్ము: రూ. 4.64 లక్షలు<br>బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| (2). సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 3000/2006, తేది: 13.06.2006 ప్రకారం శ్రీ వేప సత్య సుందరం, తండ్రి: లేటు వి. రాజారావు పేరునగల ఆస్తి: విశాఖపట్నం, జివిఎమ్‌సి, గాజువాక మున్సిపాలిటీ, గాజువాక సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెదగంట్యాడ గ్రామం, ఉడా లే-అవుట్, సర్వే నెం: 64/P, ఫ్లాట్ నెం: HIG-15, మొత్తం 580.42 చ॥గ॥ లేదా 485.92 చ.మీ. స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 25.70 చ॥గ॥ లేదా 21.488 చ.మీ.లు వాటా స్థలంతో ఆశిష్ విల్లాస్ నందు మూడవ అంతస్తులోని అనుపాత ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని సూపర్ బిల్టప్ ఏరియా 900 చ॥అ॥ గల యూనిట్ నెం. AT/2. స్థలానికి హద్దులు (వాస్తవికంగా): తూర్పు: ఫ్లాట్ సంబర్: HIG-16 లోని ఆశిష్ విల్లాస్-బి, పడమర: 30' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్రైవేట్ ఖాళీ భూమి, దక్షిణం: ఫ్లాట్ నెం. 18 లోని రాధా శ్రీ క్లాసిక్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఓపెన్ సెట్‌బ్యాక్, పశ్చిమం: మెట్లు, ఫ్లాట్ నెం. AT/3 యొక్క ఉమ్మడి గోడ, ఉత్తరం: ఉమ్మడి వరండా, దక్షిణం: ఓపెన్ సెట్‌బ్యాక్. | రిజర్వు ధర (లక్షలు): రూ. 22.53 లక్షలు<br>ధరావత్తు సొమ్ము: రూ. 2.25 లక్షలు<br>బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |

ఇ-వేలం నియమ నిబంధనలు: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమనిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలును అనుసరించి అమ్మకం జరుపబడును. 1. ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే" పద్ధతిపై విక్రయించబడతాయి. 2. అధీకృత అధికారి గారి వద్ద గల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలిసిన అవసరం లేదు. 3. అమ్మకం ఇ-వేలం పోర్టల్: https://ebkray.in ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది 19.09.2024, ఉ॥ 10.00 గం.ల నుండి నిర్వహించబడును. 4. అమ్మకం యొక్క పూర్తి వివరములకు, నియమనిబంధనల కొరకు దయచేసి వెబ్‌సైటులు https://ebkray.in & www.pnbindia.in చూడవలెను.

తేది: 09.08.2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్



## సంపత్ వినాయక ఆలయంలో హోంమంత్రి అనిత ప్రత్యేక పూజలు

- స్వాగతం పలికిన ఆలయ ఈవో, అర్చకులు

6లో



## మంత్రిని కలిసిన గండి బాబ్జీ

- హోటల్‌లో కలిసి స్వాగతం పలికిన టిడిపి నేతలు



6లో



## బొత్సను కలిసిన వైసిపి నేతలు


వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణను నగరంలోని ఆయన నివాసంలో బుధవారం పశ్చిమ నియోజకవర్గ కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయ్ ప్రసాద్, కార్పొరేటర్లు పివి సురేష్, ముర్రు వాణీనానాజీ, గుండపు నాగేశ్వరరావు, బళ్ల లక్ష్మణరావు, వార్డు అధ్యక్షుడు దొడ్డి కిరణ్, దాడి సత్యనారాయణ (డిపో), గొర్లె అప్పలస్వామినాయుడు, బాకి శ్యామ్ కుమార్ రెడ్డి, దొడ్డి సతీష్, అప్పలరాజు, తదితరులు ఉన్నారు.

- విశాఖపట్నం, ప్రభాతవార్త

### మాజీమంత్రి బొత్స..

## అదృష్ట జాతకుడు

- ఊరించి.. వరించిన విజయం
- వైసిపి శ్రేణుల్లో ఆనందోత్సవాలు
- మండలిలో కీలక బాధ్యతలు
- చక్రం తిప్పిన మాజీమంత్రి కన్నబాబు



అనకాపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త

మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను అదృష్టం వరించింది. ఉమ్మడి విశాఖ జిల్లా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక లేకుండా ఏకగ్రీవంగా ఎన్నిక అవుతారని ఎవరూ ఊహించలేదు. కూటమి ఎన్నికల బరి నుంచి తప్పుకోవడం స్వతంత్ర అభ్యర్థి కూడా చేతులెత్తేయడంతో వైసీపీ శ్రేణులలో ఆనందం వ్యక్తం అవుతోంది. కూటమి పార్టీల సంఖ్య కంటే రెండు రెట్లు అధికంగా వైసీపీ బలం ఉన్నప్పటికీ గెలుపుపై ఎవరికీ ధీమా లేదు. రసవత్తరంగా ఎన్నిక జరుగుతుందని అంతా భావించారు.కానీ అనూహ్యంగా ఏకగ్రీవంగా బొత్స ఎన్నిక అవుతారని ఎవరూ ఊహించలేదు. సంఖ్యా బలం తక్కువగా ఉంది. అనైతికంగా గెలుపు కోసం కృషి చేసి ప్రజల ముందు దోషిలా ఉండాలని భావించి కూటమి నాయకులు తీసుకున్న నిర్ణయం బొత్స పాలిట అదృష్టంగానే భావించాలి. కాగా బొత్స ఏకగ్రీవ ఎన్నిక వెనుక మాజీమంత్రి కురసా కన్నబాబును సహాయకులుగా నియిమించారు. వైసీపీలో మంచి వ్యూహకర్తగా కన్నబాబుకు పేరు ఉంది. ఈ ఎన్నికలకు ఇన్చార్జిగా నియిమించిన నాటి నుంచి బొత్స వెన్నంటి ఉండి లోకల్ నాయకులతో కలిసి వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ విజయానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించేవారు. కూటమి వైపు మొగ్గు చూపే వారిని గుర్తించి వారు జారిపోకుండా కట్టడి చేసేవారు. తటస్థంగా ఉన్నవారికి సైతం నాయకత్వ బాధ్యతలు అప్పగించి పార్టీలో ఉన్న స్తబ్ధత పోగొట్టారు. అలాగే ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులను జగన్ వద్దకు తీసుకువెళ్లి పేరుపేరునా పరిచయాలు చేశారు. వైసీపీ ప్రజాప్రతినిధులను కట్టడి క్యాంపు రాజకీయాలతో కన్నబాబు చక్రం తిప్పారు.

### మండలిలో కీలక బాధ్యతలు

ఆదినుంచి మాజీ మంత్రి బొత్స పై జగన్‌కు మంచి విశ్వాసం ఉంది ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి జిమ్మిక్కులను తట్టుకునే శక్తి ఒక్క బొత్సకు మాత్రమే ఉందని ఉమ్మడి విశాఖ జిల్లా నేతల సమావేశంలో ఓపెన్‌గా చెప్పారు. కారణాలు ఏమైనప్పటికి బొత్స ఇక్కడ విజయ కేతనం ఎగురవేయడంతో మరింత సముచిత స్థానం ఆయనకు ఇవ్వాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మండలిలో కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### మేయర్ పీఠం..

## కూటమిదేనా?

- ఒంగోలు కార్పొరేషన్ తంతు జివిఎంసికి వస్తుందా ?
- వైసిపి పీఠం టిడిపి పాచికతో రూపుమారనుందా?
- స్టాండింగ్ కమిటీలో చాటుకున్న సత్తా పునరావృత్తం కాక తప్పదా?



9లో

### మహనీయుల బాటలో..

## మనమంతా పయనిద్దాం

- అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పిలుపు
- పట్టణంలో హార్‌ఘర్ తిరంగా ర్యాలీ
- పాల్గొన్న అధికారులు, సామాజిక కార్యకర్తలు, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు



6లో



6లో

## ప్రజాగళమవ్వండి

- మాజీ సిఎం జగన్ సూచన
- తాడేపల్లిలో మాజీమంత్రి ముత్తంశెట్టి అధ్యక్షతలో ఆత్మీయ సమావేశం
- హాజరైన భీమిలి నియోజకవర్గ వైసిపి నేతలు





## 17న మిలీనియం మరో క్యాంపస్ డ్రైవ్

- పోస్టర్ ఆవిష్కరించిన సెంట్రల్ మేనేజర్ రవికుమార్

విశాఖపట్నం ఆగస్టు 14, ప్రభాతవార్త

మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ మరో భారీ క్యాంపస్ డ్రైవ్ నిర్వహణకు ఏర్పాటు చేపట్టింది. ఈనెల 17న భార్గో ఇన్నోవేషన్స్ అనే ప్రముఖ సంస్థతో కలిసి డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఆ సంస్థ సెంటల్ మేనేజర్ వరద రవికుమార్ స్పష్టం చేశారు. ఈమేరకు బుధవారం పోస్టర్ కూడా ఆవిష్కరించారు స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోసం ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు.మాంద్యం రోజుల్లో కూడా ప్లేస్‌మెంట్ చూపించడం విద్యార్థుల్ని ప్రోత్సహించడమే తమ లక్ష్యమన్నారు. 17వ తేదీ నాటి డ్రైవ్ లో కనీసం 50ప్లేస్‌మెంట్ కల్పించే ధ్యేయంతో పనిచేస్తున్నామన్నారు. మెకానికల్ విద్యార్థుల కోసం గత వారం డ్రైవ్ నిర్వహించగా 97మంది విద్యార్థులు ప్లేస్‌మెంట్ పొందారని గుర్తు చేశారు. 24ఏళ్ల నుంచి తమ సంస్థ జాబ్ మేళాలు, క్యాంపస్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ వస్తోందని అలా ఇప్పటి వరకు 1.5 లక్షల మంద ప్లేస్‌మెంట్ పొందారన్నారు. 2023-24మధ్య 60శాతం బీటెక్ (సీఎస్ఈ) సీ పైథాన్, నెట్‌ఫ్రేమ్ వర్క్, హెచ్ టీఎంఎల్ , సీఎస్ఎస్, జావా స్క్రిఫ్ట్ కోర్సుల్లో నైపుణ్యం ఉన్న ఇతర బీటెక్ గ్రాడ్యుయేట్లు ఈ డ్రైవ్‌కు అర్హులని మిలీనియం హెచ్ఆర్ మేనేజర్ బి. రమ్యశ్రీ అన్నారు. విశాఖపరిధిలో భార్గో అనే సంస్థ ఒక ప్రముఖ ఐటీ, బిజినెస్ సొల్యూషన్స్ ప్రొవైడర్ అని స్పష్టం చేశారు. ఆసక్తి ఉన్న వారంతా 17న నేరుగా మిలినియం క్యాంపస్‌కి రావచ్చుని లేదా హెచ్ఆంయట్‌దిరేట్ఆఫ్‌మిలినియంసాఫ్ట్‌సొలు.కమ్ తమ రెజ్యూమెను పంపవచ్చని కోరారు. ఈ డ్రైవ్‌కు ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాల కోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.మిలినియమ్‌సాఫ్ట్‌సోల్.కమ్ అనే వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని 9248753098 ఫోనల నంబర్‌లో మాట్లోడవచ్చున్నారు. హెచ్ఆర్ ప్రతినిధి హరికిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## ఇక స్మార్ట్‌మీటర్లు

- రాష్ట్రంలో తొలిసారి విశాఖలో ఏర్పాటు చేసిన ఏపిఈపిడిసిఎల్

విశాఖపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త

రాష్ట్రంలో మొదటి స్మార్ట్ మీటర్‌ను తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విశాఖ ప్రజారోగ్య శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఏర్పాటు చేసింది. ఈ స్మార్ట్ మీటర్లను తొలుత ప్రభుత్వం కార్యాలయాల్లో ఏర్పాటు చేసి ఆ తర్వాత గృహాలకు ఏర్పాటు చేస్తారు. ఈ మీటర్‌కు మనం ముందుగానే రీఛార్జి చేసుకోవాలి అందులో బ్యాలెన్స్ ఉన్నత వరకు ఈ స్మార్ట్ మీటర్ నుంచి కరెంట్ మన ఇంటికి వస్తుంది. తరువాత కట్ అయిపోతుంది (మొబైల్ రీచార్జి , డిస్ టీవీ లాగా) విద్యుత్ ఎంత వినియోగించింది. వీటి ద్వారా ఎప్పుడైనా తెలుసుకోవచ్చు ఆన్‌లైన్‌లో రీడింగ్ తీసుకునే అవకాశం వీటి ద్వారా ఉంటుంది.

### ముడసర్లోవ చిల్డ్రన్ పార్కు పనుల ఆలస్యంపై ...

## కమిషనర్ ఆగ్రహం



8లో



6లో

## మధురవాడలో యూకో బ్యాంకు శాఖ

- వర్చువల్ విధానంలో ప్రారంభించిన మేనేజింగ్ డైరెక్టర్ అశ్వనీకుమార్

## పెండింగ్‌లో ఉన్న బి డబ్ల్యు ఎన్‌సిని పరిష్కరించాలి



మాధవధార, ఆగస్టు, 14, ప్రభాతవార్త

హార్బర్ అండ్ పోర్టు ఫన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం కలింగ నగర్ లో గల సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగింది ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బి డబ్ల్యు ఎన్ సి పరిష్కరించాలని ఈనెల 28వ తేదీ న మేజర్ పోర్టు లో జరగబోవు సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ పి పి పి విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పింఛన్దారులందరికీ మెరుగైన వైద్య సదుపాయం అందించాలని డిమాండ్ చేశారు. పి పి పి విధానంతో పింఛన్దారులకు వైద్యంలో ఇబ్బందులను ఎదుర్కొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పులి శివప్రకాశరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు నారాయణరావు, అధిక సంఖ్యలో పోర్టు పింఛన్దారులు పాల్గొన్నారు.

## బ్లాక్ ఫిల్మ్ కలిగి ఉన్న వాహనాలపై కేసులు

ఆనందపురం, ఆగస్టు, 14, ప్రభాతవార్త



ఉప రవాణా కమిషనర్ రాజారత్నం ఆదేశాల మేరకు బ్లాక్ ఫిల్మ్ కలిగి ఉన్న వాహనాలపై రోడ్డు రవాణా శాఖ అధికారులు కేసులు నమోదు చేశారు. ఆనందపురం జంక్షన్ లో బుధవారం రవాణాశాఖ అధికారులు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ఐదు కార్లకు బ్లాక్ ఫిల్మ్ కలిగి ఉండడాన్ని గుర్తించి కేసులు నమోదు చేశారు. మరో మూడు ఇతర వాహనాలపైనా కేసులు నమోదు చేశారు. గాజువాక, పెందుర్తి, ఎన్ ఎస్ టి ఎల్ ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించిన అధికారులు నిబంధనలు ఉల్లంఘించిన నాలుగు బస్సులుపై కేసులు నమోదు చేశారు. అధికారులు బాలాజీ రావు, మాధవి, రాజారావ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భారీ జాతీయ జెండాలతో గ్రామాల్లో ర్యాలీలు



ఆనందపురం, ఆగస్టు, 14, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు గ్రామాల్లో భారీ జాతీయ జెండాలతో ర్యాలీలు నిర్వహించారు. మండలంలోని వెల్లంకిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వృక్ష ఫౌండేషన్ అధ్వర్యంలో ఉపాధ్యాయులు,పాఠశాల విద్యార్థులు కలిసి 250 మీటర్ల భారీ జాతీయ జెండాను ప్రదర్శిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గొట్టిపల్లి సచివాలయం ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థులు 78 మీటర్ల జాతీయ జెండాతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరాడ నాయుడు బాబు, డబ్బీరు విజయ్ కుమార్, కోరాడతమ్ము నాయుడు, ఎర్ర బంగారు నాయుడు, వృక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కాకర సురేష్ కుమార్ ,మేము సైతం వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కిరెడ్డి దేవుడు బాబు, పాల్గున్నారు.

## మండల విద్యా వనరుల కేంద్రానికి మరమ్మతులు

ఆనందపురం, ఆగస్టు, 14, ప్రభాతవార్త



మండల విద్యా వనరుల కేంద్రానికి ఎట్టకేలకు అధికారులు మరమ్మతులు చేపట్టారు. 25 ఏళ్ల క్రితం ప్రభుత్వం భవనాన్ని నిర్మించింది. కాగా అప్పటి నుంచి మరమ్మతులు చేపట్టక పోవడంతో వర్షం పడితే కారి పోయి లోపల నీరు చేరు తోంది. అలాగే స్లాబు పెచ్చులు పడిపోవడంతో పాటు ఇటీవల ఫ్యాన్ హుక్కు ఊడిపోయి పడి పోవడంతో అక్కడ సిబ్బంది త్రుటిలో తప్పించుకున్నారు. దీంతో మండల అధికారులు స్పందించి నిధులు మంజూరు చేయడంతో మరమ్మతులు చేపట్టడంతో సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమ నిర్వహణ



మాధవధార, ఆగస్టు, 14, ప్రభాతవార్త

స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ సి సి విభాగం ఆధ్వర్యంలో హర్ ఘడ్ తిరంగ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు జాతీయ జెండాను కళాశాలలో కట్టి ప్రారంభించారు. విజయనగరం పట్టణం లో సుమారు 200 ఇళ్లకు మరియు షాపు లకు జాతీయ జెండాను కట్టారు. ఈ కార్య్రక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 86 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ

గాజువాక, ఆగస్టు, 14, ప్రభాతవార్త



జీవీఎంసీ 86వ వార్డు అధ్యక్షులు తండాస వెంకట్రావు ఆధ్వర్యంలో కణితి హైస్కూల్ విధ్యార్దులు ఉపాధ్యాయులు కూటమి నాయకులతో కలసి 86 మీటర్ల బారీ జాతీయ జెండాతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిధిగా బీజేపీ గాజువాక నియోజవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, గౌరవ అతిధిగా 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొన్నారు. వారిద్దరు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సోంబాబు,బొండా యల్లాజీరావు, కాధా. శ్రీను, గీతాసింగ్, బలిరెడ్డి నాగేశ్వరావు పాల్గొన్నారు.

## 18న ఉచిత కంటి వైద్య శిబిరం

అరకులోయ, ఆగస్టు, 14, ప్రభాతవార్త

అరకలోయ శరభ గుడ సిపిఎం చర్చి దగ్గర ఈనెల 18వ తేదీ ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ తెలిపింది. బుధవారం అసోసియేషన్ మేనేజర్ ఎం చంద్రశేఖర్, అధ్యక్షులు వి బాబురావు, గౌరవ అధ్యక్షులు బి ఆనంద్ రావు లు విలేకరులతో మాట్లాడుతూ 18వ తేదీ ఆదివారం నాడు స్థానిక సిబిఎం చర్చి దగ్గర ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ శిబిరంలో కంటి అద్దం ల పవర్ తనిఖీ చేయబడునని, అలాగే కంటి ఆపరేషన్ కొరకు పరీక్షలు నిర్వహించబడునని చెప్పారు. వివరాలకు 8309844297, 9494517949, 9491333291 అనే నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

## ఫొటో ప్రదర్శన ప్రారంభించిన జె.సి, పి ఓ



పాడేరు, ఆగస్టు, 14, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సంగ్రామ ఘట్టాలపై స్థానిక యూనియన్ బ్యాంకు అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ సంయుక్తంగా బుధవారం ప్రారంభించారు. బుధవారం యూనియన్ బ్యాంకు వద్ద ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేసారు. ఫోటో ప్రదర్శనను తిలకించి జెసి,పి ఓ ఏర్పాటు చేసిన ఎల్ డి ఎం నాయుడు, బ్యాంకు అధికారులను అభినందించారు.

## అనారోగ్యంతో బాలుడు మృతి

### రోగాల బారిన పనసపల్లి గ్రామస్తులు

గూడెం కొత్తవీధి, ఆగస్టు,14, ప్రభాతవార్త



మండలంలో పనసపల్లి గ్రామంలో లోసరి జాన్, చిన్నారి దంపతులకు జన్మించిన 15 రోజుల బాలుడు అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. బాలుడు మృతి పట్ల తల్లితండ్రులు కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. అల్లారు ముద్దుగా పెంచుకుందామనుకున్న తమ బిడ్డ అర్థాంతరంగా అనారోగ్యం పాలై మృత్యువాత పడడంతో తల్లితండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. గ్రామంలో చాలామంది జలుబు జ్వరం ఇతర వ్యాధులతో అనారోగ్యం బారిన పడుతున్నారని వైద్య శాఖ సిబ్బంది స్పందించి తక్షణమే తమ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## పీకే గూడెంలో ఆర్వో ప్లాంట్ నిర్మించి పంచాయితీకి అప్పగించాం



### పత్రికా కథనాలపై స్పందించిన గిరిజన సంక్షేమ శాఖ ఏఈఈ

గూడెం కొత్తవీధి, ఆగస్టు,14, ప్రభాతవార్త

మండలంలో పందిరాయి కొత్తగూడెంలో ఆర్వో ప్లాంట్ నిర్మాణం పూర్తిచేసి పంచాయితీకి అప్పగించడం జరిగిందని జీకేవీది మండల గిరిజన సంక్షేమ శాఖ ఏఈఈ రఘునందన్ రావు తెలిపారు. ఇటీవల పత్రికలలో వచ్చిన కథనాలపై స్పందిస్తూ ఆయన వివరణ ఇచ్చారు. ఏడాది క్రితమే ఆర్వో ప్లాంట్ నిర్మాణం పూర్తిచేసి ప్లాంట్ నిర్వహణ బాధ్యతను అప్పగించామని పంచాయితీ ఆధ్వర్యంలో ప్రారంభించాల్సి ఉందన్నారు.

## జోన్-6 రెవెన్యూ సిబ్బందిని అభినందించిన జీవీఎంసీ కమీషనర్ సంపత్ కుమార్



గాజువాక, ఆగస్టు, 14, ప్రభాతవార్త

జీవీఎంసీకి టాక్స్ రూపంలో రూ.2కోట్ల 32లక్షల68వేల 809 వసూళ్లు చేసిన సందర్భంగా మంగళవారం గాజువాక జోన్-6 రెవెన్యూ సిబ్బందిని జీవీఎంసీ కమీషనర్ పి.సంపత్ కుమార్ ఆనందం వ్యక్తం చేస్తూ అభినందించారు. జీవీఎంసీ 69వార్డ్ ఏపీఐఐసీ (ఐల )నుంచి పెద్ద ఎత్తున సుమారు రూ 2కోట్ల 32లక్షల 68వేల 809లను జోన్-6 జెడ్సీ ఆధ్వర్యంలో సిబ్బంది వసూలు చేసారు. 2024-2025సం కు గాను ఈ మొత్తం వసూలు చేసారు. దింతో జీవీఎంసీ కి భారీ ఎత్తున ఆదాయం సమకురాడంతో జోన్-6 జెడ్సీ సన్యాసినాయుడు,ఎ డి సి రమణమూర్తి, డి సి ఆర్ శ్రీనివాసరావు, ఆర్ ఓ రామనారాయణ ఆర్ ఐ లు శివ,సుభాన్,రెడ్డి మోహన్ లను జీవీఎంసీ కార్యాలయంలో అభినందనలతో కమీషనర్ ముంచేత్తారు. మరింత ఆదాయాన్ని సమాకూర్చేలా కృషి చేయాలనీ ఆదేశించారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

పాడేరు, ఆగస్టు, 14, ప్రభాతవార్త



హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ అధ్వర్యంలో పలు పాటశాల విద్యార్థులు పట్టణంలో భారీ హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. తలారి సింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాటశాల నుండి అంబేద్కర్ కూడలి వరకు 900 మీటర్ల భారీ జాతీయ జెండా తో బుధవారం ర్యాలీ నిర్వహించారు. జాయింట్ కలక్టర్ డా. ఎం.జె. అభిషేఖ్ గౌడ్, జిల్లా ఎస్.పి. అమిత్ బర్దార్ , ఐటిడిఎ పిఒ వి.అభిషేఖ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద మానవ హారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, డిఇఒ పి. బ్రహ్మాజీ రావు, డిఆర్డిఏ పిడి పి. మురళి, ఎటిడబ్ల్యుఓలు ఎల్. రజని, వెంకట రమణ, సీఐ నవీన్, వివిధ పాటశాలల ప్రధాన ఉపాధ్యాయులు, పిడిలు తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి



### 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి

గాజువాక, ఆగస్టు, 14, ప్రభాతవార్త

అందరి సహకారంతో వార్డ్ అభివృద్ధి కి కృషి చేస్తున్నామని జీవీఎంసీ 69 వ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి అన్నారు. వార్డులోని నాతయ్యపాలేం గ్రామంలో రూ. 40 లక్షలతో జరుగుతున్న ప్రధాన సి సి రోడ్డు పనులను బుధవారం పరిశీలించారు. నాణ్యతలో రాజీ పడకుండా నిర్మాణ పనులు చేపట్టి,త్వరిత గతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ సంద్రాన చిన సన్యాసిరావును కోరారు. తరువాత గ్రామ సమస్యలను తెలుసుకొని ఆ సమస్య పరిష్కారానికి అధికారుల చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని తెలిపారు. అందరి సహకారంతో వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 69 వార్డు జనసేన పార్టీ ఇన్ -ఛార్జ్ సంద్రాణా భాస్కర్, గ్రామ పెద్దలు గోపీసెట్టి దేముడు, సంద్రాణ వరహాల రాజు, గోపీసెట్టి శ్రీను , గొల్లవిల్లి నరసింగరావుతదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు ఏఐటియూసి ఆహ్వానం

గాజువాక, ఆగస్టు, 14, ప్రభాతవార్త



ఉక్కు నగరంలో సెప్టెంబర్ 1 నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఏ ఐ టి యూ సి జాతీయ సమితి ప్రారంభ కార్యక్రమానికి ఏపీ టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి జిల్లా ఏ ఐ టి యూ సి ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె.అచ్యుత రావు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. బుధవారం గాజువాక టిడిపి కార్యాలయం లో జిల్లా ఏ ఐ టి యూ సి నేతలు ఎమ్మెల్యే ను కలిసారు. ఏ ఐ టి యూ సి జాతీయ సమితి సమావేశాలకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చీఫ్ ప్యాట్ర న్ గా వ్యవహరిస్తున్నారు. పల్లా శ్రీనివాసరావు ను కలిసిన వారిలో ఏ ఐ టి యూ సి జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి,సత్యనారాయణ, కె. సత్యఆంజనేయ,రెహమాన్ , జె.డి.నాయుడు తదితరులు ఉన్నారు .

## 'ఉత్పత్తి కుంటుపడే విధంగా కుట్ర'

### -స్టీల్ ప్లాంట్ అఖిల పక్ష యూనియన్ నాయకులు



గాజువాక, ఆగస్టు, 14, ప్రభాతవార్త

గాజువాక ఆగష్టు14 ప్రభాతవార్త: స్టీల్ ప్లాంట్లో ఉత్పత్తి కుంటుపడే విధంగా కేంద్రం కుట్ర చేస్తోందని స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేసారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితులకు నిరసనగా 22న ఉక్కు సీఎండీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఆదినారాయణ,మంత్రి రాజశేఖర్,సి హెచ్ నరసింగరావు,ఉగ్రహం తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు

నక్కపల్లి, ఆగస్టు, 14, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఆ సందర్భంలో పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బాబురావుతోపాటు తన కుమారుడు గొల్ల సాయి కార్తీక్, నక్కపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి కలిసిన వారిలో ఉన్నారు.

## ఉపాధ్యాయురాలు మృతి



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 14, ప్రభాతవార్త

మండలంలోని అరుకు ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు చేపడుతున్న శెట్టి రమణమ్మ అని ఉపాధ్యాయురాలు ఆరోగ్యంతో బాధపడుతూ బుధవారం స్వాగ్రామ0లో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న ఉపాధ్యాయుల సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు మహేశ్వరరావు, కన్నయ్య,బాలకృష్ణ, పిర్ టి యు సంగం అధ్యక్షుడు అప్పలరాజు, శ్రీనివాస్ తదితరులు సంతకం వ్యక్తం చేశారు.

## బొత్సను కలిసిన వీసం



నక్కపల్లి, ఆగస్టు, 14, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటా నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన బొత్స సత్యనారాయణ మర్యాదపూర్వకంగా విశాఖపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వైకాపా నాయకులు వీసం రామకృష్ణ కలిశారు. ఏకగ్రీవంగా విజయం సాధించడం పట్ల బొత్స సత్యనారాయణ ను సత్కరించారు. భవిష్యత్తులో పార్టీని ముందుకు నడిపించే విషయంలో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేద్దామని బొత్స వీసం తో మాట్లాడారు.

## అన్న క్యాంటీన్ పథకానికి లక్ష రూపాయలు విరాళం



భీమునిపట్నం ఆగస్టు, 14, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఆకలి తీర్చాలని తపనతో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ల మంచి పథకానికి తన వంతు సాయం చేయాలనే ఉద్దేశంతో తాళ్లవలస గ్రామానికి చెందిన దాట్ల సూర్య అప్పలరాజు రూ.లక్ష రూపాయల విరాళం అందించారు. భీమిలి జీవీఎంసీ జోనల్ కార్యాలయం సూపరిటెంట్ ఎస్.శ్రీనివాసరావుకు అందించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ తన భార్య దాట్ల అమ్మాజమ్మ జ్ఞాపకార్థం ఈ విరాళం అందిస్తున్నారని తెలియజేశారు. భీమిలి జోన్ లో ఉన్న అన్న క్యాంటీన్ ల పునరుద్ధరణకై ఈ సొమ్మును వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా తనవంతు సహాయ సహకారాలు త్వరలో అందిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కోసం కృషి

కసింకోట ఆగస్టు, 14, ప్రభాతవార్త



కశింకోట మండలం సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది ఈ సమావేశం లో ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయడు మాటలుడుతూ గ్రామల్లో సమస్యలు పారిష్కారం కృషి చేయడం జరుగుతుంది అన్నారు, పలువురు శాఖ లు అధికారులు పలు అంశాలు పై చర్చించారు ఈ సమావేశం లో మండల ఉపాధ్యక్షులు పెంటకోట జ్యోతి, నమ్మి మీనా, ఎంపీడీఓ శేషు బాబు, ఇన్ చార్జ్ తాసిల్దార్ సురేష్ నాయడు, సర్పంచ్ లు, ఏం పి టి సి లు, వివిధ శాఖ లు అధికారులు పాల్గో న్నారు.

## ఆకట్టుకున్న ఆగస్టు 15 నమూనా..



నక్కపల్లి, ఆగస్టు, 14, ప్రభాతవార్త

78వ స్వాతంత్ర దినోత్సవానికి స్వాగతం పలుకుతూ నక్కపల్లి గురుకుల పాఠశాల విద్యార్థినులు ఆగస్టు 15 78వ స్వాతంత్ర దినోత్సవం నమూనా రూపంలో తీర్చిదిద్దారు. దీన్ని చూసిన ప్రతి ఒక్కరు విశేషంగా కట్టుకున్నారు. ప్రిన్సిపాల్ సువర్ణ ఆధ్వర్యంలో ఈ నమూనా ఏర్పాటు చేశారు.

## చెక్కతో అశోక చక్రం

నక్కపల్లి, ఆగస్టు, 14, ప్రభాతవార్త



స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సూక్ష్మ కళాకారుడు మండలంలోని చిన్న దొడ్డి గల్లుకు చెందిన దార్ల రవి అశోక చక్రాన్ని చెక్కపై తయారు చేశాడు. గంటన్నర పాటు ఈ అశోక చక్రం తయారు చేయడానికి పట్టిందని దార్ల రవి తెలిపారు.

## ముడసర్లోవ చిల్డ్రన్ పార్కు పనుల ఆలస్యంపై జివిఎంసి కమిషనర్ ఆగ్రహం

### జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్.

విశాఖపట్నం/ ఆరిలోవ ఆగస్టు, 14, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్ 2, 12వ వార్డు ముడసర్లోవ ప్రాంతంలో నిర్మితమవుతున్న చిల్డ్రన్ పార్క్ పనులు ఆలస్యం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీరింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు. బుధవారం ఆయన ముడసర్లోవ చిల్డ్రన్ పార్క్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పర్యటనలో కమిషనర్ ముడసర్లోవ పాత నర్సరీ ప్రాంతంలో చేపట్టిన చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను పరిశీలించారు. ముడుసర్లోవ ప్రాంతంలో పిల్లల కోసం ప్రత్యేకంగా కల్పిస్తున్న సుమారు 7 ఎకరాల గల ఈ స్థలంలో పార్కును అందంగా తీర్చిదిద్ది, అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని పర్యవేక్షక ఇంజినీరు శాంసన్ రాజుకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, 2వ జోనల్ కమిషనర్ శైలజ వల్లి, కార్యనిర్వాహక ఇంజినీరు శాంతిరాజ్, సహాయ వైద్యాధికారి డాక్టర్ ఎన్.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజయ్యపేట పంచాయితీ నిధులపై విచారణ చేపట్టాలి



### జనసేన నాయకుడు పిక్కి స్వామి డిమాండ్..

నక్కపల్లి, ఆగస్టు, 14, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట పంచాయతీలో వివిధ అభివృద్ధి పనులు నిమిత్తం ఖర్చు చేసిన పంచాయతీ నిధులపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపించాలని ఆ గ్రామ జనసేన పార్టీ నాయకులు పిక్కి స్వామి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వెల్లడించారు. ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీ పిక్కి తాతీలు తోపాటు పలువురున్నారు.

## ఎండాడ చెరువును, త్రిబుల్ ఆర్ సెంటర్‌ను పరిశీలించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, ఆగస్టు, 14, ప్రభాతవార్త



నగర పరిధిలోని నీటి కొలనులలో దోమలు వృద్ధి చెందకుండా చర్యలు చేపట్టేందుకు డ్రోన్స్ స్ప్రేయింగ్ యంత్రాలు ఎంతో ఉపయోగపడతాయని జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన రెండవ జోన్ పరిధిలోని ఎండాడ చెరువులో దోమలు వృద్ధి చెందకుండా మలేరియా లార్వల్ ఆయిల్ (ఎం.ఎల్. ఆయిల్) ను డ్రోన్ల ద్వారా వెదజల్లే ప్రక్రియను, అలాగే సమీపంలో ఉన్న రెడ్యూస్ రిసైకిల్ రియూజ్ (ఆర్.ఆర్.ఆర్) సెంటర్ ను పరిశీలించారు. అనంతరం సమీపంలో ఉన్న త్రిబుల్ ఆర్ సెంటర్ ను పరిశీలించి ప్రజల వినియోగానికి, పిల్లల ఆటవస్తువులకు పనికిరాని వస్తువులతో తయారుచేసిన బొమ్మలు మొదలైనవి ఉండే విధంగా నిర్వహణ చేపట్టాలని జోనల్ కమిషనర్ శైలజ వల్లి ను కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్ డి.వి.రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎ.ఎం.ఒ.హెచ్. సురేష్, టి.పి.ఒ. విశ్వనాద్, పాల్గొన్నారు.

## 'గసభ'లో పంద్రాగస్టు క్రీడా పోటీలు



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 14, ప్రభాతవార్త

గసభ"లో పంద్రాగస్టు క్రీడా పోటీలు మండలంలోని గసభ పంచాయితీ కేంద్రంలోని ఆ పంచాయతీ సర్పంచ్ పాంగి సునీత మాజీ సర్పంచ్ పాంగి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జ్ఞాపిక బహుమతులను అందజేయనున్నట్టు సర్పంచ్ సునీత మాజీ సర్పంచ్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ స్వాబి డొంబుర్ దార్, వార్డుమెంబర్స్ పాంగి సత్యనారాయణ, డొడక రాజు సచివాలయ ఉద్యోగులు అప్పారావు, క్రిష్ణా, గణేష్, లోవరాజు, బలరాం క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆరిల్లోవ టేక్ ప్లాంటేషన్ సందర్శించిన రీసెర్చ్ సెంటర్ రేంజ్ అధికారి దీప్తి

గొలుగొండ ఆగస్టు, 14, ప్రభాతవార్త



నర్సీపట్నం రేంజ్ పరిధిలోగల ఆరిల్లోవ అటవీ ప్రాంతంలో ఉన్న టేక్ ప్లాంటేషన్ను విశాఖపట్నం రీసెర్చ్ సెంటర్ రేంజ్ అధికారిని దీప్తి సందర్శించారు. 2006లో నాటిన టేక్ ప్లాంటేషన్ ఎదుగుదలపై పరిశీలనకు వచ్చినట్లు ఆమె తెలిపారు. అలాగే మరో ప్లాంటేషన్ వేడుమికొండ ప్రాంతంలో పరిశీలిస్తామని రేంజ్ అధికారిని దీప్తి అన్నారు. ఈమె వెంట రీసెర్చ్ సెంటర్ డిఆర్ఓ పార్వతీశం, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూరిబాయ్ పాఠశాల భవనానికి.. అల్లుకుంటున్న పిచ్చి మొక్కలు



గొలుగొండ ఆగస్టు, 14, ప్రభాతవార్త

కస్తూరిబాయ్ పాఠశాల భవనాలకు పిచ్చి మొక్కలు అల్లుకుంటున్నాయి. మొక్కలను తొలగించాలని పిల్లల తల్లిదండ్రులు తెలియజేశారు. పూర్తిగా ఆధునికరించిన భవనాలు కావడంతో నిర్వహణ బాధ్యత ఇలా గాలికి వదిలేయడం తగదని భవనాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.

# మేయర్ పీఠం కూటమిదేనా

విశాఖపట్నం, ఆగస్టు, 14, ప్రభాతవార్త

అధికార తెలుగు దేశం పార్టీ వ్యూహ రచన విశాఖలో కొత్త రూపు దిద్దుకుంది. ఇప్పటికే ఇటీవల జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పదికి పది సీట్లు సంపాదించడంలో వైసీపీ కార్పొరేటర్లనూ మేనేజ్ చేసి తామేమిటో రుజువు చేసుకన్న కూటమి సత్తా ఇంకా ఎవ్వరూ మర్చిపోలేదు. తాజాగా ఒంగోలు మున్సిపాల్టీ లో పరిస్థితి కూడా తారు మారవ్వడం అందరూ చూసారు. అక్కడ మేయరు డిప్యూటీ మేయర్ తో పాటు 17 మంది కార్పొరేటర్లు వైసీపీ నుండి టీడీపీ లో చేరడం అక్కడ వైసీపీకి షాక్ ఇస్తే ఇక్కడ జీవీఎంసీ లో స్ఫూర్తిని నింపింది. రాష్ట్రంలో మొత్తం అంతా వైసీపీ సుడిగాలిలా ప్రభంజనం సృష్టించినా ఒక్క విశాఖలో మాత్రం టీడీపి తన ప్రాభవాన్ని గత సార్వత్రిక ఎన్నికల్లో తాము టీడీపి వైపు నే ఉన్నామని నిరూపించుకున్నారు. నిన్న జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి సంచలనం రేపి తమ ప్రాభవాన్ని నిలుపుకుంది. ఈ ఎన్నికల్లో టీడీపి విజయ ఢంకా మోగించినట్లే జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల లోనూ అంతే విసమయాన్ని కలిగిస్తుందని అందరూ ఎదురుచూస్తే చంద్రబాబు నాయుడు విలువలతో కూడిన రాజకీయాలంటూ ఎమ్మెల్సి ఎన్నికల్లో అభ్యర్థిని నిలుపకుండా మిన్నకున్నారు. ఇదిలా ఉండగా జీవీఎంసీ మేయర్ పీఠం మీద దృష్టి మాత్రం తప్పేమీ కాదని కూటమి వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే టీడీపి కి జన సేన, బిజెపి ల మద్దతు కూడా జోడవ్వడంతో అటు ఎంపి, ఎమ్మెల్యేల బలం ఎక్స్ అఫిషియో సభ్యులు గా ఓట్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో జీవీఎంసీ లో బలం ఇప్పుడు టీడీపి పరంగా బాగుంది. దీనికి తోడు ఇప్పుడు వైసీపీ కార్పొరేటర్లు పెద్ద సంఖ్యలో టీడీపి జన సేన లో చేరారు కూడా. ఈ రెండు పార్టీలు ఒకే కూటమిగా ఉన్నందున మేయర్ పీఠం కదిలిపోయే పరిస్థితి ఏర్పడనుంది. ఇది జరిగితే మేయర్ స్థానం కూడా వైసీపీ వదులుకుని టీడీపి పరం చేయక తప్పదని, అయ్యో పాపం హరి వెంకట కుమారి, గుడ్ లక్ పీలా శ్రీనివాస్ అని పరిశీలకులు బాహాటంగానే చెబుతున్నారు. పాపం వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ తమ కార్పొరేటర్లను కాపాడుకునేందుకు చాల ప్రయత్నం చేసినా మాట వినకుండా ఆయన నిర్వహించిన సమావేశానికి కూడా దుమ్మా కొట్టేసి స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో టిడిపిని గెలిపించేసారు. ఈ కొసమెరుపు లాగే మేయర్ స్థానంలో ఉన్న హరి వెంకట కుమారి పై అవిశ్వాస తీర్మానం పెట్టి ఆమెను డిప్యూటీ మేయర్లతో సహా దించేయడం ఖాయం అని భావిస్తున్నారు. ఇదే జరిగితే మేయర్ స్థానం లో హరి వెంకట కుమారి రోజులు లెక్కపెట్టుకోవడం తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు.

## 'శ్రావణ మాసం' ముసుగులో స్వచ్ఛతలేని బంగారం అమ్మకాలు

అనకాపల్లి, ఆగస్టు, 14, ప్రభాతవార్త



: 'శ్రావణ మాసం' ముసుగులో జిల్లాలో స్వచ్ఛత లేని బంగారం ఆభరణాల అమ్మకాలు జరుగుతున్నాయని కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ ఆరోపించారు. కొన్ని జ్యూయలరీ షాపులు ప్రకటించే రాయితీలు, లక్కీ డ్రా కూపన్ల వంటి ఆకర్షణీయ ప్రకటనల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్, అనకాపల్లి మండల కన్స్యూమర్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 'శ్రావణ మాసం ... బంగారం అమ్మకాల్లో మోసం' పై శనివారం జరిగిన మహిళా సదస్సులో వెంకటరమణ మాట్లాడారు. బిల్లులో బంగారం స్వచ్ఛత, ధర, తూకం ఉండాలన్నారు. వినియోగదారుల బలహీనతలను ఆసరగా తీసుకుని తరుగు, మేకింగ్ ఛార్జీలు పేరుతో వినియోగదారులను మోసగిస్తున్న జ్యూయలరీ షాపుల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొంతమంది బంగారు వ్యాపారులు కేడీఎం (కాడ్మియా) స్వచ్ఛతకు గుర్తింపుగా ప్రచారం చేస్తుంటారని అది వాస్తవం కాదన్నారు. బంగారం విక్రేతల మోసాలు, తూనిక ఖచ్చితత్వం, స్వచ్ఛతలపై అనుమానం ఉంటే బీఐఎస్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో, నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ 1915 నెంబర్‌కు, లీగల్ మెట్రాలజీ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సదస్సులో గ్రంథాలయం మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, ఉపాధ్యక్షులు కర్రి గంగాధర్, మళ్ల సూరిబాబు, శ్రీ జగన్నాథస్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ ఛైర్మన్ దాడి ఈశ్వరరావు, వృత్తి నైపుణ్య శిక్షకులు రాపేటి ప్రేమలత, మళ్ల మౌనిక, గిలకంశెట్టి నాగమణి పాల్గొన్నారు.

## జాతీయ జెండాలు పంపిణీ

పాడేరు, ఆగస్టు, 14, ప్రభాతవార్త



అన్ని ప్రభుత్వ కార్యాలయాలపైన జాతీయ జెండాను ఎగుర వేయాలని ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ అధికారులకు ఆదేశించారు. ఐటిడి ఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశం లో పి ఓ పాల్గొని మాట్లాడారు.అనంతరం ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ అధికారులకు, ఉద్యోగులకు జాతీయ జెండాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి ఎస్ ప్రభాకర్, ఎస్ డి సి వి.వి.ఎస్. శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ డి. వి. ఆర్. ఎం.రాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం.హేమలత, డి. ఆర్.డి. ఏ పి డి.వి.మురళి, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, ఐటిడి ఏ సిబ్బంది తదితరులు పాల్గొని జాతీయ జెండాలను స్వీకరించారు.

## మిద్దె తోటలో దిట్ట బంగారు ఝూన్సీకి నేడు పురస్కారం



- స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలో ప్రతిభా అభినందన
- జీవీఎంసీ కమిషనర్ చే ప్రదానం

విశాఖపట్నం, ఆగస్టు, 14, ప్రభాతవార్త

:రైతునేస్తం పురస్కార గ్రహీత బంగారు ఝూన్సీకి స్వాతంత్ర్య దినోత్సవం రోజున జీవీఎంసీ కమిషనర్ తదితరుల చేతుల మీదుగా జరిగే ప్రతిభా అభినందనకు ఎంపికయ్యారు. మిద్దె తోట, ఆర్గానిక్ పంటల ప్రాచుర్యం, పురోగతిలో అత్యంత కీలక భూమిక పోషిస్తున్న బంగారు ఝూన్సీని భారత స్వాతంత్ర్య దినోత్సవ జీవీఎంసీ వేడుకల్లో అభినందన (ప్రశంస) పత్ర - పురస్కారానికి ఎంపికయ్యారు. మధురవాడ ప్రాంతంలో ప్రారంభించి నగర నలోతేత ప్రాంతాల్లోను మిద్దె తోట ల పెంపకం ప్రయోజనాల పట్ల బహుళ స్థాయి శిక్షణ అవగాహన కార్యక్రమాల్లో మేటీగా దిట్ట గా బంగారు ఝూన్సీని అన్నారు. ఆర్గానిక్ వ్యవసాయంలో అందెవేసిన నిర్వాహకురాలు గా బంగారు ఝూన్సీని జివిఎంసి యంత్రాంగం ఎంపిక చేయడం పట్ల పెద్ద ఎత్తున హర్షం వ్యక్తమవుతోంది. గురువారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ చేతుల మీదుగా బంగారు ఝూన్సీ పురస్కారాన్ని అందుకోనున్నారు. సేంద్రీయ పద్ధతిలో మిద్దెతోటను నిర్వహిస్తూ విప్లవాత్మక విజయాలను సాధించడంతో పాటు అంతర్జాతీయ, జాతీయ స్థాయి బంగారు ఝూన్సీ ప్రయత్నానికి ఇప్పటికే రాష్ట్ర స్థాయి లో స్ఫూర్తినిచ్చిన మేటి గురించి పత్రికలు, ఛానెల్లలో పలు కథనాలు ప్రసారం చేశాయి. ఈ 2024 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా బంగారు ఝూన్సీని పురస్కార గ్రహీతగా జీవీఎంసీ ప్రకటించడం ఎందరో మిద్దె తోట, ఆర్గానిక్ తోటకూరులు, ఆకు కూరలు పండించే వారికి స్ఫూర్తి దాయకమని అత్యధికులు భావిస్తున్నారు.

## ఇంటింటా జెండా ఎగరవేయండి - భారత జాతి సమైక్యతను చాటండి

ముప్పెన్నెల జెండాతో వాడవాడలలో ర్యాలీ చేపట్టిన కూటమి నాయకులు

గూడెం కొత్తవీధి, ఆగస్టు,14, ప్రభాతవార్త



ఇంటింటా జెండా ఎగరవేసి భారత జాతి సమైక్యతను మూడు రంగుల మువ్వెన్నెల జెండా ప్రాముఖ్యతను చాటాలని కూటమి నాయకులు అన్నారు. బుధవారం జీకేవీధి కేంద్రంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా వాడవాడలలో త్రివర్ణ పతాకంతో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయుల ఐక్యంగా ఉండాలని ప్రతి పౌరుడు దేశ సమాఖ్యతను కాపాడాలని భావి తరాల భవితకు దేశభక్తి స్ఫూర్తి ఎంతో అవసరమన్నారు. ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేటి మన స్వేచ్ఛ అంటూ త్యాగమూర్తుల నామస్మరణతో నినాదాలు చేశారు. ఐక్యంగా ఉంటే సమస్త సాధ్యమని దేశభక్తి కలిగి ప్రతి పౌరుడు మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాజాప మండల అధ్యక్షులు వనపల జోగిరాజు, భాజాపార్టీ పార్లమెంట్ కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కిరి ప్రభాకరరావు, తెదేపా మహిళా నాయకురాలు ముక్కలి కళ్యాణి, ఎంపీటీసీ రీమల రాజేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శి చల్లంగి అచ్యుత్, జిల్లా గిరిజన మోర్చా కార్యదర్శి గెమ్మెలి బ్రహ్మ, భాజపా జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాకూరి శేఖర్, నాయకులు మొట్టడం లక్ష్మణ్, ప్రభుత్వ గిరిజన పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సమయపాలన, వృత్తి నైపుణ్యాలు విజయానికి ఎంతో అవసరం

గాజువాక, ఆగస్టు, 14, ప్రభాతవార్త



సమయపాలన, వృత్తి నైపుణ్యాలు విజయానికి ఎంతో అవసరమని ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథక ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ డాక్టర్ సర్వసిద్ధి హరినాథ్ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో బుధవారం నిర్వహించిన నూతన విద్యార్థినిల స్వాగత సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అధ్యక్షత వహించగా, కరస్పాండెంట్ సిస్టర్ గెస్సెల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ కెక్లిన్, అధ్యాపకులు, సీనియర్ విద్యార్థినిలు మాట్లాడారు. అనంతరం నిర్వహించిన వివిధ పోటీలలోని విజేతలకు ప్రిన్సిపాల్ బహుమతులను అందించి అభినందించారు. సమావేశంలో భాగంగా ముఖ్య అతిథి డాక్టర్ సర్వసిద్ధి హరినాథ్ ను అంతా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శించిన ఆహుతులను అలరించాయి.

## పంట నమోదు తోనే రైతులకు అన్ని రాయితీలు వర్తింపు

ఆనందపురం, ఆగస్టు, 14, ప్రభాతవార్త



రైతులు పంట నమోదు(ఈ - క్రాప్) చేసుకుంటేనే అన్ని రకాల రాయితీలను పొందడానికి అవకాశం ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి చెప్పారు. ఆయన ఆనందపురం మండలంలోని రేగానిగూడెం, పెద్దిపాలెం గ్రామాలలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని బుధవారం పరిశీలించారు. ఆయన వెంట వ్యవసాయ అధికారి సంధ్యా రత్నప్రభ, వివిఏ రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

# ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌కి ఉత్తరాంధ్ర గీత సహ కులాల యువజన సంఘం అధ్యక్షుడు ఏకుల వెంకటేష్ గౌడ్ ఘన స్వాగతం

గాజువాక, ఆగస్టు, 14, ప్రభాతవార్త



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మంత్రిగా బుధవారం మొట్ట మొదటిసారిగా విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా విశాఖ విమానాశ్రయంలో ఉత్తరాంధ్ర గీత సహకులాల యువజన సంఘం అధ్యక్షులు ఏకుల వెంకటేష్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. దుస్సాల్వ గజమాలతో వారిని సత్కరించి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. అనంతరం గీత కార్మికుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి సానుకూలంగా స్పందించారని,సమస్యలు పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు వెంకటేష్ గౌడ్ తెలిపారు. స్వాగతం పలికిన వారిలో సంఘ నాయకులు జుత్తుక రాజు,చుక్క గణేష్,పెంట సురేష్,ఎస్ ప్రసాద్,పడాల శ్రీనివాసరావు,వి రామారావు, ఎస్ అప్పారావు తదితరులు ఉన్నారు.

## కిక్ బాక్సింగ్‌లో పతకాలు సాధించిన నర్సీపట్నం క్రీడాకారులు



నర్సీపట్నం ఆగస్టు, 14, ప్రభాతవార్త

కిక్ బాక్సింగ్ పోటీల్లో నర్సీపట్నం క్రీడాకారులు పతకాలు సాధించారు. రాజమండ్రిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2024లో స్థానిక ఆర్పీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన 18 మంది పాల్గనగా 12 మంది క్రీడాకారులు విజయం సాధించి పతకాలు గెలుచుకున్నారు. విజేతలైన క్రీడాకారులకు ఆర్టీవో హెచ్ వి.జయరాం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్పి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ వెలగ నారాయణరావు, వైస్ చైర్మన్ పీవిఎం.నాగజ్యోతి, వ్యవస్థాపకులు ఆర్పి ప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నాగజ్యోతి మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ముఖ్యంగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా ఆత్మ రక్షణ, ధైర్య సాహసాలు అలవడతాయని తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి తదుపరి జరిగే పోటీలలో కూడా పాల్గొని నర్సీపట్నంకి మరెన్నో బహుమతులు తీసుకురావాలని ఆశిస్తూ వారిని ఉత్సాహపరిచారు.

## బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు రకాల పోటీలు

నర్సీపట్నం ఆగస్టు, 14, ప్రభాతవార్త



78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా లయన్స్ క్లబ్ సహకారంతో నర్సీపట్నం బాలోత్సవ కమిటీ అధ్వర్యంలో నర్సీపట్నం వాసవి కళ్యాణ మండపంలో వివిధ పాఠశాలల్లో గల ఎల్ కేజీ నుండి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. వేషధారణ, చిత్రలేఖనం, బృంద గానం, వ్యాసరచన పోటీలలో 500 మంది విద్యార్థుల వరకు పాల్గన్నారు. అనంతరం బాలోత్సవ కమిటీ అధ్యక్షులు డాక్టర్ అధికారి గోపాలరావు విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో పెద్ద ఎత్తున విద్యార్థులకు 32 పోటీలు ఘనంగా నిర్వహించామన్నారు. అదేవిధంగా స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల్లోని విద్యార్థులలోని నైపుణ్యాన్ని సామర్థ్యాన్ని వెలికి తీసే విధంగా బాలోత్సవ కార్యక్రమాలు: నిర్వహించడం కొనసాగిస్తామని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు, సహకరించిన ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ కార్యదర్శి కె. త్రిమూర్తులరెడ్డి, సి.రంగరాజు, శేషగిరిరావు, పి.వి.రమణ వెంకటేశ్వరరావు, విశ్వనాథ ప్రభాకర్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు



నర్సీపట్నం ఆగస్టు, 14, ప్రభాతవార్త

మాదక ద్రవ్యాలను నిరోధించేందుకు, యువతను అందులో భాగస్వామ్యులను చేయాలని ఉద్దేశ్యంతో మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో బుధవారం నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూనియర్, డిగ్రీ విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహిచారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి పఠాన్ సియాజ్ ఖాన్ హాజరై ఈ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం జరిగిన సమావేశంలో జడ్జి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలతో సమానం నాశనం అవుతుందన్నారు. యువత గంజాయి, సిగరెట్ తో మొదలై హెరాయిన్, బ్రౌన్ షుగర్, కొకైన్ వంటి మాదవ ద్రవ్యాలకు అలవాటు పడి కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేస్తూ భవిష్యత్తు చేతులారా పాడుచేసుకుంటున్నారన్నారు. కావున వీటిని దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాజు, ఇతర సిబ్బంది వారిని అభినందించారు.

## గంజాయి పంటను వీడండి - జీవితాలు మెరుగుపరుచుకోండి

చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తే చర్యలు తప్పవు :సీఐ అప్పలనాయుడు,ఎస్ఐ అప్పలసూరి

గూడెం కొత్తవీధి, ఆగస్టు,14, ప్రభాతవార్త



మండలంలో గంజాయి పంట మూలాలు లేకుండా పూర్తిస్థాయి నివారణకు చర్యలు చేపట్టాలని జీకేవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు,సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి అన్నారు.బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళా పోలీసులు సచివాలయ సిబ్బంది మరియు ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అందరూ సమన్వయంతో సహకరించాలన్నారు. గంజాయి పంట నివారణే లక్ష్యంగా తమ శాఖ విధులు నిర్వహిస్తుందని గంజాయి రవాణాకు ప్రైవేట్ వాహన చోదకులు సహకరించొద్దన్నారు.గంజాయి పండించిన రవాణా చేసిన చట్టపరమైన చర్యలు చేపడతామని గంజాయి అనే వ్యసనం ద్వారా జీవితాలు చిన్నాభిన్నమవుతున్నాయని వాటి జోలికి పోవద్దని సూచించారు. ప్రశాంతంగా ఉండే ఏజెన్సీ వాతావరణంలో గంజాయి కారణంగా అల్లర్లు హత్యలు ఎక్కువయ్యాయని అలాంటి వాటిని ప్రోత్సహించడం చట్ట వ్యతిరేకమన్నారు. పంచాయితీ పరిధిలో సచివాలయ సిబ్బంది గంజాయి నిర్మూలనపై అవగాహన కల్పించి సంక్షేమ పథకాల గూర్చి ప్రజలకు వివరించాలన్నారు. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈవోపీఆర్డీ పాపారావు , మహిళా పోలీసులు, అన్ని పంచాయితీల వీఆర్వోలు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 నిధుల పెంపుపై హర్షం వ్యక్తం చేసిన ఎటపాక జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్

ఎటపాక, ఆగస్టు, 14, ప్రభాతవార్త:



ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి అనేకసంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందని అందులో భాగంగా రేపు ఆగస్టు 15 సందర్భంగా ప్రతి పంచాయతీ పరిధిలో కూడా గర్వంగా ఆగస్టు 15 వేడుకలు జరుపుకోవాలని చిన్న పంచాయతీ లకు 10.000 రూపాయలు చొప్పున మేజర్ పంచాయతీ లకు 25.000 రూపాయలు చొప్పున నిధులను సమకూర్చడం జరిగిందని రాష్ట్రంలో ఉన్నటువంటి సర్పంచ్ లు అందరూ కూడా గర్వంగా జండా వందన కార్యక్రమం ఒక పండుగ వాతావరణం లో జరుపుకోవడానికి వీలవుతుందని తెలియజేశారు ఇంకా రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజల ప్రయోజనాల దృష్టిలో పెట్టుకొని మరిన్ని సంస్కరణలు తీసుకొస్తారని ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా మరిన్ని పథకాల చేస్తారని ఈ విధంగా ఆలోచించిన ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు తీసుకొని నిర్ణయం పట్ల జనసేన పార్టీ ఎటపాక మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు

## ఆరోగ్యశ్రీ జిల్లా కో - ఆర్డినేటర్ ఆకస్మిక తనిఖీ

ఆనందపురం, ఆగస్టు, 14, ప్రభాతవార్త



ఆరోగ్యశ్రీ పథకం జిల్లా కో-ఆర్డినేటర్ అప్పారావు ఆనందపురం లో జరుగుతున్న 104 వైద్య శిబిరంను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 104 వాహనం సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు అన్ని సౌకర్యాలు అమలు అవుతున్నాయో లేదో అని పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. రికార్డ్ లను, రోజువారీ నివేదికలును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి షహనాజ్ సాధియ, సామాజిక ఆరోగ్య అధికారి పి. సాంబమూర్తి, ఎం ఎల్ హెచ్ సౌందర్య, ఏఎన్ఎం దేవి పాల్గొన్నారు.

# సమర యోధుల త్యాగాలను సదా స్మరించుకోవాలి

25 వేల అడుగుల జాతీయ పతాక ర్యాలీలో గంటా పిలుపు



విశాఖపట్నం, ఆగస్టు, 14, ప్రభాతవార్త

స్వాతంత్ర్య ఫలాలను అందించిన మహనీయులను స్మరించుకుని నివాళులు అర్పించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సమర యోధుల త్యాగాలను నేటి యువత తెలుసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్టూడెంట్స్ యునైటెడ్ నెట్ వర్క్ ఆధ్వర్యంలో బుధవారం సెంట్రల్ పార్కు సమీపంలోని మహిళా కళాశాల వద్ద 25 వేల అడుగుల భారీ జాతీయ పతాక ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని అందిపుచ్చుకుని జాతీయ సమైక్యతను పెంపొందించే దిశగా స్టూడెంట్స్ యునైటెడ్ నెట్ వర్క్ విద్యార్థులతో జాతీయ పతాక ర్యాలీ నిర్వహించడం అభినందించదగ్గ విషయమని చెప్పారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశ జాతీయ పతాకాన్ని రూప కల్పన చేసే అవకాశం తెలుగు వారైన పింగళి వెంకయ్యకు రావడం తెలుగు వారందరికీ గర్వ కారణమన్నారు. పతాకంపై ఉండే కాషాయం త్యాగానికి, స్వచ్ఛతకు, తెలుపు సత్యానికి, శాంతికి, ఆకుపచ్చ ప్రకృతికి చిహ్నాలు కాగా, 24 ఆకులున్న అశోక చక్రం ధర్మ పాలనకు ప్రతిబింబమని పేర్కొన్నారు. జెండా ఊంఛ రహే హమారా పేరుతో చేపట్టిన ర్యాలీకి ముందు జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య ఫోటోకు గంటా శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాం, చిక్కాల విజయ్ బాబు, స్టూడెంట్స్ యునైటెడ్ నెట్ వర్క్ అధ్యక్షుడు బసవ కృష్ణమూర్తి, సుంకరి రమణమూర్తి, విశ్రాంత పోలీస్ అధికారి సి.మురళి నాయుడు, సన్ స్కూల్ డైరక్టర్ కె.శ్రీనివాస్, బీజేపీ నాయకుడు కొప్పుల రాంజీ, రాజగిరి విఠల్, ట్రాఫిక్ ఏసీపీ ఎస్.వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో హర్‌ఘర్ తిరంగా భారీ ర్యాలీ

రాజవొమ్మంగి, అగష్టు 14, ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదేశాలతో రాజవొమ్మంగి మండల కేంద్రంలో బుధవారం మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీని నిర్వహించారు. రాజవొమ్మంగి జెడ్పి ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులతో భారీ ర్యాలీ జరిగింది. గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరాలనే ప్రధానమంత్రి పిలుపు నిచ్చారని సూరిబాబు అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కన్వీనర్ వి.భారతి, ప్రధాన కార్యదర్శి చిల్లా శ్రీనివాస్, మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు ఈక చిన్న నాగరాజు, నేతల అచ్చారావు, బొరగా రామకృష్ణ, చోడి శివకృష్ణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

## పథకాల అమలు కోసం ప్రజల పక్షాన పోరాడుదాం : ఎంపిపి గోము వెంకటలక్ష్మి



రాజవొమ్మంగి, అగష్టు 14, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అమలులోకి రావడానికి ప్రకటించిన పథకాలు అమలు కోసం ప్రజలు పక్షాన నిలబడి పోరాడుదామని యంపిపి గోము వెంకటలక్ష్మి ప్రజాప్రతినిధులతో అన్నారు. పించన్లు పెంపుదల ఒక్కటే అమలు చేసారన్నారు. ఉపాధిహామీ పథకంలో మంజూరైన రోడ్లు, జలజీవన్ మిషను ద్వారా చేయాల్సిన త్రాగునీటి పథకాలు, పైపు లైన్లు పనులను ప్రారంభించాలన్నారు. జెడ్డంగి.. చిన్నయ్యపాలెం, సింగంపల్లి రహదారి పనులు కూడా మొదలు పెట్టాలని ఎంపిపి అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజాప్రతినిధులను తెలపాలన్నారు. అందరూ కలిసి ఉంటే ఎవరూ అసత్య ప్రచారాలను చేయరని ప్రజాప్రతినిధులతో ఆమె అన్నారు. మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, వైస్ ఎంపిపిలు చప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు,యంపిటిసిలు సుంద్రు లోవలక్ష్మి, ఆవుగడ్డ నిర్మలాదేవి, కోసూరి చిన్నాలమ్మ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, ఆగూరి సుబ్బలక్ష్మి, చీడి శివ, మిరియాల గణిలక్ష్మి, మిరియాల సత్యవతి, కించు వెంకటలక్ష్మి, బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, కూంట్రు కాంతం, తొంటా ఆదిరాజు, వైసిపి నేతలు దాట్ల వెంకటేష్‌రాజు, జుర్రా జాన్‌బాబు,కనిగిరి దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకటరమణ, కనిగిరి వీరబాబు, కూంట్రు అర్జున్ పాల్గొన్నారు.

## ఎట్టకేలకు రేవళ్లలో పాఠశాల పునప్రారంభం

జిసిసి మాజీచైర్మన్ 'ఎంవివి'ని సన్మానించిన తల్లిదండ్రులు

కొయ్యూరు, ఆగస్టు14, ప్రభాతవార్త



విద్యార్థుల తల్లిదండ్రుల చేసుకున్న ఎన్నో అభ్యర్థనలు, స్థానికగ్రామపెద్దలు విన్న వించుకున్న విన్నపాలు, రాజకీయనేతలు చేసిన ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. మండలంలోని రేవళ్ల గ్రామానికి ప్రాథమికపాఠశాల మంజూరైంది. దీనితో డిఈవో ఆదేశాల మేరకు ఎంఇఒ రాంబాబు బుధవారం జిసిసిమాజీచైర్మన్ ఎంవివి ప్రసాద్, స్థానికసర్పంచ్ జనుమూరి వెంకటలక్ష్మి, కొయ్యూరు, రాజేంద్రపాలెం సర్పంచులు మాకాడబాలరాజు, పీటాసింహాచలం. గ్రామపెద్దలు మట్టపర్తి అప్పల రాజు, బేతాళ అప్పారావు, చవాకులస్వామి, కొలికెలశ్యాంబాబు, సచివాలయ సిబ్బంది, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు సమక్షంలో 56మంది విద్యార్థులతో పాఠశాలను పునప్రారంభించారు. గ్రామంలో ఇకపాఠశాల ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతుందని ఎంఇఒ రాంబాబు తెలిపారు. గ్రామంలో ఎట్టకేలకు పాఠశాల పునప్రారంభం కావడంపట్ల తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తంచేస్తూ, కృషిచేసిన జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్‌తోపాటు పలువురిని దుశ్శాలువాలు కప్పి సన్మానిం చారు. కాగా పాఠశాల పునప్రారంభానికి విద్యాశాఖమంత్రి లోకేష్, గిరిజనశాఖమంత్రి గుమ్మడిసంధ్యారాణి తీసుకున్న చర్యలే కారణమని, గ్రామస్థులు చందాలతో ప్రస్తుతభవనానికి మరమ్మతులు చేయించుకున్నారని, త్వరలో పాఠశాలకు పక్కాభవనం కూడా మంజూరుకు మంత్రులు హామీఇచ్చారని జిసిసిమాజీచైర్మన్ ఎంవివి ప్రసాద్ తెలిపారు. కాగా పాఠశాల పునప్రారంభంతో గ్రామంలో పండగవాతావరణం చోటుచేసుకుంది. మాకాడబూర్గులయ్య, శరభయ్య, గాలిరాజు తదితరులు పాల్గొన్నారు.

## 56 హెక్టార్లులో పక్వదశలో టేకువనాలు : సబ్‌డిఎఫ్ఓ

రాజవొమ్మంగి, అగష్టు 14, ప్రభాతవార్త

అడ్డతీగల సబ్ డివిజన్‌లో గల మూడు రేంజ్‌లు పరిధిలో 56 హెక్టార్లులో టేకువనాలు పక్వదశలో ఉన్నాయని సబ్‌డిఎఫ్ఓ రామారావు అన్నారు. బుధవారం తిమ్మాపురం బీట్ వీరభద్రపురం ప్లాంటేషన్ పరిధిలో మూడు హెక్టార్లులో టేకువనాలు పెంపుదల పనులను సబ్‌డిఎఫ్ఓ పరిశీలించారు. అనంతరం రాజవొమ్మంగి రేంజ్ కార్యాలయంలో ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ పోక్స్‌పేట, అడ్డతీగల, రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో గల అటవీప్రాంతంలో 1963 సం.లో 56 హెక్టార్లలో టేకువనాలను పెంపుదలను చేపట్టడం జరిగిందన్నారు. గత ఏడాది టేకు వనాలను నరికి వేలం కేంద్రాలకు తరలించాల్సి ఉందని రామారావు అన్నారు. వన్యప్రాణులు సంరక్షణపై ప్రత్యేకదృష్టిని సారించామన్నారు. అటవీశాఖ నిబంధనల ప్రకారం పొలాల్లో పెంచుకున్న టేకు, ఎర్రచందనం, తొలగించడానికి అనుమతులు లేకుండా ఆపనులను చేయవద్దని అన్నారు. ఇటీవల గంగవరం మండలంలో ఓ రైతు తనపొలంలో 1,150 ఎర్రచందనం చెట్లును పెంచుకోగా, వాటిలో 18 చెట్లు వంగిపోవడంతో అనుమతులు లేకుండా వాటిని నరికి సైజులు చేసుకోవడం జరిగిందన్నారు.

## గ్రామపంచాయితీల అభివృద్ధి ప్రణాళిక తయారీలపై శిక్షణ

రాజవొమ్మంగి, అగష్టు 14, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు మూడో రోజు శిక్షణా కార్యక్రమం కోర్స్ డైరక్టర్ లోకుల యాదగిరేశ్వరరావు అధ్యక్షతన ఇఓపిఆర్డీ శ్రీనివాస సుబ్ర మణ్యం ఆద్వర్యంలో నిర్వహించారు. పంచాయతీలకు అవసరమయిన పనులను గుర్తించడం, ఆర్థిక వనరులను సమకూర్చుకునే పద్ధతులపై యంఓటిలు కోటేశ్వరరావు, రాంబాబు, పావని వివరించారు. 15వ ఫైనాన్స్ నిధుల వినియోగంపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళిక తయారీ అనే అంశంపై విశదీకరించారు. యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వర రావు, పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## రూ.5లక్షల విలువైన గంజాయి పట్టివేత

ఐదుగురు వ్యక్తుల అరెస్టు -ఆటో-రెండు ద్విచక్రవాహనాలు సీజ్

చింతూరు ఆగష్టు14 ప్రభాతవార్త

చింతూరు ,మోతుగూడెం పోలీసులకు రెండు వెర్వేరు కేసుల్లో రూ॥5లక్షల విలువైన గంజాయి పట్టుబడగా ,గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి గంజాయితో బాటు ఒక ఆటో రెండు ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు.దాంతో చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా బుధవారం తన క్యాంపు కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి రవాణా నిర్మూలనే లక్ష్యంగా జిల్లా యస్.పి.అమిత్‌బర్దన్ ఆదేశాల మేరకు 100రోజుల కార్యచరణను చేపట్టా మని, అందులో భాగంగా గంజాయి రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించటానికి నిఘాను పెంచటం, వాహనాల తనిఖిలు ముమ్మరంగా చేపడుతున్నామని,అందులో భాగంగా మంగళవారం మోతుగూడెం పోలీసు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖిలో 100కేజిల గంజాయిని తరలిస్తుండగా మజ్జి గన్ను,కొయిలంగి ధనరాజు అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశామని,వీరికి పైలెట్‌గా వ్యవహరించిన మజ్జి కృపానందం తప్పించుకున్నాడని, కేసు విచారణలో ఖమ్మంకు చెందిన కుమార్ అనే వ్యక్తికి ఇవ్వటానికి గంజాయిని తరలిస్తున్నట్టు నిందితులు తెలిపారని ఆయన తెలిపారు.చింతూరు పోలీసులు వాహనాల తనిఖి చేయగా రెండు ద్విచక్రవాహనాలతపై వచ్చిన అస్సాం యువకులను తనిఖి చేయగా వారి వద్ద నాలుగు కేజిల గంజాయి పట్టుబడిందని,రెండు బైకులు సీజ్ చేశామని,వారి పేర్లు ధృబజ్యోతి కొన్వార్,మణేశ్వర్ నాగ్జారి,గోబిన్ బోనియాగా గుర్తించామని తెలిపారు. మోతుగూడెం యస్.ఐ.గోపాల్,చింతూరు సిఐ గజేంద్రను ఆయన అభినందించారు.



## ఎమ్మెల్సీగా బొత్స ఏకగ్రీవం

విశాఖపట్నం ఆగష్టు 14 , ప్రభాతవార్త

విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగ్రీవమైంది. వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా స్వతంత్ర అభ్యర్థి షఫి తన నామినేషన్ ఉపసంహరించు కోవడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. దీంతో వైసిపి అభ్యర్థి బొత్స పేరు రిట్నంగ్ అధికారి ఈ నెల 16న అధికారికంగా ప్రకటించనున్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల బరి నుంచి అధికార టీడీపీ పోటీకి దూరంగా ఉన్నట్లు ఇప్పటికే ప్రకటించారు.

## అన్న క్యాంటిన్ భోజనం ఐదు రూపాయలకే



- మంత్రి సంధ్యారాణి

సాలూరు, ఆగస్టు 14 ప్రభాతవార్త :

సాలూరు పట్టణ తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మహిళ శిశు, గిరిజన సంక్షేమ మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా అన్న క్యాంటీన్ శంకుస్థాపన చేశారు. బుధవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అన్న క్యాంటీన్ శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని ఎందు కంటే పేద వారి ఆకలి తీర్చే మహోత్తర కార్యక్రమమని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం పేదవారి కడుపుకొడుతూ అన్న క్యాంటీన్ లేకుండా చేసిందని టీడీపీ ప్రభుత్వం వచ్చి రెండు నెలల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్న క్యాంటీన్లు ప్రారంభించి ఐదు రూపాయలకే భోజనం పేదవరాఇకి అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అలాగే అన్న క్యాంటీన్ భోజన నిర్వహణ కోసం తనవంతుగా మంత్రి సంధ్యారాణి ఐదు లక్షలు విరాళం ప్రకటించారు. అంతేకాకుండా పుట్టినరోజు, పెళ్ళిరోజు వివిధ కార్యక్రమంలో భాగంగా అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు భోజనం పెట్టొవచ్చని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది చిట్టి, తహశీల్దార్ ఎన్వి రమణ, కమిషనర్ పి.పి.వాణి, ఇంకా టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేసీగా బాధ్యతలు స్వీకరించిన సేతు మాధవన్

విజయనగరం, ఆగస్టు 14 ప్రభాతవార్త ప్రతినిధి :



జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఎస్.సేతు మాధవన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ జాయింట్ కలెక్టర్‌గా పని చేసిన కార్తీక్ నెల్లూరు జెసిగా బదిలీపై వెళ్ళారు. ఆయన స్థానంలో సేతు మాధవన్ జేసీగా బాధ్యతలు స్వీకరించారు. అంతకు మునుపు ఆయన పార్వతీపురం ఐటిడిఎ పిఓగా పని చేస్తూ జిల్లాకు బదిలీపై వచ్చారు.

## 150 అడుగుల జాతీయ జెండాతో హర్‌ఘర్ తిరంగ ర్యాలీ



బొబ్బిలి, ఆగస్టు14, ప్రభాతవార్త :

దేశ ప్రజలకు స్ఫూర్తిని ,గుర్తింపును ఇచ్చేది జాతీయ జెండానేనని ప్రతి భారతీయుడు జాతీయ జెండాని గౌరవించడం మఖ్యభాద్యతని బొబ్బిలి రెవిన్యూ డివిజనల్ అధికారిణి సాయి శ్రీ కొనియాడారు. బుధవారం కారుణ్య పౌండేషన్, రోటరీక్లబ్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆసంస్థల చైర్మన్ జేసీరాజు ఆధ్వర్యంలో స్వాతంత్రస్ఫూర్తిని చాటివిధంగా 150 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఆర్‌డిఓ సాయిశ్రీ, మున్సిపల్‌కీమనర్ రామలక్ష్మి, గెంబలి శ్రీనివాసరావు, రౌతురామమూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్ధులు జాతీయ జండా పట్టణంలో పలువీదులు గుండా జండాతో ర్యాలీ చేసి భారతీయుని గౌరవాన్ని పట్టణ ప్రజలకు తెలియజేసాం ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, శ్రీనివాసన్, రామ కృష్ణ, ఎస్ హరి, ఏఎస్సైఐ ఆదిత్య త్రినాధ, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సహారా బాధితులకు వెంటనే న్యాయం చేయాలి

శృంగవరపుకోట, ఆగస్టు 14 ప్రభాతవార్త :



సహర బాధితులకు వెంటనే న్యాయం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మినేని సూర్యనారాయణ తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో సహరా ఏజెంట్లు, సభ్యులు కలిసి సహరా కార్యాలయం నుంచి జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ మెచ్యూర్ టైం అయిపోయిన బాండ్లకు డబ్బులు వెంటనే చెల్లించాలని బాండ్లు రీరెవెన్యూవల్ పేరుతో సహకార యాజమాన్యం ఖాతాదారులను మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తక్షణమే సహర బాదితులకు న్యాయం చేసి దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ నాయకులు మద్దిల రమణ, సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓకు అభినందనలు తెలిపిన సిబ్బంది



గరుగుబిల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త :

మండల పరిషత్ అధికారిగా జి.పైడితల్లి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎంపిడిఒగా పనిచేసిన పైడితల్లి శ్రీకాకుళం జిల్లాకు బదిలీపై వెళ్ళారు. ఎన్నికల సమయంలో ఇతర జిల్లాలకు బదిలీ అయిన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తిరిగి సొంత జిల్లాలకు వెళ్ళేందుకు వీలుగా ప్రభుత్వం జివో విడుదల చేయడంతో గతంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పని చేసిన పైడితల్లి బాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నాలి అర్జునరవు, రవిరాంప్రసాద్, కులశేఖర్, ప్రవీణ్‌కుమార్, కృష్ణప్రసాద్, శ్రీకాంత్ నిర్మల తదితరులు ఎంపిడిఒ పైడితల్లికి అభినందనలు తెలిపారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులు

కురుపాం, ఆగస్టు 14 ప్రభాతవార్త :



కురుపాంలో వాహనాలు ముమ్మరంగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయం సమీపంలో ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు కురుపాం ఎస్ఐ షణ్ముకిరావు ఆధ్వర్యంలో దొర, కానిస్టేబుల్ అశోక్, భద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఫిర్యాదుపై విచారణ



మెంటాడ, ఆగస్టు 14 ప్రభాతవార్త :

మండలంలోని చింతాడవలస పంచాయతీ ఫీల్ట్ అసిస్టెంట్ గేదెల రామునాయుడు చింతవాని చెరువులో జరిగిన ఉపాధి హామీ పనుల విషయంలో పలువురు మరణించిన వారి పేరు నగదును స్వాహా చేశారని అలాగే ఉద్దేశ్యపూర్వకంగా పలువురికి రెండేసి జాబ్ కార్డులు మంజూరు చేశారని గ్రామాని చెందిన గేదెల వేఖట్, చింత పైడితల్లి అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఏడిఏ అరుణకుమారి గ్రామంలోని రామ మందిరం వద్ద బహిరంగ విచారణ జరిపారు. పలువురు వద్ద నుంచి ఫిర్యాదులను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపివో చిన్నప్పయ్య, పంచాయతీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు వందల అడుగుల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ

చీపురుపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త :



భారతీయ జనతా యువమోర్చ ఆధ్వర్యంలో బుధవారం చీపురుపల్లిలో 78వ స్వాంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘన స్వాగతం పలుకుతూ భారతీయ జనతాపార్టీ చీపురుపల్లి నియోజకవర్గ కో కన్వీనర్ మన్నపురి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బారీ ర్యాలీ నిర్వహించారు. చీపురుపల్లి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుంచి చీపురుపల్లి కాంప్లెక్స్ మూడు రోడ్ల కూడలి వరకు ఐదు వందల అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించి జాతీయ విశిష్టతన చాటిచెప్పారు. ఈ సందర్భంగా మన్నెపూరి శ్రీనివాస్ మాట్లాడుతూ 1857 ఇపాయిల తిరుగుబాటు నాయకుడు మంగళపాండే నుంచి మొదలుకొని 1947వరకు ఈ దేశం స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన తెలుగు బిడ్డ అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, అష్మతుల్లా ఖాన్, చంద్రశేఖర్ అజాద్, సుభాష్‌చంద్రబోస్, మదన్‌లాల్ దిండా లాంటి అనేక మంది పోరాట యోధులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించారు. కాబట్టి వారిని గుర్తు చేసుకోవడం భారత పౌరుడిగా మనందరి బాద్యత అని తెలియజేశారు. బిజెపి యువమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒరిగంటి మాధవరావు మాట్లాడుతూ ప్రజలంతా ప్రదామంత్రి నరేంద్రమోదీ పిలుపును అందిపుచ్చుకుని ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని, దేశం కోసం ప్రాణాలను అర్పించిన మన స్వాతంత్ర్య నాయకులకు నివాళులర్పిస్తూ గుర్తు చేసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి రాజేష్‌వర్మ, నెల్లిమర్ల నియోజకవర్గ కన్వీనర్ బూర్లె శ్రీధర్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కన్వీనర్ కృష్ణ తదతరులు పాల్గొన్నారు.

## దేనూరిగెడ్డ వరద ఉధృతికి ముంపులో వరినాట్లు



గరుగుబిల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త :

తుఫాన్ కారణంగా మంగళవారం సాయం కాలం కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలో రావుపల్లి గ్రామంలోని దేసూరిగెడ్డలో వరద ఉధృతి అధికమైంది. దీంతో గడిచిన కొద్ది రోజుల క్రితం వరి ఉభాలు చేపట్టిన పంట పొలాలు నీటి ముంపులో ఉన్నాయి. అదేవిధంగా మరికొంత మంది రైతులు వేసిన వరి ఎదలు నీటి ముంపులోని ఉండటంతో ఎందుకు పనికి రాకుండా పోతాయని అననదాతాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రావుపల్లి గ్రామంలో దేసూరిగెడ్డ వరద ఉధృతి దాదాపు 150 ఎకరాల మేర వరి ఎదలతో పాటు ఇటీవల ఉభాలు చపట్టిన పంట పొలాలు నీటి ముంపులో ఉండటంతో ఎందుకు పనికిరాకుండా కుళ్ళిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల్లో మంగళవారం కురిసిన భారీ వర్షానికిపై నుంచి నీరు అధికంగా రావడంతో దేసూరిగెడ్డ పొంగి ప్రవహిస్తూ ఉంటటతో పంట పొలాలు నీటి ముంపునకు గురయ్యాయి. నీటి ముంపులో ఉన్న పంట పొలాలకు తగు సూచనలు సలహాలు ఇచ్చేందుకు కనీసం వ్యవసాయ శాఖాధికారులు జాడలేదని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం వరి పంటలు నీటి ముంపులో ఉంటంతో ఏం చేయాలో అర్ధం కావడం లేదని, నీటి ముంపులో ఉన్న వరి పంటలు పాడైతే మళ్ళీ కొత్తగా వేసేందుకు వరి విత్తనాలు లేవని పేర్కొంటున్నారు. నీటి ముంపులో రెండు మూజులులు ఉంటే వరి ఉభాలు ఎందుకు మరి పనికి రావని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబందిత వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు పట్టించుకుని నీటి ముంపులో ఉన్న వరి పంటలను పరిశీలించి ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## తుమ్మికాపల్లి అంగన్‌వాడీ బోధకురాలిపై ఫిర్యాదు

గజపతినగరం, ఆగస్టు 14 ప్రభాతవార్త :



మండలంలోని తుమ్మికాపల్లి అంగన్‌వాడీ కేంద్రం బుధవారం మద్యాహ్నం రెండు గంటలకే మూసివేశారని, అందువల్ల కేంద్రం బోధకురాలిపై చర్యలు చేపట్టాలని ఆ గ్రామానికి చెందిన మండల సూర్యనారాయణ,జి.సీతంనాయుడు ఐసిడిఎస్ ఇన్‌చార్జ్ పిఓ శకుంతలకు బుధవారం కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రతులను ఇక్కడి విలేకర్లకు అందజేశారు. ఈ విషయంపై సిడిపిఓను విలేకర్లు వివరణ కోరగా తుమ్మికాపల్లి కేంద్రం మూసివతేకు సంబంధించి తనకు ఫిర్యాదు అందిందని, తాను ప్రస్తుతం జిల్లా కేంద్రం విజయనగరంలో గురువారం జరుగునున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల విధుల్లో ఉన్నానని తెలిపారు. ఈ ఫిర్యాదుపై విచారణ చేసి వాస్తవాలు తెలుసుకుంటానని ఆమె స్పష్టం చేశారు. ఆరోపణలు వాస్తవమైతే చర్యలు చేపడతామని తెలిపారు.

## తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలి



గరివిడి, ఆగస్టు 14 ప్రభాతవార్త :

సాగులో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే దిశగా రైతుల ఆలోచన చేయాలని వ్యవసాయ సిబ్బంది సూచనలు పాటించాలని వ్యవసాయ అధికారులు కోరారు. చీపురుపల్లి ఏడిఏ ఎస్.కోటేశ్వరరావు, గరివిడి మండల వ్యవసాయ అధికారి వై.శైలజ ఆధ్వర్యంలో మండలంలోని గెడ్డపువలస గ్రామంలో బుధవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కోటేశ్వర రావు, శైలజలు మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలు కావాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలన్నారు. పొలంబడి కార్యరకమంలో భాగంగా పలు పంటలకు సంబందించి సహజ సిద్ధమైన ఎరువులు తయారీ ప్రకృతి పంటలు తదితర అనేక అంశాలను అధికారులు రైతులకు వివరించారు. ఆర్.ఎస్.కె సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్యంపై శిక్షణ

దత్తిరాజేరు, ఆగస్టు 14 ప్రభాతవార్త :



దత్తిరాజేరు గ్రామ పంచాయతీలు అభివృద్ధి కోసం పారిశుద్ధ్యంపై సర్పంచ్‌లకు కార్యదర్శులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఎంపిడివో సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం సర్పంచ్‌లు శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రణాళికలు సిద్ధం చేయాలని కార్యదర్శులకు తెలిపారు. గ్రామాల్లో శానిటేషన్ పనులు చేపట్టాలని కోరారు. గ్రామ సభ గ్రామ కార్యాచరణ ప్రణాళిక సమావేశాలు ఆర్థిక వనరుల పన్నుల సమీకరణ తాగునీరు రోడ్డు నిర్మాణం తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం పంచాయతీ అధికారి వాణిశ్రీ ఏఒ శివాజీ శిక్షణా కార్యదర్శులు శివరామకృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

## శ్రీనివాస్ ట్రేడర్స్ రైస్ మిల్లుపై విజిలెన్స్ దాడులు



భారీగా పట్టుబడిన పిడిఎస్ బియ్యం

గజపతినగరం, ఆగస్టు 14 ప్రభాతవార్త :

గజపతినగరం పట్టణంలోని జాతీయ రహదారి పక్కన గల శ్రీవాసవి ట్రేడర్స్ రైస్‌మిల్లుపై విజిలెన్స్ అధికారులు బుధవారం మెరుపుదాడులు చేశారు. విజిలెన్స్ సర్కిల్ ఇనస్పెక్టర్ సింహాచలం అధ్వర్యంలో సిబ్బంది పక్కా సమాచారంతో దాడి చేయడంతో భారీగా పిడిఎస్ బియ్యం పట్టుబడ్డాయి. రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ చేసిన ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు 480 బస్తాలు బియ్యం పట్టుకుని సీజ్ చేసి, ప్రభుత్వ ఎఫ్‌సిఐ గోడౌన్‌కు తరలించారు. ఈమేరకు మిల్లు యజమానిపై కేసు నమోదు చేశారు. ప్రజలకు పంపిణీ చేయాల్సిన పిడిఎస్ బియ్యం నిల్వలు మిల్లులో దొరకడంపై అధికారులు అవాక్కయ్యారు.

## ముగిసిన సర్పంచ్‌ల శిక్షణా కార్యక్రమం

బొబ్బిలి, ఆగస్టు 14 ప్రభాతవార్త :



స్థానిక మండల కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి ఆద్వర్యంలో సర్పంచ్‌లకు శిక్షణా కార్యక్రమం మూడవ రోజు ముగిసింది.గ్రామాలను అభివృద్దిలో పధంలో నడపాలంటే సర్పంచ్ ప్రధాన భూమిక వహించాలని ఎంపిడిఓ రవికుమార్ తెలియజేసారు.మూడవ రోజు కోర్స్‌డైరెక్టర్ ఎడిషనల్ డైరెక్టర్, ఎన్ఐ ఆర్‌డిపి నాగరాజు తొ నేడు కార్యక్రమం ముగించామని అన్నారు.ఈయన తోపాటు సర్పంచ్‌లు గొర్లె ఈశ్వరప్రాదు, నువ్వల మాదవ రావు తదిరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాల నిర్వహణ గొప్ప సామాజిక సేవ



- ఎమ్మెల్యే లోకం నాగమాధవి

నెల్లిమర్ల, ఆగస్టు 14 ప్రభాతవార్త :

రక్తదాన శిబిరాల నిర్వహణ గొప్ప సామాజిక సేవ అని ఎంఎల్ఎ లోకం నాగమాధవి అన్నారు. పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా జనసేన గల్ఫ్ దేశాల కన్వీనర్ చందక రామదాస్ సూచనల మేరకు నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో నల్లి రాజు, నల్లి సాయి సోదరులు బుధవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంఎల్ఎ నాగమాధవి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం మంచి సాంప్రదాయమన్నారు. శిబిరాన్ని నిర్వహించిన నల్లి రాజు, సాయి సోదరులను ఆమె దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. అలాగే స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. గురువారం జరుగునున్న స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని అన్నారు. గ్రామస్తులు, యువకులు ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. అంతకు ముందు బూరాడపేట గ్రామంలో ఎంఎల్ఎ లోకం నాగమాధవి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమాల్లో గల్ఫ్‌దేశాల జనసేన కన్వీనర్ రామదాసు, రత్నంలతో పాటు నగరపంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, టిడిపి మండల కమిటి అద్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్,జనసేన నాయకులు ఎం.ఎం.నాయుడు,మద్దిల అప్పన్న, నల్లి శేఖర్, తుమ్ము వెంకటరమణ,రవ్వా నాని,టిడిపి పార్టీ నాయకులు అవనాపు సత్యనారాయణ,కింతాడ కళావతి, కాళ్ల సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు రక్తసేకరణ చేశారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## సూపర్ లగ్జరీ, ఎక్స్‌ప్రెస్ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే

విజయనగరం, ఆగస్టు 14 ప్రభాతవార్త ప్రతినిధి :



స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో బుధవారం విజయనగరం-విజయవాడ మధ్య సూపర్ లగ్జరీ, విజయనగరం-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ బస్సులను ఎమ్మెల్యే అదితి గజపతి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెలలో కూడా ఈ విధంగా రెండు నూతన బస్సులను ప్రారంభించామని, నేడు మరో రెండు బస్సులను ప్రారంభించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పుడూ పురోగతి వైపే పయనిస్తుందన్నారు. ప్రజలకు సౌకర్యాలు కల్పించడం, పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

పోలీసు ప్రతిష్ట పెంచే విధంగా

## పోలీసు అధికారులు, సిబ్బంది వ్యవహరించాలి



విజయనగరం, ఆగస్టు 14 ప్రభాతవార్త ప్రతినిధి :

విశాఖ రేంజ్ డిఐజిగా బాధ్యతలు చేపట్టిన తరువాత గోపినాద్ జట్టీ విజయనగరం జిల్లాకు ఆగస్టు 14వ తేదీన వచ్చారు. జిల్లా ఎస్పీ వకుల్ సిందల్, ఐదవబెటాలియన్ కమాండెంట్ మల్లికా గార్గ్, ఇతర పోలీసు అధికారులు డిఐజి గోపినాద్ జట్టికి పుష్పగుచ్ఛాలను అందజేసి, సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం డిఐజి గోపినాద్ జట్జి విజయనగరం జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులతో సమావేశమై, పోలీసుశాఖ ప్రతిష్టను పెంచేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది వ్యవహరించాల్సి న తీరు, నిర్వహించాల్సి న విధులు పట్ల దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం డిఐజి గోపినాద్ జట్టి మాట్లాడుతూ హోంగార్డు నుంచి ఐపిఎస్ అధికారుల వరకు ఎంతో శ్రమించి పోలీసుశాఖ ప్రతిష్టను ఇనుమడింప జేసి దేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పేరును తీసుకుని వచ్చారని, ఈ ప్రతిష్టను మరింతగా పెంచేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది సత్ప్రర్తనతో మెలగాలన్నారు. పోలీసు స్టేషన్‌కు న్యాయం కోసం వచ్చే నిరుపేదలు, మహిళలు, వృద్దులు పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని వారికి అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను శ్రద్ధతో విని, న్యాయం చేసేందుకు చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ జిల్లాలో నమోదవుతున్న నేరాల తీరును, శాంతి భద్రతలను వాటి పరిరక్షణకు జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న చర్యలను డిఐజికి వివరించారు. అదేవిధంగా జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు వినియోగించే వారిపై జిల్లా పోలీసులు చేపడుతున్న చర్యలను తెలిపారు. గంజాయి అక్రమ రవాణ నియంత్రణపై ఇతర రాష్ట్రాల నుంచి జిల్లా మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్ళే ఏడు మార్గాలను గుర్తించి, ఆయా మార్గాల్లో ఐదు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు ఆకస్మికంగా వేర్వేరు చోట వేర్వేరు సమయాల్లో డైనమిక్ వాహన తనిఖీలను చేపడుతున్నట్లు వివరించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

విజయనగరం, ఆగస్టు 14 ప్రభాతవార్త ప్రతినిధి :



పోలీస్‌పేరేడ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వ హించే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ ఆదేశించారు. పేరేడ్ గ్రౌండ్లో వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లును ఆయన బుధవారం సాయంత్రం పరిశీలించారు. కార్యక్రమం నిర్వహణపైనా, అతిధులు, అధికారులు పాత్రికేయులు, సందర్శకుల కోసం చేస్తున్న ఏర్పాట్లపై సమీక్షించారు. పలు సూచనలు చేశారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది రాకుండా ప్రణాళిక బద్దంగా వేడుకలను నిర్వహించాలని ఆదేశించారు.

## అన్న క్యాంటీన్ స్థల వివాదంపై నిజం లేదు : యువరాజు



సాలూరు, ఆగస్టు 14 ప్రభాతవార్త :

పట్టణ తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అన్న క్యాంటీన్ నిర్మాణానికి నిర్దేశించిన స్థలంపై వివాదం హైకోర్టులో స్టేటస్కో ఉత్తర్వులు ఉన్నట్లు జమిందార్ కుటుం బానికి చెందిన వ్యక్తినని చెప్పుకుంటున్న పిబి శ్రీనివాస్ చేసిన ఆరోపణలో నిజం లేదని జమిందార్ కుటుంబానికి చెందిన యువరాజు విక్రమ చంద్ర సన్యాసిరాజు స్పష్టం చేశారు. బుధవారం అన్న క్యాంటీన్ శంకుస్థాపనకు హాజరైన యువ రాజు మీడియాతో మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చడానికి ఈ స్థలంలో అన్న క్యాంటీన్ నిర్మించ డానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. మాకుటుంబానికి చెందిన వ్యక్తినని ఎవరైనా దీనికి అడ్డుతగిలితే వారిపై చట్టపరమైన చర్యలు కేసులు పెడతామని హెచ్చరించారు.

## రసాయనిక ఎరువులకు స్వస్తి పలకాలి

పాచిపెంట, ఆగస్టు 14 ప్రభాతవార్త :



పంటలు పండించడానికి ప్రతి ఒక్క రైతు రసాయనక ఎరువులు పురుగుల మందలు వినియోగించడం వల్ల భూసారంతో పాటు పండించిన పంటలు కూరగాయల్లో వాటి అవశేషాలు కూరగాయాలు, అకు కూరలలో ఉండటం వలన వాటిని తినే మానవాళికి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని మండల వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. ఈ సమస్యను అదిగమించడానికి నిరంతరం రైతుకు ఆదాయాన్నిచ్చేటువంటి నమూనాలను ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని వ్యవసాయ అధికారి అన్నారు. ఎత్తు తక్కువగా ఉన్న అకుకూరలను మొదటి వరుసలో సక్రమంగా ఎత్తుగా ఉన్న కూరగాయలను తదుపరి వరుసులలో వేసుకుని గట్టు చుట్టూ బంతి పూల మొక్కలు వేసుకోవాలి గట్ల మీద కంప ఏర్పాటు చేసుకుని పాదు రకాల కూరగాయాలను వేసుకుని ఈ ప్రణాళిక అంతా తూర్పు నుంచి పడమర వైపునకి వేసుకున్న ఒక పంట పూర్తయిన వెంటనే మరొక పంట ఆదాయానికి వచ్చే విధంగా సాగు చేసుకోవాలని తెలిపారు. ఘన జీవామృతాన్ని పొలంలో చల్లుకుని తరువాత ప్రతివారం ధృవ జీవామృతాన్ని అవసరాన్ని బట్టి ముందు నుంచి ఏఈమాస్త్రం బ్రహ్మాస్త్రం వంటి కషాయాలను పిచికారి చేయంచుకోవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహయకులు సాయి గణేష్, శ్రీను, ప్రకృతి సేద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సమతానంద స్వామీజీ ప్రధమ వార్షిక ఆరాధన



నెల్లిమర్ల, ఆగస్టు 14 ప్రభాతవార్త :

నగర పంచాయితీ పరిధిలోని తామస్‌పేట శ్రీదుర్గా మహాపీఠంలో స్వర్గీయ సమతానంద స్వామిజీ ప్రధమ వార్షిక ఆరాధన ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి.దుర్గాపీఠం పీఠాధిపతి శ్రవణ చైతన్య చిన్న స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాలలో పూజా కార్యక్రమాలను పెద్దఎత్తున చేశారు. సమతానంద స్వామిజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రవణ చైతన్య చిన్న స్వామి మాట్లాడుతూ సమతానంద స్వామి వేలాది భజన పాటలు, కవాలీ పాటల రచించి ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఆధ్మాత్మికను పెంపొందించారని అన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానవుని జీవితం సార్ధకమవుతుందని అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు సేవా భావంతో వ్యవహరించాలని అన్నారు. ఇతరులను గౌరవించడానికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. దుర్గాపీఠాన్ని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, టిడిపి నాయకులు కడగల ఆనంద్‌కుమార్, లెంక అప్పలనాయుడు, గేదెల రాజారావు, వానపల్లి వీరభద్రరావు, వైసిపి నాయకుడు చనమల్లు వెంకటరమణ తదితరులు దర్శించి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కదంతొక్కిన సహారా ఇండియా బాధితులు, ఏజెంట్లు



రాజాం, ఆగస్టు14, ప్రభాత వార్త :

బుధవారం సహారా ఇండియా బాధితుల కోసం పోరాట కమిటీ సీఐటీయూ ఆధ్వర్యంలో రాజాం పట్టణంలో సహారా కార్యాలయం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. జిల్లాలో రెండు లక్షల మంది ఖాతాదారులు ఉన్నార న్నారు. పిల్లలు పెళ్ళిళ్ళు కోసం, ఇతర అవసరాల కోసం పేదలు, వెనుకబడిన వర్గాల వారు డబ్బులు దాచుకున్నారని అన్నారు. పచ్చి అబద్ధాలు మాట్లాడుతూ.. ఖాతాదారులను మోసం చేసే కేంద్ర మంత్రి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## కొఠారి నర్సింగ్ హోమ్‌లో పురిట్లో పసికందు మృతి



ఇచ్ఛాపురం, ఆగస్టు 14, ప్రభాత వార్త :

స్థానిక హాస్పిటల్ రోడ్డులో గల మా కొఠారి నర్సింగ్ హోమ్‌లో పురిట్లోనే పసికందు మృతి చెందిన ఘటనతో బంధువులు ఆందోళనకు దిగారు. వివరాలులోకి వెళ్తే కృష్ణా నగర్ కి చెందిన త్రివేణి మహంతి అనే గర్భిణీ నెలలు నిండడం తో ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరింది. నెలలు నిండి గడువు దాటుతున్న ఆపరేషన్ చేయకపోవడంతో కుటుంబీకులు నిలదీశారు.దీంతో సిజేరియన్ చేయగా అప్పటికే శిశువు మృతి చెంది ఉన్నాడు. దీనితో వైద్యులు మోహన్ రావులో నిర్లక్ష్యం కారణంగా బిడ్డ చని పోయారని ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు.

## అమర వీరుల త్యాగఫలితమే స్వాతంత్ర్యం : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



హిరమండలం/పాతపట్నం, ఆగస్టు 14, ప్రభాత వార్త :

సమరయోధుల పోరాట బలం.. అమర వీరుల త్యాగఫలం.. బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయమని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. భారత సంస్కృతి శోభాయమానమని, మంచికి నివాసం మన దేశమని శాంతి దీని సందేశమన్నారు. సహనమే సంస్కారమని, అహింసా పథమే మనమార్గమన్నారు. త్యాగధనుల త్యాగంతో సూర్యునిగా వెలుగొందుతున్న దేశం మన భారతదేశమని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు.

## ఎంపీడీవోగా భాద్యతలు స్వీకరించిన ఫణీంద్రకుమార్

కోటబొమ్మాళి, ఆగస్టు 14, ప్రభాత వార్త :

స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కుప్పిలి ఫణీంద్రకుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గడిచిన సర్వత్రిక ఎన్నికల ముందు ఇక్కడ పనిచేసి బదిలీపై విజయనగరం వెళ్ళారు. మళ్లి అక్కడ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన ఎచ్చర్ల పద్మజ బదిలీపై వెళ్ళారు. మళ్ళి ఇక్కడకే ఎంపీడీవో వచ్చి బాధ్యతలు స్వీకరించిన ఫణీంద్రకుమార్‌కు మండల పరిషత్ సిబ్బంది, ఈవోపీఆర్డీ, సూపరెండెంట్‌లు స్వాగతం పలికి ఆహ్వానించారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న టెక్కలి సీఐ శ్రీనివాసరావు



కోటబొమ్మాళి, ఆగస్టు14, ప్రభాత వార్త :

స్థానిక శ్రీ కొత్తమ్మతల్లికి టెక్కలి రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కమ్మకట్టు రాజేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి విశిష్టితను సిఐకు వివరించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సిఐ శ్రీనివాసరావు సందర్శించారు. సిఐకు ఐస్ఐతోపాటు పోలీసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ షేక్‌మహ్మద్ అలీ, పోలీసులు ఉన్నారు.

## ఎంపిడిఓ భాస్కరరావుకు ఘనంగా సత్కారం



మెలియాపుట్టి, ఆగస్టు14, ప్రభాత వార్త :

ఎన్నికల విధుల్లో భాగంగా మెలియాపుట్టి మండలంలో గత ఆరు నెలలుగా విధులు నిర్వహించిన ఎంపీడీవో భాస్కరరావుకు పలు శాఖలకు చెందిన అధికారులు బుధవారం ఘన సత్కారం చేశారు. మండల కేంద్రంలోని ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో భాస్కరరావుకు పలువురు ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది కలిసి ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అది తక్కువ కాలంలోనే ఎంపీడీవో మెలియాపుట్టి మండల అధికారులు ప్రజల మన్ననలు పొందారని, అన్ని శాఖలపై పట్టున్న అధికారిగా పేరుపొందారని అన్నారు. సన్మాన గ్రహీత ఎంపీడీవో భాస్కరరావు మాట్లాడుతూ.. మెలియాపుట్టి మండల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు ఉద్యోగుల ఇతర ప్రజలంతా కలసి తనకు సహకారం అందించిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి లవ రాజు, ఏపీఓ రవి, ఏపీఎం లలిత, ఏవో తిరుపతి పట్నాయక్, పలువురు సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు, క్షేత్ర సాంకేతిక స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## ముకుందాపురంలో జీపిపి పొలంబడి



మెలియాపుట్టి, ఆగస్టు14, ప్రభాత వార్త :

ముకుందాపురం గ్రామంలో మేలైన యాజమాన్యం పద్ధతులతో వ్యవసాయ అధికారి ఎస్థాన చౌను ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పొలంబడి కార్యక్రమంనకు పలాస వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎల్.వి.మధుబాబు పోలంబడి కార్యక్రమంలో పాల్గొన్నారు. 14 వారాలపాటు ముకుందాపురం గ్రామంలో జీపిపి పొలంబడి కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వరిలో మేలైన యాజమాన్య పద్ధతిలో ఉపయోగించి ఖర్చులు తగ్గించి మాన్యమైన అధిక దిగుబడి సాధించే దిశగా క్షేత్రస్థాయిలో రైతులకు తగు సలహాలు సూచనలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అవసరానికి మించి రసాయనకి ఎరువులు వాడుతున్న తరుణంలో జీపిపి యా పొలంబడి ద్వారా రైతులకు పంట కాలంలో సరైన యాజమాన్యం పద్ధతులు పాటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సేంద్రియ ఎరువులు వాడకం తగ్గుతున్న తరుణంలో సేంద్రీయ ఎరువుల వినియోగం పెంచేదిగా పొలంబడి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా రైతులకు ద్రవ జీవామృతము క్షేత్రస్థాయిలో తయారు చేసుకునే విధానము అలాగే పొలంలో ఉపయోగించుకునే విధానాన్ని క్షేత్రస్థాయిలో రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో వివిఎ ఝాన్సి, పిప్ప, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం



కాశీబుగ్గ, ఆగస్టు14, ప్రభాత వార్త :

పలాస కాశిబుగ్గ పరిధిలో ఉన్న ప్రజ్ఞ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం హర్ ఘర్ తీరంగ్ కార్యక్రమం నిర్వహించారు. కాశిబుగ్గ ప్రజ్ఞ కళాశాల నుండి పాత బస్ స్టాప్ ఉన్న గాంధీ విగ్రహం వద్ద వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, కళాశాల డైరెక్టర్ ఎ వీకే శాస్త్రీ పువ్వుల మాల వేసి నివాళులు అరిపించారు. అంతకు ముందు మూడు రోడ్ల జంక్షన్ మరియు పాత బస్ స్టాప్ వద్ద మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు నారాయణ, ఖగేష్, ఈశ్వరవు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుత్తావల్లి పిహెచ్‌సికి రూ.50 లక్షలు : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస ఆగస్టు 14, ప్రభాత వార్త :

ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ మండలం గుత్తావల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ. 50 లక్షలు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ప్రభుత్వం రహదారుల భవనాల శాఖ నిధులు ద్వారా పబ్లిక్ హెల్త్ యూనిట్స్, పబ్లిక్ హెల్త్ లేబరేటరీ, హెచ్ఎంఐఎస్ యూనిట్ నిర్మించుట గాను 50 లక్షలు మంజూరైనట్లు రవికుమార్ బుధవారం తెలిపారు. ఈ నిధులు వెచ్చించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు రవికుమార్ ధన్యవాదములు తెలిపారు.

## రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఎంజిఆర్

- నియోజకవర్గ అభివృద్ధికి, రైతుల అభ్యున్నతికి సహకరించాలని వినతి
- నియోజకవర్గం పర్యటనకు విచ్చేయాలని ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే



పాతపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో ఉన్న ప్రధాన సమస్యలను మంత్రితో చర్చించిన ఎమ్మెల్యే పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని, నిరుపేద రైతుల అభ్యున్నతికి అన్ని విధాలా సహకరించాలని కోరారు. అదేవిధంగా మంత్రిగా మొదటిసారి నియోజకవర్గ పర్యటనకు విచ్చేయాలని ఆహ్వానం పలకగా సానుకూలంగా స్పందిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి, ప్రభుత్వం నుండి, తన నుండి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## అధికారులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలి

కొత్తూరు మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజిఆర్



కొత్తూరు, ఆగస్టు 14, ప్రభాత వార్త :

రాజకీయలకు అతీతంగా అందరం కలసి కట్టుగా గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దామని పాత పట్నం నియోజకవర్గం శాసన సభ్యులు మామిడి గోవిందరావు అన్నారు. కొత్తూరు ఎంపీడీవో సమావేశ భవనంలో ఎంపీపీ సవర సావిత్రమ్మ, వైస్ ఎంపీపీలు, లోతుగెడ్డ తులసివరప్రసాద్, మెండ సుమతిల అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు మండల నాయకులు, అధికారులు పుష్పగుచ్చం ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అన్ని శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించి సభ్యుల ప్రశ్నలకు, సమస్యలకు ప్రభుత్వం తరుపున సమాధానాలు చెబుతూ భరోసా ఇచ్చారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో నిలిచిన పనులపై శాఖల వారిగా ప్రణాళికలు సిద్ధం చేస్తే దశలవారిగా అభివృద్ధి చేస్తామని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు, పారిశుధ్యంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రహదారుల నిర్మాణం, మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఇక నుంచి జరిగే మండల సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యం.పావని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మత్స్యకారుడు ఫైబర్ బోటు, ఫైబర్ తెప్పలకు మూడు రంగుల జాతీయ జెండా కట్టాలి

- జిల్లా మత్స్యశాఖ డిడి శ్రీనివాసరావు పిలుపు



సంతబొమ్మాళి, ఆగస్టు 14 ప్రభాత వార్త :

జిల్లాలో ఉన్న మత్స్యకారులందరూ ప్రతి ఫైబర్ బోటు, ఫైబర్ తెప్పలకు మూడు రంగుల జాతీయ జెండా కట్టాలని జిల్లా మత్స్యాశాఖ డిడి పి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం భావనపాడు ఫిషింగ్ హార్బర్ ఏరియాలో స్థానిక సొసైటీ అధ్యక్షులు గోరకల ఆదినారాయణ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర వేడుకలు సందర్భంగా ఉప్పుటేరు ఏరియాలో జాతీయ జెండాలతో మత్స్యకారులు సందడి చేసారు. అలాగే బోలో స్వాతంత్ర భారత్‌కే జై అంటూ మత్స్యకారులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మత్స్య శాఖ డిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు కావస్తుందని, ఆనాటి త్యాగమూర్తుల ఫలితమే దేశవ్యాప్తంగా స్వాతంత్ర వేడుకలు మనదేశంలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆనాటి బ్రిటిష్ పాలనలో మన దేశం ఉండేదని, వారి నుండి విముక్తి కోసం ఎందరో త్యాగమూర్తులు ఫలితమే ఈనాడు స్వతంత్ర వేడుకలు జరుపుకుంటున్నామని ఆయన చెప్పారు. అంతేకాకుండా జిల్లాలో ఉన్న మత్స్యకారు సొసైటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రతి ఫైబర్ బోర్డు ఫైబర్ తెప్పలకు జాతీయ జెండా కట్టి దేశభక్తిని చాటి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భావనపాడు మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులు గోరకల ఆదినారాయణ, టెక్కలి మధ్య శాఖాధికారి ధర్మరాజు పాత్రో, మాజీ సర్పంచ్ కారాడ పోతయ్య, భావనపాడు సొసైటీ డైరెక్టర్ వంక కొర్లయ్య, రామ్ స్వామి, టిడిపి నాయకులు, మత్స్యకారు ప్రతినిధులు అడ్లదానేసు(గ్రామపిల్ల), బై.తులసీదాసు, నీలాపు రాజు, అప్పలకొండ, అప్పలస్వామి, సాగర్ మిత్ర శ్రీకాంత్ రెడ్డి, నవీన్, గాయత్రి, విఎఫ్ఏ వెంకటేష్ కల్పన, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యా లాడ్జిలో వ్యక్తి ఆత్మహత్య



ఇచ్ఛాపురం, ఆగస్టు 14, ప్రభాత వార్త :

స్థానిక లక్ష్మీ సూర్య లాడ్జిలో విశాఖపట్నం ఆరిలోవ కాలనీకి చెందిన దొడ్డి మంగరాజు (47) అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. చనిపోయిన వ్యక్తి యొక్క ఫ్యామిలీ ఫ్రెండ్ అయిన కమ్మరి జగదీష్ ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ ఉంటున్నారు. అతని వద్దకు వెళ్లి తనకి ఏదో ఉద్యోగం చూడమని చెబుతూ రెండు మూడు నెలలు భువనేశ్వర్‌లో ఉండి ఈ నెల 9న భువనేశ్వర్ నుండి ఇచ్ఛాపురం చేరుకుని సూర్య లాడ్జిలో ఉంటున్నారు. బుధవారం ఉరివేసుకొని చనిపోయినట్లు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అజాద్ కా అమృత మహోత్సవ ర్యాలీ



వంగర, ఆగస్టు 14, ప్రభాతవార్త :

అజాద్ కా అమృతమహోత్సవ సందర్భంగా భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి 77 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కార్యక్రమం పేరు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్,కార్యక్రమంలో భాగంగా 77వ అజాద్ కా అమృత్ మహోత్సవంలో వెలుగు ఏపి ఎంమీసాల చక్రపాణి ఆధ్వర్యంలో మండల కేంద్రం వంగరలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహిళా సంఘాల సభ్యులు ప్రతి ఇంటా సెల్ఫీ తీసుకొని జండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సూపరెండెంట్ త్రినాదరావు, ఏపీఎం చక్రపాణి, వెలుగు ఆఫీస్ ఎఫ్‌పీఓ ఏపిఎం మంగమ్మ, సీసీలు, విఒఏలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కళాకారుడు అంపోలు ధర్మారావు మృతి



ఆమదలవలస, ఆగస్టు, 14, ప్రభాత వార్త :

పురపాలక సంఘంలో రెండవ వార్డ్ కృష్ణాపురం గ్రామానికి చెందిన అంపోలు ధర్మారావు (90) అనా రోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందారు. కళాకారునిగా రంగ స్థలం నాటక రంగంలో దుర్యోధనుడు, అర్జునుడు వంటి పాత్రలో ప్రజలను మెప్పించారు. ధర్మారావు వ్యవసాయ శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ధర్మారావుకు భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు షణ్ముఖరావు వైద్యునిగా స్థిరపడ్డారు. కుమార్తె కె.వి.రాజ్యలక్ష్మి మున్సిపాలిటీ వైస్ చైర్మన్గా పని చేశారు. అంపోలు ధర్మారావు మృతి పట్ల ఎమ్మెల్యే కూన రవికుమార్ సంతాపం వ్యక్తం చేశారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి



ఇచ్ఛాపురం, ఆగస్టు 14, ప్రభాతవార్త :

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగర వేయాలని ఎమ్మెల్యే బెందలం అశోక్ అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఇచ్ఛాపురంలో ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాతో బస్టాండ్ నుండి మెయిన్ రోడ్డు మీద దాసన్నపేట వరకు ర్యాలీ నిర్వహించారు .దేశభక్తి పెంపొందించడానికి ప్రతి ఒక్కరు జాతీయ జెండాను ఇంటిపై ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలా రెడ్డి,కొండ శంకర్ రెడ్డి, కాళ్ళ దిలీప్ యాదవ్ ,దక్కాత ఢిల్లీ రావు ,నందికి జానీ ,లోపింటి పద్మనాభం, కలియ గౌడ ,కరీ నాగరాజు, దుక్క రమారావు ఆశీ లీలారాణి, కాళ్ళ జయదేవ్ యాదవ్, రెయ్యి జానీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, ఆగస్టు 14 ప్రభాతవార్త :

మండల కేంద్రం జెఆర్‌పురం 16వ జాతీయ రహదారి నుంచి తహసీల్దార్ కార్యాలయం మీదగా వెళ్లే రహదారి నిర్మాణ పనులను బుధవారం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుతో కలిసి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారుల నిర్మాణ పనులను చేపట్టడంలో నిర్లక్ష్యం వహించడం వలన ప్రజాగ్రహనికి గురైందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రహదారుల నిర్మాణం చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.33.70లక్షలతో ఈ రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ జేఈ కూర్మనాథ్, సీనియర్ నాయకులు పిసిని జగన్నాథంనాయుడు, డీజీఎం ఆనందరావు, లంక శ్యామలరావు, ముప్పిడి సురేష, డీజీఎం శ్రీనివాసరావు, మాతా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించండి

- మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఆగస్టు 14, ప్రభాత వార్త :

గ్రామీణ ప్రాంతాలకు సైతం అర్టీసి మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర వ్యవసాయ, పశువంవర్ధక, మత్యకార శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం కోట బొమ్మాళిలో శ్రీకాకుళం ఆర్టీసీ 1, 2 డిపోలకు చెందిన బస్సులు శ్రీకాకుళం నుంచి విశాఖపట్నంకు రెండు బస్సులు, శ్రీకాకుళం నుంచి విజయవాడకు రెండు బస్సులను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన డిపో మేనేజర్‌లతో మాట్లాడుతూ కోటబొమ్మాళి ఊర్లో నుంచి విశాఖపట్నంకు గతంలో ఒక ఎక్స్ ప్రెస్ సర్వీస్ నడిచేదని, దానిని నిలిపి వేయటం వల్ల చుట్టుపక్కల గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకోసం ఆ సర్వీసులు పునరుద్దరించాలని, అలాగే మరికొన్ని గ్రామాల పేర్లు వివరించి ఆ సర్వీసులు పునరుద్దరించాలని అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఒకటో డిపో మేనేజర్ కె.ఆర్. ఎస్. శర్మ, 2డిపో మేనేజర్ పీవీఎన్ కె రాజు, టెక్కలి డిపో మెనేజర్ ఆర్. శ్రీనివాసరావు, స్థానిక నేతలు బోయిన గోవిందరాజులు, బోయిన రవే ఎప్, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామక్రిష్ణ, కర్రి అప్పారావు, తదితరులు ఉన్నారు.

## సనాతన హిందూ ధర్మాన్ని కాపాడాలి



ఇచ్ఛాపురం, ఆగస్టు 14, ప్రభాతవార్త :

సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించాలని నర్మదానంద స్వామీజీ అన్నారు. ఆయన మధ్యప్రదేశ్ ఓంకారేశ్వర జ్యోతిర్లింగం నుండి భారత దేశ యాత్ర చేపడుతున్నారు. 14 రాష్ట్రాలు పూర్తిచేసుకుని ఆంధ్ర ప్రదేశ్లోకి అడుగు పెట్టింది. ఈ యాత్రకు స్థానిక విశ్వహిందూ పరిషత్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతినిధులు స్వాగతం పలికారు. ఇప్పటివరకు 14 రాష్ట్రాల్లో శక్తి పీఠాల్లో దర్శించుకుని తమిళనాడు మహారాష్ట్ర మీదుగా గుజరాత్ వరకు యాత్ర కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 11,000 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు పాక తులసి దాస్ రెడ్డి, ఏ సత్యం రెడ్డి, ఏ మోహన్, వెంకటరమణ సదశివుని శ్రీను మటూరి సూర్యం, కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి అప్పలస్వామి మృతి



వీరఘట్టం, ఆగస్టు 14 ప్రభాతవార్త :

మండలంలోని ఎం.రాజాపురం గ్రామానికి చెందిన అల్లాడ. అప్పలస్వామి( 45) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. ఈయన సీతంపేట మండలం కిల్లాడ గ్రామ సచివాలయంలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. సౌమ్యుడిగా పేరుగాంచిన ఈయన విధి నిర్వహణలో కూడా ఎంతో బాధ్యతగా విధులు నిర్వర్తించేవారు. ఈయన మరణ వార్త విని సీతంపేట మండల ప్రజా పరిషత్ అధికారులు, సిబ్బంది ఎం. రాజపురం గ్రామానికి చేరుకొని ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అప్పలస్వామికి భార్య ప్రభావతితో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## కోటబొమ్మాళి ఆసుప్రతిని మోడల్ అసుపత్రిగా తీర్చుదిద్దుతా

- సిబ్బంది ప్రవేటు ఆసుపత్రికి ధీటుగా పనిచేయాలి - మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఆగస్టు 14, ప్రభాత వార్త :

కోటబొమ్మాళి 30 పడకల ఆసుపత్రిని మోడల్ అసుపత్రిగా తీర్చుదిద్దుతానని అందులో భాగంగానే 30 పడకలను 50 పడకలుగా మార్చేందుకు చర్యలు చేపడ తానని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్యకారశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ అసుప్రతిని అకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అసుపత్రి పరిసరాలను సక్కదిద్ది పరిశుభ్రం చేయాలని, గోడలకు పేపర్లు అంటించకుండా చర్యలు చేపట్టాలని, ఒక నోటీస్ బోర్డును ప్రత్యేకంగా పెట్టుకోవాలని తెలిపారు. అలాగే ఇన్ పేషెట్లుకు, అలాగే రోగులతో సహాయంగా వచ్చిన వారికి భోజన సౌకర్యాం కల్పించేందుకు ఎదో ఒక హెూటలకు కాంట్రాక్ట్ ఇవ్వాలని ఆయన సూచించారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న జనరల్ సర్జన్, గ్రేడ్ వన్ పార్మసిట్ ఆఫీస్ సబార్డినేట్, ఎన్బీఎస్ సర్జన్, ఎలక్ట్రిషన్, పోస్టులు భర్తీకి హామీ ఇచ్చారు. పోస్టు మార్గం గదికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, మరుగుదొడ్లు మెరుగు పరచాలని, అన్ని గదులలో ఫ్యాన్లు సక్రంగా తిరిగేలా చూడాలని ఆయన తెలిపారు. సిబ్బంది తమ విధులు సమయపాలనతో నిర్వహించాలని, ఆసుపతిని ప్రైవేటు అసుపత్రికి దీటుగా తీర్చిదిద్దాలన్నారు. మరో వారం రోజుల్లో ఆసుపత్రికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. విధి నిర్వాహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎవ్వరికి చెప్పకుండా అకస్మికంగా ఆసుపత్రికి పరిశీలనకు వస్తుంటానని. అందుబాటులో లేని వారిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం డీసీహెచ్ఎస్ నూర్తి కళ్యాణబాబు, ఆసుపత్రి సూపరెండెంట్ పొన్నాడ గణేష్, రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీ తర్రరామ క్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, దేశం నాయకులు పూజారి శ్యైలజ, కర్రి అప్పారావు, సాసుమంతు అనందరావు, దేవాది సింహాద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత వార్త రిపోర్టర్లు కావలెను
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
- 35 ఏళ్ల లోపు వయస్సు - స్థానికంగా నివాసం - ఇంటర్ లేదా డిగ్రీ
శ్రీకాకుళం (స్టాఫ్ రిపోర్టర్ ), బలగ, అరసవిల్లి,సోంపేట, మందస, వజ్రపుకొత్తూరు, నందిగం, గార, సరుబుజ్జిలి, ఎల్.ఎన్.పేట, భామిని, పాలకొండ, సీతంపేట, ఎచ్చెర్ల, జి, సిగడం, లావేరు, పోలాకి, రిపోర్టర్లు కావలెను.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 9848306312, 8523837259

15-8pg10exHMNWJQEKTBA.qxd:15-8pg10exHMNWJQEKTBA.qxd 1/1/02 6:41 AM Page 1



# దులీప్ ట్రోఫీ 4 జట్లు ఖరారు

## కెప్టెన్లుగా గిల్, ఈశ్వరన్, రుతురాజ్, శ్రేయస్,

## సెప్టెంబరు 5 నుండి 22 వరకు 6 మ్యాచ్‌లు




**ఢిల్లీ:** దులీప్ ట్రోఫీ కోసం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఎ, బి, సి, డి అనే 4 జట్లను ఖరారు చేసింది. సెప్టెంబరు 5వ తేద నుండి ప్రారంభం కానున్న ఈ ట్రోఫీలో ఆడనున్న ఈ 4 జట్లకు శుభమన్ గిల్, అభిమన్యు ఈశ్వరన్, రుతురాజ్ గైక్వాడ్, శ్రేయస్ అయ్యర్ కెప్టెన్లుగా వ్యవహరిస్తారని బుధవారం ప్రకటించింది. ఈ టోర్నీలో చాలా మంది టీమిండిగ స్టార్లు పాల్గొనున్నారు. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, జస్ప్రిత్ బుమ్రా, హార్థిక్ పాండ్యా, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్ షమీ మినహా టీమిండియా మొత్తం ఈ టోర్నీలో పాల్గొంటుంది. ఈ టోర్నీలో ప్రదర్శన ఆధారంగానే బంగ్లాదేశ్ టెస్ట్ సిరీస్‌కు జట్టు ఎంపిక ఉంటుంది. ఇక టీమ్ ఎ లో శుభమన్ గిల్ (కెప్టెన్), మయాంక్ అగర్వాల్, రియాన్ పరాగ్, ధృవ్ జురెల్, కేఎల్ రాహుల్, తిలక్ వర్మ, శివమ్ దూబే, తనుష్ కోటియన్, కుల్దీప్ యాదవ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్, విద్యుత్ కావేరప్ప, కుమార్ కుశాగ్రా, శాశ్వత్ రావత్ ఉన్నారు. టీమ్ బి లో అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్, ముషీర్ ఖాన్, నితీష్ కుమార్‌రెడ్డి, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మొహమ్మద్ సిరాజ్, యశ్ దయాల్, ముఖేశ్ కుమార్, రాహుల్ దాహార్, ఆర్ సాయి కిషక్షర్, మోహిత్ అవస్తే, ఎన్ జగదీసన్, టీమ్ సి లో రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పాటిదార్, అభిషేక్ పోరెల్, సూర్యకుమార్ యాదవ్, బాబా ఇంద్రజిత్, హృతిక్ షోకీన్, మానవ్ సుతార్, ఉమ్రాన్ మాలిక్, వైషాక్ విజయ్‌కుమార్, అన్షుల్ ఖంబోజ్, హిమాన్షు చౌహాన్, మయాంక్ మర్కండే, ఆర్యన్ జుయల్, సందీప్ వారియర్, టీమ్ డి లో శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అధర్వ తైడే, యశ్ దూబే, దేవదత్ పడిక్కల్, ఇషాన్ కిషన్, రికీ భుయ్, సరాంశ్ జైన్, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్, ఆదిత్య ఠాకరే, హర్షిత్ రాణా, తుషార్ దేశ్‌పాండే, ఆకాష్ సేన్ గుప్తా, కేఎస్ భరత్, సౌరభ్ కుమార్ ఉన్నారు.

**షెడ్యూల్:** టీమ్ ఎ-టీమ్ బి మధ్య సెప్టెంబర్ 5 నుండి 8 వరకూ తొలి మ్యాచ్, టీమ్ సి- టీమ్ డి మధ్య రెండో మ్యాచ్, టీమ్ ఎ-టీమ్ డి మధ్య 12 నుండి 15 వరకూ మూడో మ్యాచ్, టీమ్ బి-టీమ్ సి మధ్య నాలుగో మ్యాచ్, టీమ్ బి-టీమ్ డి మధ్య 19 నుండి 22 వరకూ ఐదో మ్యాచ్, టీమ్ ఎ-టీమ్ సి మధ్య ఆరో మ్యాచ్ జరగనుంది.

## కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించిన రోహిత్



**ఢిల్లీ:** వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా వన్డే ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. గత వారం ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో ఉనన హిట్‌మ్యాన్ ఓ ర్యాంక్‌ను మెరుగుపర్చుకుని రెండో స్థానానికి ఎగబాకాడు. రోహిత్‌కు కెరీర్‌లో ఇదే అత్యుత్తమ వన్డే ర్యాంక్ కావడం విశేషం. శ్రీలంకతో ఇటీవల ముగిసిన ఒన్డే సిరీస్‌లో రోహిత్ రెండు హాఫ్ సెంచరీలతో సహా 157 పరుగులు సాధించిన విషయం తెలిసిందే. దీంతో రోహిత్ రెండో ర్యాంక్‌కు ఎగబాకడంతో ఇప్పటి వరకూ ఆ స్థానంలో ఉన్న శుభ్‌మన్ గిల్ మూడో స్థానానికి పడిపోయాడు. లంకతో సిరీస్‌లో చెప్పుకోదగ్గ ప్రదర్శనలు చేయకపోయినా, విరాట్ కోహ్లి నాలుగో సాన్థనాన్ని కాపాడుకున్నాడు. ఐర్లాండ్ బ్యాటర్ హ్యారీ టెక్టార్ ఓ స్థానం మెరుగుపర్చుకుని విరాట్‌తో సమానంగా నాలుగో స్థానానికి చేరుకోగా, పాక్ ఆటగాడు బాబర్ అజమ్ అగ్రస్థాగననిన కాపాడుకున్నాడు. భారత్‌తో సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన లంక ఓపెనర్ పథుమ్ నిససంక ఓ స్థానం మెరుగుపర్చుకుని ఎనిమిదో స్థానాన్ని చేరగా, డారిల్ మిచెల్, డేవిడ్ వార్నర్, డేవిడ్ మలాన్, వాన్ డెర్ డస్సెన్ 6, 7, 9, 10 స్థానాల్లో ఉన్నారు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికి వస్తే దక్షిణాఫ్రికాకు చెందిన కేశవ్ మహారాజ్ టాపన ర్యాంక్‌లో కొనసాగుతుండగా, హాజిల్‌వుడ్, అడమ్ జంపా, కుల్దీప్ యాదవ్, బెర్నాల్డ్ స్కోల్జ్, మొహ్మద్ నబీ, షాహీన్ ఆఫ్రిది, జస్ప్రిత్ బుక్రమా, ట్రెంట్ బౌల్డ్, మహ్మద్ సిరాజ్ టాప్ 10లో ఉన్నారు. అలాగే వన్డే ఆల్‌రౌండర్ల విభాగంలో మొహ్మద్ నబీ, షకీబ్ అల్ హసన్, సికిందర్ రజా టాప్ 3లో ఉన్నారు.

## టీమిండియా బౌలింగ్ కోచ్‌గా మోర్నీ మోర్కెల్

**ఢిల్లీ:** టీమిండియా బౌలింగ్ కోచ్‌గా దక్షిణాఫ్రికా మాజీ పేసర్ మోర్నీ మోర్కెల్ ఎంపికయ్యాడు. మోర్కెల్ కాంట్రాక్ట్ సెప్టెంబర్ 1వ తేదీ నుండి మొదలవుతుంది. టీమిండియా బౌలింగ్ కోచ్‌గా మోర్కెల్‌కు తొలి అసైన్‌మెంట్ బంగ్లాదేశ్ సిరీస్ అవుతుంది. సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో బంగ్లాపేశ్ రెండు టెస్టులు, మూడు టీ 20ల కోసం భారత్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్‌ల నుండి మోర్నీ భారత్‌బౌలింగ్ కోచ్‌గా తన ప్రయాణాన్ని మోదలు పెట్టను న్నాడు. ఈ విషయాన్ని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (బిసిసిఐ) కార్యదర్శి జై షా ధృవీకరించాడు. కాగాటీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఇటీవలే నియమితుడు కావడం, ఇటీవల శ్రీలంకతో జరిగిన పరిమిత ఓవర్ల సిరీస్‌లో గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా చార్జ్ తీసుకున్నాడు. ఆ సిరీస్‌లలో టీమిండియా తాత్కా లిక బౌలింగ్ కోచ్‌గా సాయిరాజ్ బహుతులే వ్యవహరించాడు. ఇక గంభీర్ తన సహాయ బృందం ఎంపికలో బిసిసిఐని ఒప్పించి మరీ తనకు అనుకూలమైన వారిని ఎంపిక చేయించుకోవడం విశేషం. గంభీర్ టీమ్‌లో ప్రస్తుతం అసిస్టెంట్ కోచ్‌గా అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్‌గా టి దిలీప్ ఉన్నారు. తాజాగా గంభీర్ తాను సిఫార్సు చేసిన మోర్నీ మెర్కెల్‌కు భారత్ బౌలింగ్ కోచ్ పగ్గాలు అప్పచెప్పి తన పంతం నెగ్గించుకున్నాడు. గంభీర్, మోర్కెల్ గతంలో లక్నో సూపర్ జెయింట్స్‌కు కలిసి పని చేవారు. ఈ పరిచయంతోనే గంభీర్ మోర్కెల్ పేరును ప్రతిపాదించాడు.



## ఆస్ట్రేలియా చేతిలో పరాభవం

### 4 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా-ఎ మహిళలతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ మహిళల-ఎ జట్టు ఓటమితో ఆరంభించింది. హ్రాప్ పార్క్, మాకే వేదికగా బుధవారం జరిగిన తొలి వన్డేలో ఆస్ట్రేలియాపై 4 వికెట్ల తేడాతో భారత్ ఓటమి చవిచూసింది. 250 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టు 47 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆసిస్ ఓపెనర్ క్యాటీ మాక్ అద్భుత సెంచరీతో చెలరేగింది. 126 బంతులు ఎదుర్కొన్న మాక్ 11 ఫోర్లతో 129 పరుగులు చేసింది. ఆమెతో పాటు, కెప్టెన్ మెక్‌గ్రాత్ 61 బంతుల్లో 56 పరుగులు, 5 ఫోర్లతో రాణించింది. అలాగే మాడీ డార్కే 43 బంతుల్లో 27 పరుగులు, 2 ఫోర్లు, చార్లీ నాట్ 38 బంతుల్లో 26 పరుగులు, ఒక ఫోరుతో రాణించారు. భారత్ బౌలర్లలో మేఘన సింగ్, మణి మిన్ను తలా రెండు వికెట్లు సాధించారు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన ఇండియా-ఎ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. భారత్ బ్యాటర్లలో రాఘవి ఆనంద్ సింగ్ 102 బంతుల్లో 82 పరుగులు, 6 ఫోర్లుతో హాఫ్ సెచంరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. అలాగే తేజల్ హసబ్నిస్ 67 బంతుల్లో 53 పరుగులు, 7 ఫోర్లుతో హాఫ్ సెంచరీ చేసి స్కోరు బోర్డును పెంచింది. అలాగే షిఫ్రా గిరి 35 బంతుల్లో 25 పరుగులతో నాటౌట్‌గా, మణి మణి మిన్ను 44 బంతుల్లో 27 పరుగులు, 2 ఫోర్లు చేసి ఫర్వాలేదనిపిం చారు. అయితే శ్వేతా షెహ్రావత్ 2 బంతుల్లో 1 పరుగుకు, ప్రియా పునియా 9 బంతుల్లో 6 పరుగులు, సయాలీ సత్ఘరే 7 బంతుల్లో 9 పరుగులు, మన్నత్ కాశ్యప్ 2 బంతుల్లో 2 పరుగులతో పేలవ ప్రదర్శనతో వైఫల్యం చెందారు. ఆస్ట్రేలి యా పేసర్ మాటిలన్ బ్రౌన్ 4 వికెట్లతో భారత్‌ను దెబ్బ తీసింది. ఇక ఇరు జట్లు మధ్య రెండో వన్డే ఈ నెల 16వ తేదీన జరగనుంది. కాగా ఇప్పటికే భారత్‌తో టీ 20 సిరీస్‌ను ఆస్ట్రేలియా-ఎ జట్టు 3-0తో క్లీన్ స్వీప్ చేసింది.



## శ్రీలంకపై చరిత్రాత్మక గెలుపు

### ఐర్లాండ్ మహిళా జట్టు తొలి విజయం

### 16 నుండి వన్డే సిరీస్ మొదలు

**ఢిల్లీ:** ఐర్లాండ్ మహిళా క్రికెట్ జట్టు చారిత్రాత్మక విజయం సాధించింది. తొలిసారి శ్రీలంక జట్టుపై గెలుపు నమోదు చేసింది. ఓపెనర్ గాబీ లూయిస్ అద్భుత శతకంతో ఇది సాధ్యమైంది. కాగా రెంటు టీ 20, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్‌షిప్‌లో భాగంగా మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు శ్రీలంక జట్టు ఐర్లాండ్ పర్యటనకు వెళ్లింది. ఇరు జట్ల మధ్య తొలి టీ 20లో శ్రీలంక 7 వికెట్ల తేడాతో గెలవగా, రెండో మ్యాచ్‌లో ఐర్లాండ్‌ను అనూహ్య రీతిలో విజయం వరించింది. డబ్లిన్ వేదికగా జరిగిన ఈ టీ 20లో టాస్ గెలిచిన ఆతిథ్య ఐర్లాండ్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనరల్ అమీ హంటర్ 9 పరుగులకే ఔట్ కాగా, మరో ఓపెనరల్ గాబీ లూయిస్ ఆకాశమే హద్దుగా చెలరేగింది. ఏకంగా 17 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 75 బంతుల్లోనే 119 పరుగులతో సత్తా చాటింది. గాబీకి తోడుగా వన్‌డౌన్ బ్యాటర్ ఓర్లా ప్రెండ్రెర్‌గాస్ట్ 38 పరుగులతో రాణించింది. ఈ క్రమంలో నిర్ణీత 20 ఓవర్లు ముగిసే సరికి 3 వికెట్ల నష్టానికి ఐరిస్ జట్టు 173 పరుగులు స్కోరు చేసింది. ఇక లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంక ఆదిలోనే తమ ఓపెనర్ విష్మి గుణరత్నె వికెట్ కోల్పోయింది. అయితే మరో ఓపెనింగ్ బ్యాటర్ హార్షిత సమరవిక్రమ 65 పరుగులు చేసి ఇన్నింగ్స్ చక్కదిద్దింది. నాలుగో స్థానంలో వచ్చిన కవిశా దిల్హారీ 51 పరుగులతో అజేయంగా నిలవగా, మిగిలిన వాళ్ల నుండి సహకారం కరువైంది. ఫలితంగా 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 166 పరుగులు మాత్రమే చేయగలిగిన శ్రీలంక 7 పరుగుల స్వల్ప తేడాతో ఓటమి పాలైంది. ఈ నేపథ్యంలో ఐర్లాండ్ మహిళా జట్టుకు శ్రీలంకపై తొలి అంతర్జాతీయ విజయం దక్కింది. ఐరిస్ బౌలర్లలో ప్రెయా సార్జెంట్, ఓర్లా ప్రెండ్రెర్‌గాస్ట్ రెండేసి వికెట్లు తీయగా, జానే మాగ్వీరే, అవా కానింగ్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఇక రెండో టీ20లో విజయంతో సిరీస్‌ను 1-1తో ఐర్లాండ్ సమం చేసింది. గాబీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక ఇరు జట్లు మధ్య శుక్రవారం నుండి వన్డే సిరీస్ మొదలు కానుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.